
ధర్మము

# భారతమాత సేవలో



ఉచిత గురుకుల విద్య ఫౌండేషన్
www.freegurukul.org



సదాశివ సమారంభాం
గురు దక్షిణామూర్తి
గురు వేదవ్యాస మహర్షి
గురు శుక మహర్షి
గురు నారద మహర్షి
గురు వాల్మీకి మహర్షి
గురు శ్రీకృష్ణ
శంకరాచార్య మధ్యమాం
గురు దత్తాత్రేయ
గురు బాబాజి
గురు గౌతమ బుద్ధ
గురు ఆదిశంకరాచార్య
గురు రామానుజాచార్యులు
గురు జ్ఞానేశ్వర్
గురు రవిదాస్
గురు కబీర్ దాస్
గురు చైతన్య మహా ప్రభువు
గురు నానక్
గురు రాఘవేంద్ర స్వామి
గురు వీరబ్రహ్మేంద్ర స్వామి
యోగి వేమన
అస్మదాచార్య పర్యంతాం
గురు త్రైలింగ స్వామి
గురు లాహిరి మహాశయ
గురు రామకృష్ణ పరమహంస
అమ్మ శారదా దేవి
గురు వివేకానంద
గురు సాయిబాబా
గురు అరబిందో
గురు రమణ మహర్షి
గురు యోగానంద
గురు భక్తివేదాంత ప్రభుపాద
గురు మళయాళ స్వామి
గురు విద్యాప్రకాశానందగిరి
గురు చంద్రశేఖర పరమాచార్య
వందే గురుపరంపరాం..

Free Gurukul

"ఉచిత గురుకుల విద్య ఫౌండేషన్" ద్వారా విలువలు, నైపుణ్యాలతో కూడిన విద్య ఉచితంగా + సులభంగా + ఆకర్షణీయంగా + నాణ్యతతో కూడి అందించే సేవా కార్యక్రమంలో బాగంగా ఈ పుస్తకాన్ని భారత ప్రభుత్వపు వెబ్ సైట్( డిజిటల్ లైబ్రరీ అఫ్ ఇండియా) నుంచి సేకరించి అందిస్తున్నాము. ఇందుకు మేము వారికి కృతజ్ఞత తెలియచేసుకుంటున్నాము.

సాయి రామ్ వారి సేవల విస్తరణలో బాగంగా ఈ ఫౌండేషన్ స్థాపించబడినది. ఈ స్వచ్ఛంద సంస్థ ద్వారానే అన్ని సేవలు అందించబడును. ఇటువంటి పుస్తకాలు మీరు వ్రాసినట్లయితే (లేక) సేకరిస్తే మాకు తెలియచేయండి. మేము ప్రతి విద్యార్థికి ఉచితంగా అందేలా చేస్తాము, తద్వారా ఉన్నత విలువలు, నైపుణ్యాలు కలిగిన విద్యార్థులను మన దేశానికి అందించవచ్చు. మాతో కలిసి నవ భారత నిర్మాణ కార్యక్రమంలో పనిచేయుటకు, భాగస్వామ్యం అగుటకు ఆసక్తి ఉంటే సంప్రదించగలరు.

ఈ గ్రంధాలను ఉచితంగా ఆన్ లైన్ లో చదువుటకు, దిగుమతి(డౌన్లోడ్) చేసుకొనుటకు గల మార్గాలు:

1) భారత ప్రభుత్వపు వెబ్ సైట్: http://www.new.dli.ernet.in
2) ఉచిత గురుకుల విద్య ఫౌండేషన్ వెబ్ సైట్ : www.freegurukul.org
3) సాయి రామ్ వెబ్ సైట్ : https://sites.google.com/site/sairealattitudemanagement
4) మొబైల్ ఆప్: Free Gurukul

గమనిక: భక్తి,జ్ఞాన,ధర్మ ప్రచారార్ధం ఉచితంగా eBook రూపంలో భారత ప్రభుత్వపు డిజిటల్ లైబ్రరీ సహాయంతో ఇవ్వడం జరిగింది. ఇది లాభార్జన దృష్టిలేని ఉచిత సేవ. ఈ సేవలో అంతర్జాలంలోని(ఇంటర్నెట్) లైసెన్సు / కాపీరైటు అభ్యంతరాలు లేనివి అనుకొన్న పుస్తకాలను గ్రహించటం జరిగినది. అనుకోకుండా ఏవైనా అభ్యంతరకరమైనవి ఉన్నచో మాకు తెలుప మనవి, వాటిని తొలగించగలము అని మనవి చేసుకొంటున్నాము.

Website: www.freegurukul.org Mobile App: Free Gurukul email: support@freegurukul.org
Facebook: www.facebook.com/freegurukul Help Line / WhatsApp: 904 202 0123

" మన లక్ష్యం: విలువలు, నైపుణ్యాలతో కూడిన విద్య అనేది ఉచితంగా + సులభంగా + ఆకర్షణీయంగా + నాణ్యతతో కూడి అందరికి అందించబడాలి "

ఉచిత గురుకుల విద్య ఫౌండేషన్ – Free Gurukul Education Foundation

సర్వం పరమాత్మ పాద సమర్పణమస్తు

## భారత ప్రభుత్వపు వెబ్ సైట్ - డిజిటల్ లైబ్రరీ అఫ్ ఇండియా

## http://www.new.dli.ernet.in



# అతి విశిష్టం ఈ దానం!

స్వామి వివేకానంద

"దానాలలోకెల్లా ఆధ్యాత్మిక విద్యాదానం చాలా శ్రేష్ఠమైంది! దాని తరువాతిది లౌకిక జ్ఞానదానం, ప్రాణదానం, అన్నదానం" అని వ్యాసమహర్షి చెప్పారు.

మన ఆధ్యాత్మిక జ్ఞానం భారతదేశ హద్దులలో నిలిచి పోకూడదు. లోకమంతటినీ ఆవరించాలి! ఇలా లోకవ్యాప్తమైన ధర్మప్రచారాన్ని మన పూర్వులు చేశారు. హైందవ వేదాంతం ఎన్నడూ ఈ దేశం దాటి పోలేదని చెప్పేవారూ, మతప్రచారార్థం తొలిసారిగా, పరదేశాలకు వెళ్ళిన సన్న్యాసిని నేనే అని చెప్పేవారూ, తమ జాతిచరిత్ర నెరుగని వారే! ఇలాంటి సంఘటనలు ఎన్నోసార్లు జరిగాయి. అవసరమైనప్పుడల్లా, భారతీయ ఆధ్యాత్మిక జ్ఞానప్రవాహం వెల్లువలా లోకాన్ని ముంచెత్తుతూ వచ్చింది.

రాజకీయ ప్రచారాన్ని రణగొణధ్వనులతో, యోధులతో సాగించవచ్చు. అగ్నిని కురిపించి, కత్తిని ఝళిపించి, లౌకిక జ్ఞానాన్నీ, సంఘనిర్మాణ విజ్ఞానాన్నీ విరివిగా ప్రచారం చేయవచ్చు. కానీ ఆధ్యాత్మిక జ్ఞానదానం కళ్ళకు కనిపించకుండా, చెవులకు వినిపించకుండా కురుస్తూ, రోజా పువ్వుల రాసుల్ని వికసింపజేసే మంచులాగా నిశ్శబ్దంగా జరగవలసి ఉంది. భారతదేశం నిరాడంబరంగా, లోకానికి మళ్ళీ మళ్ళీ చేస్తూ వచ్చిన దానమిదే!

మిత్రులారా! నేను అవలంబించే విధానాన్ని తెలియజేస్తాను వినండి. భారతదేశంలోనూ, ఇతర దేశాల్లోనూ మన పారమార్థిక ధర్మాలను బోధించడానికి తగినవారుగా మన యువకుల్ని తయారు చేయడానికై భారతదేశంలో కొన్ని సంస్థలను నెలకొల్పాలి! ఇప్పుడు మనకు కావలసింది బలిష్ఠులు, ఐవసంపన్నులు, ఋజువర్తనులు, ఆత్మ విశ్వాసపరులు అయిన యువకులు. అలాంటి వారు నూరుమంది దొరికినా, ప్రపంచం పూర్తిగా పరివర్తన చెందగలుగుతుంది!!

ఇచ్ఛాశక్తి తక్కిన శక్తులన్నిటీ కన్నా బలవత్తరమైంది. అది సాక్షాత్తూ భగవంతుని దగ్గరి నుండి వచ్చేదే కాబట్టి దాని ముందు తక్కినదంతా లొంగిపోవలసిందే. నిర్మలం, బలిష్ఠం అయిన 'ఇచ్ఛ' (సంకల్పం) సర్వశక్తిమంతమైంది. దానిలో మీకు విశ్వాసం లేదా? ఉంటే మీ మతంలోని మహోన్నత ధర్మాలను ప్రపంచానికి బోధించడానికై కంకణం కట్టుకోండి. ప్రపంచం ఆ ధర్మాల కోసమై ఎదురుచూస్తోంది. అనేక శతాబ్దాలుగా ప్రజలకు క్షుద్రసిద్ధాంతాలు నేర్పడం జరిగింది. వారు వ్యర్థులని ప్రపంచమంతటా బోధలు జరిగాయి. ఎన్నో శతాబ్దాల నుండి వారు ఈ బోధనల వల్ల భయభ్రాంతులై, పశుప్రాయులైపోతున్నారు. తాము ఆత్మస్వరూపులమనే మాటను వినడానికైనా వారెన్నడూ నోచుకోలేదు. "నీచాతినీచుడిలో కూడా ఆత్మ ఉంది. అది అమృతం, పరమ పవిత్రం, సర్వశక్తిమంతం, సర్వవ్యాపకమైనది" అని వారికి ఆత్మను గురించి చెప్పండి. వారికి ఆత్మవిశ్వాసాన్ని ప్రసాదించండి. ❖



మూలం: శ్రీ రామకృష్ణ ప్రభ - ఫిబ్రవరి 2014

# భారతమాత సేవలో

సంకలన కర్త

శ్రీ దీనానాథ్ బత్రా

అనువాదం

శ్రీ దోనెపూడి వెంకయ్య

నవయుగ భారతి ప్రచురణలు

హైద్రాబాద్

# మనవి

ప్రపంచ కథా సాహిత్యంలో 'పంచతంత్రం', 'హితోపదేశం' విశిష్టమైన స్థానాన్ని సంపాదించుకున్నాయి. అలాగే 'ఈసఫ్ ఫేబుల్స్' గా పిలువబడే ఈసఫ్ కథ లకూ పాఠకుల నుండి మంచి ఆదరణ లభించింది. అలా ప్రాచీన కథల మాదిరి ఆధునిక కాలానుగుణమైన ఎన్నో కథలను, మహాపురుషుల జీవితాలనుండి, చరిత్ర నుండి స్వీకరించి చిన్న పిల్లలకు చెప్తే వారిపై చక్కని ప్రభావముంటుందనటంలో సందేహంలేదు.

శ్రీ దీనానాథ్ బత్రా చాలా కాలంగా విద్యారంగంలో అగణీయమైన కృషి చేస్తున్న వ్యక్తి. తమ అపార అనుభవాన్ని పురస్కరించుకుని,. మారుతున్న సామాజిక పరిస్థితులను దృష్టిలో ఉంచుకొని, బాల బాలికలకు స్ఫూర్తిని అందిస్తూ, నైతిక విలువలను బోధించే విధంగా శ్రీ దీనానాథ్ బత్రా కొన్ని చిన్న కథలను సంకలనం చేశారు. వాటిని నాలుగు సంపుటాలుగా హిందీలో ప్రచురించారు. ఆ సంపుటాలకు మాననీయ శ్రీ కె. సి. సుదర్శన్ 'ముందుమాట'ను వ్రాసి ఇచ్చారు.

తెలుగులో ఆ కథా సంపుటాలు ప్రచురిస్తే బాగుంటుందని పలువురు సూచించారు. ఆ సూచన మేరకు తెలుగులోకి అనువదించమని కోరగానే అనువదించి ఇచ్చిన శ్రీ దోనేపూడి వెంకయ్యకు, మూల గ్రంథసంకలనకర్త శ్రీ దీనానాథ్ బత్రాకు, ప్రకాశకులు సురుచి ప్రకాశన్, కొత్తఢిల్లీ వారికి మా కృతజ్ఞతా పూర్వక నమస్కారములు.

\- ప్రకాశకులు

ముక్కోటి ఏకాదశి
పుష్యమాసం. యువనామ సం.
1 జనవరి 1996

# ముందుమాట

శిశువులకు బాలురకు మనస్సు భావప్రధానంగా ఉంటుంది. సంస్కారాలను గ్రహించేదిగా ఉంటుంది. ఇది ప్రపంచమంతటా అంగీకరింపబడిన విషయం. శిశువులకుగాని బాలురకుగాని మూడేండ్లనుండి పదునాలుగేండ్ల ప్రాయం లోపల ఏయే విషయాలు మనస్సులో చోటు చేసుకుంటాయో, అవే ఆయా వ్యక్తుల స్వభావాన్ని తీర్చిదిద్దటానికి పునాదిరాళ్ళు అవుతాయి. ఇందువల్లనే అన్ని కాలాలలో, అన్ని దేశాలలో సౌశీల్యం నిర్మాణ ప్రక్రియకు అత్యంత శ్రద్ధ వహించబడుతుంది.

స్వభావాన్ని తీర్చిదిద్దే ప్రక్రియలో కథాసాహిత్యానికి అన్నింటికంటె ఎక్కువ ప్రాముఖ్యం ఉంది. చదువను వ్రాయనురాని సంచార జాతులలో , జనజాతులలో సైతం కథలు, గాథల ద్వారానే భావితరాలకు అవసరమైన విధులు, విలువలు తెలుస్తాయి. 'పంచతంత్రం' , 'హితోపదేశం' గురించి అందరికీ తెలుసు. మూర్ఖులైన రాకుమారులను నీతివంతులుగా వ్యవహార కుశలురుగా తీర్చిదిద్దేందుకు అవి రచింప బడ్డాయి. ఆనాటి నుండి ఈనాటివరకు ఈ కథలు ప్రపంచంలో సార్వకాలీనమైన సాహిత్యంలో భాగంగా ఉండి, వ్యక్తి నిర్మాణ ప్రక్రియలో ప్రధానమైన భూమిక నిర్వహిస్తూ వచ్చాయి. వీనితో బాటుగా రామాయణం, మహాభారతం, అష్టాదశ పురాణాలు, జాతక కథలు, భేతాళ పంచవింశతి, ముప్పది రెండు సాలభంజికలు, కథాసరిత్సాగరం మొదలుగాగల అపారమైన కథాసాహిత్యం మనకున్నది. ప్రపంచంలో మిగిలిన దేశాలలో కూడా 'ఈసప్ కథలు', 'అరేబియన్ నైట్స్' ఇత్యాది సాహిత్యం వెలువడింది. ఇవే కాకుండా చారిత్రక సంఘటనలు కూడా వేలాదిగా ఉన్నాయి. వీని ద్వారా పౌరుషం, పరాక్రమం,. దయ,క్షమ, కరుణ మొదలగు ఉత్కృష్ట మానవ జీవన మూల్యాలు వెల్లడి అయినాయి. ఇంతేకాదు, జీవితంలో మనకు మార్గదర్శనం చేయజాలిన ఘట్టాలను మనం దైనందిన జీవితంలో కూడా చుట్టుప్రక్కల ఎన్నింటినో ఈనాడూ చూస్తుంటాము. మహాపురుషులు తమ

స్వీయ దృష్టాంతం ద్వారాను, తమ ప్రబోధాలలో ఉదహరించే దృష్టాంతాల ద్వారా కూడా కథాసాహిత్యం ఎంతగానో పరిపుష్టమైంది. కావలసింది ఒకటే. విశాలమైన ఈ కథాసాగరంలో మున్కులువేసి మనకు కావలసిన రత్నాలు వెతకి వెలికి తీయవలసి ఉంది. ఈ పని సులభంకాదు. బాలుర హృదయాలపై చెరగని ముద్ర వేయగల వ్యక్తి మాత్రమే ఇట్టి కార్యంలో కృతకృత్యుడు కాగలడు. శ్రీదీనానాథబత్రా తన జీవితం యావత్తు బాలురను సంస్కారవంతులుగా చేయటంలోనే గడిపిన వ్యక్తి. కురుక్షేత్రంలోని గీతా విద్యాలయాన్ని ప్రాంతంలోని అత్యుత్తమ విద్యాలయంగాను దేశంలోని ఉత్తమ విద్యాలయాలలో ఒకటిగాను రూపొందించిన వ్యక్తి. ప్రస్తుతం దేశంలో నిర్వహించబడుతున్న దాదాపు ఆరువేల శిశు, బాల మందిరాలకు మార్గదర్శనం చేస్తున్న వ్యక్తి. సుదీర్ఘమైన తమ అనుభవం ఆధారంగా వారు ఈ కథా సంపుటాలను సంకలనం చేశారు. బాలురలో అవి తప్పక చక్కని సంస్కారాలను కలిగిస్తాయి.

ఈనాడు ఎటు చూసినా నైతిక విలువలు దిగజారిపోయాయి. హింసాప్రవృత్తి, లంచగొండితనం, కాముకత్వం, స్వార్థం సర్వత్ర తాండవిస్తున్నాయి. ఇట్టి పరిస్థితిలో నైతిక శిక్షణ అనివార్యమయిన విషయం. దీనిలో మరో అభిప్రాయానికి తావులేదు. గట్టి కృషి చేయటం ఒక్కటే అవసరం. భావితరం పట్ల తమకుగల బాధ్యతను గుర్తెరిగి అధ్యాపకులు తమ సదాచరణ ద్వారా చక్కని ఉదాహరణలుగా నిలిచేందుకు ముందంజవేసిన నాడు మాత్రమే ఇది సాధ్యమవుతుంది. అట్టి అధ్యాపకులకు ఈ కథల సంపుటి సహాయకారిగా ఉంటుందని నా విశ్వాసం.

భాద్రపద కృ.5,2051 వి.సం.
26 ఆగష్టు, 1994.

(కుప్.సి. సుదర్శన్)
సహ సర్ కార్యవాహ
రాష్ట్రీయ స్వయంసేవక సంఘ్

# ఉపోద్ఘాతం

అత్యంత విశాలమైన సమష్టి తత్త్వ పరిధిలో ఎన్నో అంశాలున్నాయి. వ్యక్తి, కుటుంబము, గ్రామము, సమాజము, రాష్ట్రము, విశ్వము, ఈ సృష్టిలోని సమస్త చరాచరముల నుండి పరమేశ్వరుని వరకు గల సమస్తమూ వీనిలో కలిసి ఉన్నాయి. ఇందులో వ్యక్తి లఘుతమ తత్త్వం. సప్తపదీనమైన ఈ యాత్ర మానవుణ్ణి సంపూర్ణ మానవునిగా చేస్తుంది. 'నర కరనీ కరే తో నర నారాయణ హో జాయ్' (స్వధర్మాచరణం ద్వారా నరుడు నారాయణుడౌతాడు) అనేది ఈ దేశానికి గల ధ్యేయ వాక్యం.

నరుడు నారాయణుడు కాగలడా? లేక ఇది ఒక వ్యర్థమైన ఊహామాత్రమేనా? భారతీయ ఋషులు, మనీషులు, కర్మయోగులు, మేధావులు, తత్త్వజ్ఞులు మానవ జీవితమనే ప్రయోగశాలలో ప్రయోగాలు చేసి ఈ ప్రశ్నకు సమాధానం కనుగొన్నారు. మనకు సుస్పష్టమైన సిద్ధాంతాలను అందించారు. ఈ సిద్ధాంతాలు, నియమాలు, సద్గుణాలు ఆధారంగా వ్యవహరించినట్లయితే మనం జీవితంలో సుఖపడటమే కాదు, ఈ లోకమంతటినీ కూడా సుఖమయం చేయగల్గుతామని వారు ప్రకటించారు. ఈ జీవన మూల్యాలను ఏర్పరచేందుకు వారు ఘోర తపస్సు కావించారు. జ్ఞానాన్ని సంపాదించారు, తదనుగుణంగా జీవించారు. ఈ జీవన మూల్యాలే మన దేశ సంస్కృతీ సారం. అవి మన దేశానికి ఆత్మ.

భరతవర్షం అంటే కేవలం ఒక భూఖండం కాదు. మనకు సరిహద్దులుగా ఉన్న పర్వతాలు, నదులు, సముద్రం, భూమి, అరణ్యాలు - ఇవే భారతదేశం కాదు. ఈభూమిపై నివసిస్తూ ఈ ఉత్కృష్ట సంస్కృతికి వారసులై, మానవ జీవన మూల్యాలకు సంరక్షకులై 'భారత్ నా తల్లి, నేను ఈమెకు పుత్రుడను,' - అనే వారి యొక్క సమాజమే భారత్; విశ్వకళ్యాణ కామనతో ఇతరుల

శ్రేయస్సుకై సర్వస్వార్పణ కావించే మహాత్ములే భారత్, ఆత్మతత్త్వం యొక్క నిగూఢ రహస్యాన్ని బోధించే ఋషి పుంగవులదైన ఈ దేశం భారత్. శిశువులకు ఊగే ఊయల, యువకులకు ఉద్యానవనం, వృద్ధులకు వారాణాసి, మానవత్వానికి రక్షణ కేంద్రం, పుణ్యభూమి, ధర్మ భూమి, కర్మభూమి, దుష్టుల నుండి కాపాడుకోవలసిన భూమి ఈ భారత్. కేంబ్రిడ్జి విశ్వవిద్యాలయంలో మాక్సుముల్లర్ ఈ భూమిని గురించే ఇలా చెప్పారు 'మానవ హృదయంలోని సర్వోత్కృష్టగుణాలు ఏ దేశంలో వికసించాయి? జీవితంలోని గడ్డు సమస్యలను గురించి ఎక్కడ లోతుగా తరచి చూశారు? ప్లేటో, కాంట్ మొదలయిన తత్త్వవేత్తలను గురించి అధ్యయనం చేసేవారు కూడా గమనించతగ్గ సమాధానాలు ఎక్కడ ఇవ్వబడ్డాయి? ఇలా ఒక వేళ నన్ను ఎవరైనా అడిగితే నేను భారత్‌వైపు వ్రేలు పెట్టి చూపిస్తాను'

వ్యక్తి యొక్క వికాసం కోసం సోపాన క్రమంగా ఇక్కడి తత్త్వజ్ఞులు పంచకోశములను కనుగొన్నారు. అవి శరీరము, ప్రాణము, మనస్సు, బుద్ధి, ఆత్మ. ఐదు అంగములనుండి మూలాధారములైన ఐదు మూల్యములు జనించాయి అవి - శక్తి, సంతులనము, సద్విచారము, సత్యాన్వేషణము, సేవ.

అహం నుండి వయం దాకా సలిపే యాత్రను సఫలీకృతమొనర్చేందుకు జీవితంలో సద్గుణ సంపదను ఆర్జించుకోవాలి. తదనుగుణంగా జీవించాలి. ఇది అత్యంతావశ్యకం. జ్ఞానము, ఇచ్ఛ, క్రియ - ఈ త్రివేణీ సంగమం ఆధారంగానే మనిషి ఉన్నతిని పొందేందుకు యోగ్యుడవుతాడు.

జీవన మూల్యాలను సమన్వయ పూర్వకంగా సేకరించి, అవి ఆధారంగా ఆయాఘట్టాలను గ్రహించి సంకలనం చేయబడ్డది. 'ప్రేరణ దీపాలు' ప్రేరణాదాయకమైన సంఘటనలతో కూడిన గ్రంథం. ప్రస్తుత కాలంలో పెద్ద పెద్ద గ్రంథాలను , పుస్తకాలను , జీవిత చరిత్రలను చదివేందుకు, వాటిని మననం

చేసుకొనేందుకు సమయం దొరకటంలేదు. ఈ గ్రంథంలోని ఘట్టాలు చూడటానికి చిన్నవే. కాని ఇవి హృదయాలపై చెరగని ముద్ర వేస్తాయి. 'పిట్ట కొంచెము కూత ఘనము' అని చెప్పవచ్చు.

ఈ గ్రంథ రచనలో ప్రత్యక్షంగాను పరోక్షంగాను అనేకుల సహాయ సహకారములు సమకూరాయి. వారందరికీ నా హృదయ పూర్వక కృతజ్ఞతలు. 'ప్రేరణ దీపాలు' సంకలనంలో అనేక ధర్మ గ్రంథాలనుండి, పుస్తకాలనుండి, ఉపన్యాసాలనుండి, బోధల నుండి, పత్రికల నుండి విషయం సేకరింపబడింది. వారి పేర్లన్నీ జాబితా వ్రాయటం మొదలుపెడితే అది చాలా పెద్దదవుతుంది, అంతులేకుండా ఇంకా సాగిపోతూనే ఉంటుంది. వారందరికీ కృతజ్ఞతలు సమర్పించుకుంటున్నాను.

పంచవటిలో ఉండగా సీత లక్ష్మణుని అడిగింది, 'శ్రీరాముని చరణాలు, నా చరణాలలో ఎవరి చరణాలు అందంగా ఉంటాయి?' లక్ష్మణుడు చెప్పాడు 'తల్లీ, మీ ఇరువురి అందం ఈ చరణాలలో లేదు, మీ ఆచరణలో ఉంది,' అని చెప్పాడు. వాస్తవానికి వ్యక్తి తన ఆచరణ కారణంగానే విద్వాంసుడౌతాడు. మహాత్ముడౌతాడు.

'ప్రేరణ దీపాలు' అనే ఈ గ్రంథంలోని వ్యక్తులు జీవన పథంలో తమ అడుగుజాడలు మిగిల్చి పోయిన మహాపురుషులు. వారి అడుగుజాడలను బట్టి మనం మన మార్గాన్ని అన్వేషించుకొని ఆ మార్గంలో ముందుకు సాగ గల్గితే ఈ గ్రంథరచనకై చేసిన ప్రయత్నం సఫలీకృతమౌతుంది.

ఇతి శుభం

- దీనానాథ్ బత్రా

సంస్కృతి భవన్
గీతా విద్యా లయ పరిసర్
కురుక్షేత్ర

# శరీరానికి ఉన్న విలువ

టాల్‌స్టాయ్ ప్రపంచ ప్రఖ్యాతి వహించిన రష్యన్ సాహిత్యవేత్త. ఆయన వద్దకు ఒక యువకుడు వచ్చి తన నిస్సహాయ స్థితిని గూర్చి దుఃఖంతో ఇలా చెప్పుకున్నాడు'నేను చాలా ప్రయత్నాలు చేశాను. ఎక్కే గుమ్మం దిగే గుమ్మంగా తిరిగాను. కాని నాకు ఉద్యోగం దొరకలేదు. ఇప్పుడు నేను ఏం చేయాలి? ఎక్కడికి పోవాలి? భగవంతుడనేవాడు అసలు ఉన్నాడా? లేడా అని కూడా నాకు సందేహం కలుగుతోంది. ఆ భగవంతుడే ఉంటే, నాకింత అన్యాయం ఎందుకు చేశాడు? నాకు ఏమీ ఇవ్వలేదు, ఎందువల్ల?' టాల్‌స్టాయ్ ఆ యువకుని మాటలకు అడ్డువస్తూ ఇలా అన్నాడు - 'నీకిష్టమైతే నీ కాళ్ళు ఒక వేయి రూబుల్స్‌కి, చేతులు ఐదువేలకు, ముక్కు పదివేలకు, కళ్ళు ఇరవై వేలకు అమ్మి పెట్టగలను. చెప్పు. ఈ బేరం కుదర్చమంటావా?'

యువకుడు స్థంబించి పోయి ఇలా అన్నాడు - 'అయ్యా, ఏమిటి మీరు చెపుతున్నది? ఎవరైనా తన అవయవాలను ఇలా కోసి అమ్ముకుంటారా? ఒకవైపున నేను దుఃఖంలో ఉన్నాను. మీరేమో నన్ను ఎగతాళి చేస్తున్నారు'. టాల్‌స్టాయ్ నవ్వుతూ ఇలా అన్నాడు - 'నేను అవయవాలు కోసి ఇమ్మని చెప్పడం లేదు. కాని ఒక విషయం మాత్రం చెప్పదలచుకున్నాను. నీ అవయవాలే యాభైవేల రూబుల్స్ విలువచేస్తే శరీరం యావత్తూ లక్షలలో ఉంటుంది. ఇంత విలువైన శరీరం లభించినాకూడా, అదృష్టాన్నీ ఆ పైన భగవంతుణ్ణే తప్పుపడుతున్నావు నీవు'. యువకుడు విషయాన్ని అవగాహన చేసుకున్నాడు. భగవంతుడు ఈ శరీరాన్ని కష్టపడడం కోసం ఇచ్చాడు. ఊరక సోమరిగా కూర్చోడానికి కాదు. పురుషార్థం మనిషికి ఎడమ చేయి, అదృష్టం కుడిచేయి. ఆ యువకుడి కష్టించి పనిచేయనారంభించాడు.

# చిన్నపని కూడా ముఖ్యమైనదే

చంపారన్ (బీహార్)లో రైతులకు చాలా అన్యాయం జరిగింది. బ్రిటిష్ ప్రభుత్వం వారిపై ఎన్నో అత్యాచారాలు చేసింది. గాంధీజీ ఈ దమనకాండను గురించి విచారణ చేసే నిమిత్తం అక్కడికి వెళ్ళారు. ఆచార్య కృపలానీ గాంధీజీకి శిబిర కార్యదర్శి. ఈ శిబిరం నుండి గాంధీజీ రోజూ వందలాది ఉత్తరాలు వ్రాస్తుండేవారు. వీనిలో ఎక్కువ ఉత్తరాలు కలెక్టర్‌కు పోతుండేవి. ఆ ఉత్తరాలు ఆచార్య కృపలానీ స్వయంగా తీసుకొని వెళ్ళి అందజేస్తుండేవారు. ప్రభుత్వోద్యోగులకిస్తే తారుమారు చేస్తారని ఆయనకు అనుమానం.

తనకు ఉత్తరాలు ఇచ్చే వ్యక్తి మరెవరోకాదు, స్వయంగా ఆచార్య కృపలానీయే అని కలెక్టరుకు తెలిసింది. ఆయన ఆశ్చర్యపోయాడు. కృపలానీజీని అడిగారు - 'మీరు ఇంత గొప్ప వ్యక్తి అయి ఉండి కూడా ఉత్తరాలు బట్వాడా చేసే పని ఎందుకు చేస్తున్నారు?' కృపలానీజీ ఇలా జవాబు చెప్పారు - ''నేను కార్యదర్శిని కాదు, బాపూజీకి బంట్రోతును. పైగా ఏ పనీ చిన్నది కాదు. అతి చిన్న పని కూడా ముఖ్యమైనట్టిదే'' ఇది విని కలెక్టర్ మహాశయుడు నిరుత్తరుడైనాడు.

# వేడి కిచిడీ నేర్పిన పాఠం

మహారాజాధిరాజు పృథ్వీనారాయణషా ఆధునిక నేపాల్ నిర్మాతలలో ఒకరు. వారిని గురించి అక్కడ గర్వంగా చెప్పుకుంటారు. ఆయన ప్రజాహిత పరాయణుడైన పాలకుడు. కాని చాలా తొందర పాటు మనిషి. ఈ కారణంగా పలుసార్లు మోసపోతుండేవాడు, మనస్తాపం పొందుతుండేవాడు.

ఒక పర్యాయం యౌవనపు పొంగులో ఆయన తన రాజ్యాన్ని విస్తరింప చేసుకోవాలని పథకం వేశారు. స్వభావ రీత్యా తొందరపాటు కలవాడు కనుక వెంటనే ఖాట్మండు పర్వతప్రాంతంలోని మిత్రరాజ్యమైన కాంతిపురం మీద దాడి చేశాడు. యుద్ధనగారాలు మ్రోగాయి. పృథ్వీనారాయణషా సైన్యం చాలా తక్కువ. అది యుద్ధంలో నిలువ లేకపోయింది. ఓడిపోయిన షా అడవుల్లోకి పారిపోయి ప్రాణాలు కాపాడుకోవలసి వచ్చింది. ఇలా చాలా రోజులు ఆయన అడవుల్లో తిరుగుతూ గడిపాడు.

రాజుకు గడ్డాలు మీసాలు పెరిగాయి. విచారం వల్ల క్షుద్బాధ వల్ల దేహచ్ఛాయ తరిగిపోయింది. ఒకనాటి రాత్రివేళ ఆయన గ్రామప్రాంతంలో ఒక గుడిసె లోనికి వెళ్ళి తినేందుకు ఏమైనా పెట్టమన్నాడు.

ఆ గుడిసెలో ఒక నిరుపేద అవ్వ నివసిస్తుంది. ఆమె రాత్రికి కిచిడీ వండుకొన్నది. ఆమె ఇలా చెప్పింది - 'నాయనా! ఇప్పటికి ఈ పులగం తిని విశ్రాంతి తీసుకో. ఉదయమే లేచి పిండివిసరి రొట్టె చేసి పెడతాను'

కాలేకడుపుకు గంజే పాయసం. షా ఆకలితో నకనకలాడిపోతున్నాడు. ఆ వృద్ధురాలు పళ్ళెంలో వేడివేడి పులగం వడ్డించి నేయివేసింది. ఆవురుఆవురు మంటున్న షా ఆతృతతో పెద్దకబళాన్ని తీసుకునేందుకు ప్రయత్నించాడు. వేడి వేడి పులగంలో చేయి పెట్టేసరికి చేయిబాగా కాలిపోయింది.

అమ్మా' అని ఆయన చేతిని వెనుకకు లాక్కున్నాడు. ఆ అవ్వ నవ్వి ఇలా అంది 'బాబూ ఇదేమిటి? నీవు కూడా ఆ పృథ్వీనారాయణషా లాంటి మూర్ఖుని మాదిరిగానే ఉన్నావే'

తన పేరు వినగానే షా ఉలిక్కి పడ్డాడు. పైగా 'మూర్ఖుడు' అన్నబిరుదు

కూడా పొందినందుకు ఆశ్చర్యపడిపోయాడు. ఆమెను అడిగాడు - 'అవ్వా, పృథ్వీనారాయణషాను మూర్ఖుడు అని చెప్పావు. ఆయన చేసిన తప్పేమిటి?'

వృద్ధురాలు ఇలా చెప్పింది- 'బాబూ, పృథ్వీనారాయణషా ప్రజలకు మంచిరాజే కాని ఆయనకు యుద్ధనీతి తెలియదు. ఈ మాటలు విను. పృథ్వీనారాయణషా ఇరుగుపొరుగున ఉన్న బలహీనులైన రాజులను, జాగీర్‌దారులను మొదట ఓడించకుండా సరాసరివెళ్ళి పర్వతప్రాంతాల నడుమ ఉన్న కాంతిపురం మీదకి దండెత్తాడు. ఆయన ఓడిపోయింది ఈ కారణం చేతనే. సరిహద్దులలోని రాజ్యాలు జయించి ఉంటే ఆయనకు విజయం తప్పక లభించి ఉండేది. అలాగే నీవు కూడా ప్రక్కలందు ఉన్న చల్లారిన పులగం మొదట తినకుండా ఒకేసారి దాని మధ్యలో చెయ్యి పెట్టావు. ఇందువల్ల నీవు పులగం తినలేకపోయినావు సరికదా చేయికూడా కాల్చుకున్నావు'

పృథ్వీనారాయణషా ఆ వృద్ధురాలి పాదాలకు మ్రొక్కి తననుతాను పరిచయం చేసుకున్నాడు. ఆమె ఆశీస్సులు అర్థించాడు. తన ఎదుట షాను చూసి ఆమె తత్తరపాటు చెందింది. షా అన్నాడు - ' అమ్మా! నీవు నేర్పిన పాఠంతో నేను మరల సైన్యాన్ని సంఘటిత పరచి దండయాత్ర చేస్తాను'

'అలాగేబాబూ! ఇప్పుడు ఈ కిచిడీ స్వీకరించి విశ్రాంతి తీసుకో. తరువాత పథకంవేసి దండయాత్ర చేయవచ్చును. విజయం నీకే లభిస్తుంది'

తరువాత కొన్నాళ్ళకే వృద్ధురాలు బోధించిన రీతిగా పృథ్వీనారాయణ షా కాంతిపురం పైన తన విజయపతాకం ఎగురవేశాడు. ఈ విజయాన్ని గురించి చర్చ వచ్చినప్పుడల్లా షా వేడి పులగం నేర్పిన పాఠాన్ని గూర్చి చెప్పేవాడు.

# నెరవేరిన ఆకాంక్ష

తండ్రి తన కుమార్తె మొగం వాడి ఉండడం చూచి అడిగాడు - 'పుత్రీ ఏమైంది?' ఆ బాలిక ముఖంజేవురించింది. అవమానభారంతో ఆమె కండ్లకు నీరు క్రమ్మి ఉంది. కంఠం రుద్ధమైంది. 'నన్ను ఒక మొగలాయి వ్యక్తి చెంపదెబ్బ కొట్టాడు'

'ఏమిటి, ఏమిజరిగింది?'

'అతడు దేవాలయంలో విగ్రహం మీద హుక్కా పొగవదులుతున్నాడు. నేను అతణ్ణివారించాను' తండ్రి గంభీరంగా 'హూ' అని అనేసి ఊరుకున్నాడు. బాలిక చెప్పింది - 'తండ్రీ, ఆ దుష్టునికి తగిన శిక్షపడాలి' తండ్రి మౌనంగా ఉండిపోయాడు. ఆయన ముసల్మానుల దాస్యంలో ఉన్నాడు.

బాలిక పెరిగి పెద్దదైంది. వివాహమైంది. భర్త ఒక జాగీర్దారు. ఆమె అవకాశం చూచుకొని తనకు జరిగిన అవమానాన్ని భర్తతో ప్రస్తావించింది. 'మీరు యుద్ధవీరులు. దేవాలయాలు అవమానించే ముసల్మానులపై ప్రతీకారం తీర్చుకోండి' భర్త చెప్పాడు - 'చిన్నప్పటి సంగతులు మరచిపో' ఆయన కూడా సుల్తానుల కొలువులో వున్నాడు. సమయం గడచింది. ఆమె గర్భంధరించింది. అప్పుడు కూడా ఆమెకు రాత్రింబవళ్ళూ ఒకటే ఆలోచన. ఈ దేశంలో ముసల్మానుల అత్యాచారాలు ఏ విధంగా అంతమవుతాయి? ఎవరు నెరవేరుస్తారు ఈ క్లిష్టతరమైన కార్యాన్ని? ఆమెకు పుత్రోదయమైంది. ఆ బాలుడు దినదినప్రవర్ధమానమవుతున్నాడు. తల్లి అతనికి వీరులగాథలు వినిపించింది. స్వాభిమానధనులైన మహాపురుషుల చరిత్రలు నూరిపోసింది. పాలతో పాటు శౌర్యపరాక్రమాలు రంగరించి పోసింది-

ఇటువంటి బాలుడొక హిందూ సమాజంలో మళ్ళా జీవం పోయాలనీ, అవమానాలకు ప్రతీకారం తీర్చుకోవాలనీ ఆమె ఆకాంక్ష. ఆమె బాలుడికి ఇలాంటి సంస్కారాలనే కలిగించింది. తరువాత కాలంలో ఆ బాలుడే పెరిగిపెద్దవాడై హిందూసమాజపు ఆశయాకాంక్షల కేంద్రబిందువైనాడు. ఆ బాలుడే శివాజీ. శివాజీని పెంచి పోషించిన మాతృమూర్తి జీజాబాయి.

# ఆదర్శ గురువు అశ్వలాయనుడు.

అశ్వలాయన మహర్షి దగ్గర విద్యాభ్యాసం చేసిన ప్రతి విద్యార్థి దేశంలో ఆరోజున ప్రతిభాసంపన్నుడు, మేథావిగా పేరుగాంచాడు. ప్రధాన మంత్రి, సేనాధిపతి, దేశంలోని అనేక పండితులు ఇత్యాదిగా ప్రముఖులైన వ్యక్తులెందరో ఆయన శిష్యులే. మహర్షికి ఇది గర్వకారణమైన విషయం. ఒకరోజున మహర్షికి ఒక సమాచారం అందింది. ఆయన శిష్యులలో ఒకడైన దేవదత్తుడు క్రూరకార్యాలు చేస్తున్నాడు. కురుపథం అంతటిలో అతని కారణంగా జనులు త్రాహి త్రాహి అంటున్నారు. గురువర్యునికి ఎంతో వ్యధ కలిగింది. ఆత్మగ్లాని కలిగింది. సేనాధిపతి కూడా దేవదత్తుని బంధించలేక పోయినట్లు తెలిసింది.

అది భీషణమైన రాత్రి. మేఘాలు గర్జిస్తున్నాయి. చుట్టూ గాఢాంధకారం అలముకొని ఉంది. అట్టి సమయంలో మహర్షి ఆ శిష్యుని వద్దకు బయలుదేరాడు. అతని వద్దకు వెళ్ళి అతనికి తెలియజెప్పాలని ఆయన సంకల్పం. ఆయనను పోవద్దని వారించారు. కాని లాభంలేక పోయింది. అడవుల్లో వెతుక్కుంటూ వెళ్ళాడు మహర్షి. చివరకు దేవదత్తుడు మకాం ఉన్న స్థలానికి చేరాడు.

చీకట్లో దేవదత్తునికి ఒక నీడ కనిపించింది. దేవదత్తుడు హెచ్చరించాడు - ఆగు! లేకపోతే నా ఖడ్గంతో చీల్చివేస్తాను' ఆగంతకుడు ఆగలేదు. దేవదత్తుడు కత్తివ్రేటు వేశాడు. ఆ కత్తి సరాసరి గురువుగారి శిరస్సుపై పడిగ్రుచ్చుకుంది. చివ్వున రక్తధారలు చిందాయి. గగన తలాన ఒక మెరపు మెరిసింది. దేవదత్తుడు మహర్షి చరణాలపై వ్రాలిపోయాడు.

'గురుదేవా! ఏమిటిమీరు చేసిన పని?' మహర్షి పెదవులు కదిలాయి. హీన స్వరంతో - 'వత్సా, నేను నీకిచ్చిన శిక్షణలో ఏదో లోపం ఉన్నది. అందుకే నాకు ఈ దండన ప్రాప్తించింది' గురువు చెప్పదలుచుకున్నదేమిటో దేవదత్తునకు అవగతమైంది. అటుపిమ్మట అతనెప్పుడూ దోపిడీలు జేయలేదు. గురువు తనప్రాణాలు అర్పించి శిష్యుని సరిదిద్దాడు. భారతదేశంలోని ఇట్టి గురుపరంపర ధన్యం.

# ధర్మం కొరకు బలిదానం

హాకీకత్‌రాయ్ సియోల్‌కోటలో భాగమల్‌సేఠ్‌కు ఏకైకపుత్రుడు. తల్లిపేరు కోరా. ఆమెది సరళ స్వభావం, ధార్మికబుద్ధి. హాకీకత్ చదువు కోవటానికి బడికివెళుతుండేవాడు. దృఢసంకల్పం , ధర్మనిష్ఠ, సత్యదీక్ష ఉన్న బాలుడతడు.

తరగతిలో ముస్లిం బాలురు ఎక్కువగా ఉండేవారు. వారు హాకీకత్‌ను ద్వేషించారు. ఒకనాడు తరగతిలో పాఠం అతను ఒక్కడే అప్పగించాడు. మిగతా బాలురందరూ పాఠం అప్పగించలేకపోయారు. వారికిబాగా దెబ్బలు పడ్డాయి. మరునాడు బాలురందరూ కూడి హాకీకత్‌ను ఏడిపించసాగారు. అతని పుస్తకాలను సంచీనుండి లాగి బయటకు పారవేశారు. హాకీకత్ చెప్పాడు 'నన్ను

ఏడిపించవద్దు , భవానీమాత మిమ్మల్ని శిక్షిస్తుంది' ముస్లిం బాలురు పెద్దగా నవ్వారు. అంతటితో ఆగక ఇలా ఆక్షేపించారు - 'గొప్పగా చెప్పావు. భవానీ భక్తుడివి! ఆమె మా మసీదులో పాకీపని చేస్తుంది' భవానీమాతను అవమానిస్తే హాకీకత్ సహించగలడా? అందువల్ల అతను ఇలా అన్నాడు - 'అయితే మీ ఫాతిమా బీబీ కూడా మా గుళ్ళలో పాచిపనిచేస్తుంది'

ఇంకేముంది? ముస్లిం బాలురు గందరగోళం సృష్టించారు. వారు హాకీకత్‌రాయ్‌ని తిట్టారు. పట్టుకొని కొట్టారు. ఈ గొడవతో మౌల్వీ సాహెబ్ బళ్ళోకి వచ్చాడు. సంగతంతా తెలుసుకున్నాడు. బీబీఫాతిమా గౌరవాన్ని భంగం కలిగించే మాటలు హాకీకత్ ప్రయోగించాడు. ఇది వినగానే మంచిచెడ్డా ఆలోచించకుండా ఆయన కూడా హాకీకత్‌ను కొట్టసాగాడు. మాటామాటా పెరిగింది. తీర్పు కోసం ఖాజీ వద్దకు వెళ్ళి ఫిర్యాదు చేశారు. హాకీకత్ తండ్రికూడా అటూ ఇటూ పరిగెత్తాడు. ఎక్కడికి వెళ్ళినా ఒకే సమాధానం - 'మతం మార్చిడి, లేదా మరణదండన. ఇస్లాం మతగ్రంథాలలో మరో మార్గం లేదు' కుమారుడిని ఇస్లాం మతంలో చేరమని తండ్రి నచ్చజెప్పాడు. హాకీకత్ సుతరాము అంగీకరించలేదు. అతను ఒకటే చెప్పాడు. 'అందరూ ఒకరోజున మరణించవలసిందే. నేను నా మతాన్ని ఎందుకు వదలి పెట్టాలి?' ఇప్పుడు కేసు సియాల్ కోటలో వున్న హాకిం అమీన్ బేగ్‌కు అప్పగించబడింది. అతడు దీనిని లాహోరు సుబేదార్‌కు పంపాడు. సుబేదార్ పేరు జకర్యాఖాన్. హాకీకత్‌రాయ్‌ను బేడీలు వేసి బంధించి న్యాయాలయానికి తీసుకుని వచ్చారు. హాకీకత్ నిర్భయంగా చిరునవ్వుతో నిదానంగా అడుగులువేసుకుంటూ న్యాయస్థానం లోకి వచ్చి నిలుచున్నాడు. అతడిని అడిగారు - 'ఫాతిమా బీబీని నీవు తిట్టావా?' హాకీకత్ మొదటి నుండి చివరి వరకు జరిగిన సంగతి అంతా పూసగుచ్చినట్లు

వర్ణించి చెప్పాడు. అతడు చెప్పిన దాంట్లో ఇసుమంతైనా దోషం లేదు. కాని వినేది ఎవరు అక్కడ?

హకీకత్ చెప్పాడు - 'న్యాయవిచారణ అనే ఈనాటకాన్ని ఆపండి. చెవి ఒగ్గి వినండి. నేను నా మతాన్ని వదలి పెట్టను. ఈ శరీరం అశాశ్వతం. నా ధర్మం చెప్పే మాట ఇది. ఆత్మను ఎవ్వరూ చంపలేరు. మీ ఖడ్గం కూడా చంపలేదు. నేను ఎప్పటికీ మరణించను' ఈ సమాధానం విన్న తరువాత న్యాయాధిపతి తీర్పు చెప్పాడు 'ఇస్లాం మతాన్ని అగౌరవపరచినందుకు హకీకత్‌కు మరణదండన విధిస్తున్నాము' అక్కడ వున్న హిందువులు ఈ తీర్పును వ్యతిరేకించారు. ముస్లింలు ఆమోదించారు, సంతోషించారు. ఒకే ఒక కత్తి వేటుతో ధర్మనిష్ఠుడైన ఆ వీరబాలుని శిరస్సు తెగింది. అది భారతమాత ఒడిలోకి వెళ్ళి పడింది.

హకీకత్‌రాయ్ మరణించినప్పటికీ అమరుడే.

# వీరబాలుడు - జయకిరణ్

మధ్యప్రదేశ్‌లో ఛిందవాడ నగరంలో జరిగిన సంఘటన ఇది. ఛారేఫాటక్ రైల్వే క్రాసింగు దగ్గర రైలు రాబోతోంది. రెండుగేట్లు మూసివేయబోతున్నారు. కొందరు ప్రయాణీకులు హడావుడి చేస్తుంటారు. ఆగి, ఎదురుచూసే ఓర్పు వారికి వుండదు. పెద్దవారు కూడా గేటు వేసిన తరువాత పట్టాలను దాటి పోతుంటారు. పిల్లలు వారిని అనుసరించటం సహజమే.

రైలుబండి వేగంగా వస్తోంది. జనులు త్వరత్వరగా రైలు పట్టాలు దాటి వెళ్ళిపోయారు. ఇంతలో ఒక చిన్న బాలిక పట్టాల మధ్య కదలకుండా నిల్చుని ఉంది. ఆమె చంకలో ఒక పసిపాపాయి వుంది. ఇంకో చిన్నపిల్లవాడు ఆమె చేయి

పట్టుకొని నిల్చుని ఉన్నాడు. రైలు బండి కూత వినిపించింది. అక్కడ నిల్చున్న జనులు పెద్దగా కేకలు వేశారు. ఆ బాలిక స్థబ్దురాలైంది. ఇంతలో ఏమనుకుందో, ఆమె తన ప్రక్కన నిల్చున్న పిల్లవానికి వ్రేలు వదలితాను పరుగులు తీస్తూ పట్టాలు దాటి ఇవతలికి వచ్చింది.

ఇప్పుడేమౌతుందో! రైలుబండి దగ్గరకు వచ్చేస్తున్నది. జనం నోళ్ళుతెరచుకుని చూస్తున్నారు. వాళ్ళగుండెలు దడదడలాడాయి. ఊరక నిల్చుని ఏమీతోచక అలాగే ఉండిపోయారు. ప్రాణాలకు తెగించి ఆ పిల్లవాడిని రక్షించేది ఎవరు? చివరికి ఒక బాలుడు దూకి దూసుకొని వెళ్ళాడు. మెరుపు లాగా చెంగున ఆపసి బాలుడిని వాటేసుకుని, ఎత్తుకుని వచ్చేశాడు. ఇప్పుడు వారిద్దరూ పట్టాలకు బైట వున్నారు. రైలుబండి కూత వేసుకుంటూ ఛుక్‌ఛుక్ మంటూ వెళ్ళిపోయింది.

అక్కడ వున్న వారంతా ఆ బాలుడిని 'శభాష్' అని మెచ్చుకున్నారు. 'దేవుడిలాగా వచ్చి ఆ పిల్లవాడిని రక్షించావు' అన్నారు. అతని ఈ సాహసకృత్యానికి భారతీయ బాల వికాస పరిషత్ తరఫున అతనిని గౌరవించి, సత్కరించారు. అట్టి సుపుత్రుడిని కన్న తల్లి, తండ్రులు ధన్యులు. ఇటువంటి వీర బాలురు దేశమాతకు గర్వకారణం. ఆ బాలుడిపేరు జయ - కిరణ్.

# ఆదర్శ జీవనం

కౌశాంబీ రాజ్యంలో ఒకసారి భయంకరమైన కరువు వచ్చింది. తినటానికి తిండిలేక ప్రజలు అల్లాడిపోతున్నారు. మృత్యువాత పడుతున్నారు. గ్రామాలకు గ్రామాలు నిర్మానుష్యం అయిపోతున్నాయి. ఆ రాజ్యంలో ఒక కార్మికుడు వున్నాడు. అతని పేరు చంపక్. అతను ఎంతో నిజాయితీ కలవాడు. కర్తవ్యబుద్ధి కలవాడు. కష్టపడి పనిచేసే మనస్తత్వం కలవాడు. అతని భార్యకూడ ధార్మిక

భావాలు కలిగిన స్త్రీ. రోజంతా కష్టపడి సంపాదించిన ధనంతో చంపక్ తన కుటుంబాన్ని పోషించుకుంటూ వుండేవాడు. అప్పుడప్పుడు భార్యా భర్తలు పిల్లలకు భోజనం పెట్టి తాము పస్తులుండవలసి వచ్చేది.

ఘోరమైన ఆ కరువు రోజులలో కూలీ పనిదొరకటమేలేదు. కుటుంబ పరిస్థితి దారుణంగా వుంది. క్షుద్బాధకు తాళలేక చంపక్ కుమారులు ఇద్దరు మరణించారు. పరిస్థితి ఇంతగా క్షీణించి పోయింది.

ఒకనాడు ఆకలికి మలమలమాడుతూ చంపక్ తన భార్య అయిన హవ్వను వెంటబెట్టుకుని ఇంటికి తిరిగి వస్తున్నాడు. దారిలో అతనికి ఒక బంగారు నగ కన్పించింది. దాన్ని చూస్తే తన భార్యకు ఎక్కడ వ్యామోహం కలుగుతుందో అని చంపక్ ఆ నగమీద మట్టి పోశాడు.

హవ్వ భర్త యొక్క అభిప్రాయాన్ని గ్రహించింది. ఆమె చెప్పింది - 'వ్యర్థంగా ఎందుకు ఆ మట్టి మీద ఇంకా ధూళి కప్పుతున్నారు? మీకు లోభం లేదు. మీ హవ్వ కూడా మీలాగే ఆదర్శవంతంగా ఉండలేదని అనుకున్నారా?' వారు ఇలా సంభాషించుకుంటున్నారు. బహుశా ఇది విని భగవంతుడు మెచ్చుకున్నాడేమో! వర్షం కుండపోతగా కురిసింది. ఆ దంపతుల ఆత్మతృప్తికి, అపరిగ్రహ స్వభావానికి ప్రసన్నుడై దైవం అనుగ్రహించాడు. కౌశింబి రాజ్యంలో కరువు లేకుండా పోయింది.

# ఈ మూట మీది

శీతాకాలం రోజులవి. ఇటు చలి. అటు దారిద్ర్యం. వెచ్చని బట్టలు లేవు. ఈ స్థితిలో ఒక విద్యార్థి మంట ముందు కూర్చుని చదువుకుంటున్నాడు. అప్పుడే ఒక కాబూలీ సర్దార్ అక్కడికి వచ్చి విశ్రాంతికై ఆగాడు. కొంచెంసేపు కూర్చుని తర్వాత అక్కడి నుండి వెళ్ళిపోయాడు.

చాలా సేపు గడచిన తరువాత చదువుకుంటున్న ఆ బాలుని దృష్టి ప్రక్కనే వున్న మూట మీద పడింది. దాన్ని విప్పి చూస్తే 5000 వెండి రూపాయలు వున్నాయి. ఆ బాలుడికి ఆశ్చర్యం వేసింది. అతనికి ఎటువంటి దుర్బుద్ధి పుట్టలేదు. దురాశ కలుగలేదు. మూట తీసుకొని అతడు కాబూలీ సర్దార్ వెనుక పరుగెత్తాడు. అలా పరుగెత్తి పరుగెత్తి చాలా దూరం పోయిన తరువాత కాబూలీ సర్దార్ కనిపించాడు. బాలుడు అతనితో వినయంగా చెప్పాడు - 'అయ్యా, ఈ మూట మీది. దయచేసి మీరు డబ్బులెక్క పెట్టుకోండి. తక్కువ వుందేమో చూసుకోండి' ఆ వ్యాపారస్తుడు బాలుడి నిజాయితీని ప్రశంసించాడు. అతనికి వందరూపాయలు ఇవ్వబోయాడు. బాలుడు తీసుకోకుండా ఇలా చెప్పాడు - 'ఇది నా కర్తవ్యం. మీ వస్తువును మీకు అప్పగించాను. ఇంకొకరు కష్టపడి సంపాదించిన దానిమీద నాకేమి అధికారం వుంది?' ఈ బాలుడే తరువాత వీరేశ్వరముఖోపాధ్యాయ అనే పేరుతో కీర్తిగాంచాడు.

# తిట్లవలన నోరు కలుషిత మవుతుంది

ఒకసారి మదనమోహన మాలవ్యా, రమాపతిమిశ్రా ఈ ఇరువురి నడుమ క్రోధ గుణం మీద చర్చ జరుగుతోంది. శ్రీమిశ్రా తాను ఎంతో ఓర్పు కలవాడనని అనుకుంటూ వుండేవాడు. తనకు అసలు కోపం రాదనీ తనది సౌమ్య స్వభావమనీ భావించేవాడు. ఆయన శ్రీ మాలవ్యాతో అన్నాడు - 'మీరు నన్ను నూరు తిట్లు తిట్టండి. నేను కొంచెం గూడా నొచ్చుకోను. నాకు కోపం రాదు'

మాలవ్యా చిరునవ్వుతో ఇలా అన్నారు - 'నేను ఇలా చేయలేను. మీకు ఎంతటి ఓర్పు వున్నదో పరీక్షించి తెలుసుకునేందుకు ముందు నేను నూరు తిట్లుతిట్టాలి కదా! ఒక తిట్టుకే నా నోరు పాడవుతుంది, దూషితమవుతుంది'

శ్రీమిశ్రా, శ్రీమాలవ్యా వైపు చూస్తూ వుండిపోయాడు. మనస్సులోనే ఆయనను అభినందించాడు.

# కోతుల ఆట

11, అక్టోబరు 1902 నాడు ఆయుధపూజ. ఆరోజున నాగపూర్‌లో మారిస్ కాలేజి విద్యార్థులు ఒక హాకీ మ్యాచ్ ఆడారు. ఆ సందర్భంగా బహుమతి ప్రధానోత్సవం జరిగింది. ఆ సందర్భంగా ఆ సభలో ఉపన్యసించుటకు ఒక ఐరిష్ మహిళను ఆహ్వానించారు.

ACC NO. 23245

అక్కడ ఆడిన ఆ పాశ్చాత్య క్రీడను చూచిన పిమ్మట ఉపన్యసించేందుకై లేచి నిల్చి ఆ మహిళ ఇలా చెప్పింది - 'దేశంలోని ఈ ప్రాంతంలో చివరి క్షణం వరకు స్వాతంత్ర్య దేవత హాయిగా ఊపిరి పీల్చుకొని ఉన్నది. ఇది మహాశక్తి అయిన దుర్గాదేవిని పూజించే రోజు. ఈ భోంస్లే రాజధానిలో నేను ఆపేక్షించింది వేరు. ఇక్కడ శస్త్రకళా నైపుణ్యం ప్రదర్శిస్తారేమో అని భావించాను. ఒక వ్యక్తి అనేకమందిని ఎదుర్కొని యుద్ధం చేసి చిత్తు చేసే విద్యను తిలకించగలను అనుకున్నాను. కాని ఇప్పుడు క్రీడామైదానంలో నేను చూసిందేమిటి? విదేశాలలో కొందరు కోతులను ఆడిస్తుంటారు. అటువంటి ఆట' ఆ ఉపన్యాసం అక్కడి యువకులకు కొరడా దెబ్బలాగా తగిలింది. జాతీయ ప్రయోజనాలను అవగాహన చేసుకున్నా ఆ మహిళామూర్తి పేరు భగినీ నివేదిత.

894.81331
DEE
12=00

# వామన బాబా

ఆయన కేవలం నాలుగు అడుగుల ఎత్తు మనిషి. వైష్ణవ సాధువు. ఆయనను వామనబాబా అని పిలిచేవారు. కాశీకి ఎగువన గంగానది పశ్చిమంగా ప్రవహిస్తుంది. అక్కడ బాలువా బజార్ సమీపాన గంగానది ఒడ్డున ఆయన కుటీరం వుంది. ప్రక్కన ఒక శివాలయం , గురువు యొక్క సమాధి ఉన్నాయి.

స్వాతంత్ర్య ఉద్యమం సాగుతున్న రోజులు అవి. ఆరోజులలో పోలీసులు కాంగ్రెస్ వలంటీర్లను పట్టుకోవడం కంటే ఆ వలంటీకు ఆశ్రయం ఇచ్చిన వారిని ఎక్కువగా బంధిస్తుండేవారు. వలంటీర్ల బట్టలు, పాత్రలు, భోజన సామాగ్రి ఎత్తుకుని పోతుండేవారు. లేదా ధ్వంసం చేస్తుండేవారు. తత్ఫలితంగా కాంగ్రెస్ వలంటీర్లకు తమ శిబిరాన్ని ఏర్పాటు చేసుకునేందుకు చోటు దొరకడం కష్టమయి పోయింది. అటువంటి సమయంలో వామనబాబా ఆ వలంటీర్ల నాయకుని పిలిచి చెప్పారు - 'ఇక్కడ పెట్టుకోండి'

'బాబా! మీరు గంజాయి త్రాగుతారు. మేము అందరము గంజాయి, భంగు నిషేధించేందుకు సత్యాగ్రహం చేస్తున్నాము. మీ దగ్గర శిబిరం పెట్టుకోవడం ఎలా?' ఆ నాయకుడు వినయంగా చెప్పాడు. వామనబాబు చాలా వృద్ధుడైపోయాడు. శరీరం అంతా ముడతలు పడిపోయింది. ఆయన వద్దగంజాయి పీల్చే చిలుము గొట్టం ఎప్పుడు వుండేది. రాత్రిళ్ళు 5గం. సేపు మాత్రమే దానికి పని ఉండేది కాదు. గంజాయి పీల్చడం ఇంత ఎక్కువ అలవాటై వున్న బాబా ఈ వృద్ధాప్యంలో దానిని వదలిపెట్టగలడని ఎవరు అనుకుంటారు?

'ఇదిగో, పారవేశాను ఈ చిలుము గొట్టాన్ని,' అంటూ బాబా ఆ చిలుము గొట్టాన్ని గంగా నదిలో విసిరవేశాడు. బాబా వెళ్ళి గంగ గట్టుమీద రావి చెట్టుక్రింద కూర్చున్నాడు. చేతిలోని చిలుము గొట్టాన్ని గంగానదిలో పారవేసిన క్షణం నుండి ఆయన మళ్ళీ గంజాయి పీల్చలేదు. ఆయన దగ్గర కాంగ్రెస్ కార్యకర్తలు చాలా ఏండ్లు వున్నారు.

# వీర బాలుడు వీరాస్వామి

ఆంధ్రప్రదేశ్‌లో ఖమ్మం జిల్లాలో మాల్లేయపల్లి గ్రామం వుంది. ఆ గ్రామంలో 14 ఏళ్ళ బాలుడు రౌండాళ్ళ వీరాస్వామి. ఒకరోజున అతడు ఇంటికి తిరిగి వస్తున్నాడు. సాయంకాలం 5 గం. కావస్తోంది. అకస్మాత్తుగా అతనికి ఒక స్త్రీ అరపు వినిపించింది. ఆశ్చర్యంతో అటూ ఇటూ చూశాడు. ఎదురుగా ఒక బావిగట్టుమీద ఒక స్త్రీ గుండెలు బాదుకుని ఏడుస్తూ వుంది. వీరాస్వమి అక్కడికి పరిగెత్తుకుని వెళ్ళాడు. విషయం తెలిసింది. 4 యేళ్ళ ఆమె కుమారుడు బావిలో పడిపోయాడు. సహాయపడేందుకు అక్కడ ఇంకొకరు ఎవరూ లేరు. వీరాస్వమి వెంటనే ఒక నిర్ణయానికి వచ్చాడు. అతను శీఘ్రమే బావిలోకి దిగాడు. బావి 4.మీ.లోతు వుంది. అందులో 3.మీ. వరకు నీళ్ళు నిండి వున్నాయి. లోతుగా వుండటమేకాదు, బావి చాలా ఇరుకుగా వుంది. అందులోకి దిగి పిల్లవాడిని రక్షించటం అంటే సాహసమే అవుతుంది. వీరాస్వామి నీటిలో మునిగి బాలుణ్ణి పట్టుకున్నాడు. ఎంతో నిబ్బరంతో, సాహసంతో నెమ్మదిగా పిల్లవానిని బావిపైకి తీసుకుని వచ్చాడు. వీరాస్వామికి దెబ్బలు కూడా తగిలినాయి. కాని పిల్లవాడి ప్రాణాలు రక్షించిన సంతోషంలో తనకు తగిలిన దెబ్బల బాధను అతడు మరచిపోయాడు. ఇది గుండె నిబ్బరంతో ధైర్యంగాచేసిన పని. తన ప్రాణాలను లెక్క చేయకుండా బాలుని రక్షించటం వీరోచిత కార్యం. ఇందుకై భారతీయబాలికల వికాస పరిషత్ వారు వీరాస్వామిని గౌరవించి సత్కరించారు.

# వీరబాలిక మనీషా బాపట్

మహారాష్ట్రలో కోలాబా జిల్లాలో పనవేల్ గ్రామంలో ఒక సంఘటన జరిగింది. అక్కడ డాక్టర్ నీలకాంత విష్ణుబాపట్ కుమార్తె మనీషా తన తల్లితో చెరువుకు వెళ్ళింది. ఆమె కొద్ది రోజుల క్రితమే ఈత నేర్చుకున్నది. చెరువుదగ్గరకు రాగానే ఆమెకు ఈత కొట్టాలని సరదాపుట్టింది. ఈత కొట్టేందుకు ఆమె చెరువులో దూకింది. ఆమె ఈదుకుంటూ ఈదుకుంటూ చెరువుకు అవతల గట్టుచేరింది. అక్కడ మెట్లమీద కూర్చుని కాళ్ళు నీటిలో ఆడిస్తోంది. ఇంతలో అటువైపున వున్న తల్లి అరపులు విని ఆమె ఆశ్చర్య చకితురాలైంది.

ఈ సంఘటన 9 మే 1974 జరిగింది. మనీషాతో పాటుగా 8 యేళ్ళ భావన కూడ వచ్చింది. ఆమె కూడ ఈత నేర్చుకుంటోంది. చెరువులోపలికి పోగానే గాబరా పడిపోయింది. ఆమెకు కాళ్లు చేతులు తేలిపోవసాగాయి. ఆమె అరవటం మొదలు పెట్టింది - 'రక్షించండి, రక్షించండి' ఆ పిల్ల మునగటం, అరవటం చూచి తల్లికి పై ప్రాణాలు పైనే పోయాయి. ఆమె పెద్దగా కేకలు పెట్టింది - 'అయ్యో ఎవ్వరూలేరా? రక్షించండి. నా పిల్లను రక్షించండి'

మనీషా ఇది చూచింది. వెంటనే చెరువులోకి దూకింది. ఈదుకుంటూ భావన దగ్గరకు వెళ్ళింది. చాలా జాగ్రత్తగా, నిదానంగా భావనను స్పృహలేని స్థితిలో చెరువు గట్టుకు లాగుకుని వచ్చింది. ఇద్దరూ ఒడ్డుకు రాగానే తల్లికి పోయిన ప్రాణాలు తిరిగి వచ్చాయి. ప్రాథమిక చికిత్స చేసిన పిమ్మట భావనకు స్పృహ వచ్చింది. మనీషా తనను మునిగిపోకుండా రక్షించిందని తెలియగానే భావన ఆమెను కౌగిలించుకుంది. ఆమె నోట్లో నుంచి అనుకోకుండా ఈ

మాటలు వచ్చాయి - 'మామంచి అక్క మనీషా' తల్లి సంతోషంతో ఉప్పొంగిపోయింది. ఆమె మనీషాను ఆశీర్వదించింది. ఈ సాహస కార్యం చేసినందుకు బాల వికాస పరిషత్ తరఫున మనీషాకు జాతీయ బహుమతి లభించింది. మనీషా సాహసానికి, పరోపకార బుద్ధికి గౌరవం పొందింది. దేశానికి ఇటువంటి బాల బాలికల ఆవశ్యకత ఎంతైనా ఉంది.

# పులిమట్టి కరిచింది

4, ఫిబ్రవరి 1988నాడు ఒరిస్సా ప్రాంతవాసి అయిన కృపాసింధు తన ఇరువురి తమ్ముళ్ళు శరత్‌చంద్ర, అనంతలతో అడవికి కట్టెలు కొట్టేందుకు వెళ్ళాడు. అతడు అడవిలోకి కొంచెం ముందుకుసాగి వెళ్ళాడు. దట్టంగా వున్న ఆ అడవిలో అతను కట్టెలు కొడుతున్నాడు. ఇంతలో 'కడక్' అని శబ్దం అయింది. కృపాసింధు వెనక్కు తిరిగి చూశాడు. ఒక పులి అతడివైపు వస్తోంది.

కృపాసింధు గాబరా పడలేదు. యుక్తిగా ఒక పని చేశాడు. తన తమ్ముళ్ళు చెట్టు ఎక్కవలసిందని సైగచేశాడు. శరత్ చెట్టు ఎక్కాడు. అనంత్ క్రిందవుండి పోయాడు. చిన్నవాడు కావటం చేత చెట్టు ఎక్కలేక పోయాడు.

పులి అనంత్ మీదకు లంఘించింది. కృపాసింధు తమ్ముడి ప్రాణాలు రక్షించేందుకు ముందుకు దూకాడు. పులి అనంత్ మీద పడబోతోంది. కృపాసింధు దానిని ఒడిసి పట్టుకుని వెనుకకు నెట్టివేశాడు. అదే సమయంలో గొడ్డలి తీసుకుని పులిపైన వ్రేటుపై వ్రేటు వేయసాగాడు. అకస్మాత్తుగా ఇలా అతను దాడి చేసే సరికి పులి దెబ్బతిని వెనుకకు వెళ్ళింది. ఈ అదను చూసుకొని కృపాసింధు తన తమ్ముడిని ఎత్తుకుని గ్రామంవైపు పరుగెత్తాడు.

పులి కూడా వెంటపడింది. అది వెనుకబడి అతనిపై దాడి చేసింది. దీనితో

కృపాసింధుకు మూతి మీద తొడమీద లోతైన గాయాలు తగిలాయి. కృపాసింధు సాహసంతో మరల పులిమీద గొడ్డలితో వ్రేటు వేశాడు. కొంతసేపు ఈ పోరాటం కొనసాగింది. చివరికి పులి తీవ్రంగా గాయపడి అడవిలోకి పారిపోయింది. ఇంతలో జనం గుమిగూడారు. ఇరవై నాల్గు రోజులపాటు చికిత్సపొందిన అనంతరం కృపాసింధు కోలుకున్నాడు. అప్పటికి కృపాసింధు వయస్సు 12.సం.లు మాత్రమే. పరాక్రమశాలియైన ఇతని సాహసం తోటి బాలురకందరికి స్ఫూర్తి దాయకం. తాను సైన్యంలో చేరిదేశసేవ చేయాలని కృపాసింధు ఆకాంక్ష. వినయశీలి, కర్తవ్య పరాయణుడు, సాహసవంతుడు అయిన ఈ బాలుడిని గౌరవించి సత్కరించటం జరిగింది. అతని మూతిపై ఇప్పటికి మచ్చలు వున్నాయి. ఈ మచ్చలు ఆ బాలుని ధైర్య సాహసాలకు ప్రతీకలు.

# త్యాగభూమి

బ్రహ్మదేవుడు తన సేవకులను పిలిచి భూమిపైకి వెళ్ళి ఒక్కొక్కరు ఒక్కొక్క కానుక తేవలసింది అని ఆదేశించి పంపాడు. ఆయన చెప్పాడు - 'ఎవరు అత్యంత శ్రేష్టమైన కానుక తెస్తారో వారిని ప్రధాన సేవకునిగా నియమిస్తాను' ఆజ్ఞ ఇవ్వటమే తడవుగా సేవకులందరూ మంచిమంచి కానుకల కోసం అన్వేషిస్తూ భూమండలం మీదకు పరుగుతీశారు. 'నేను అందరికంటే మంచి కానుకలు తీసుకుని రావాలి. నాకే ఉన్నత పదవి లభించాలి', అని ప్రతి ఒక్కరూ ప్రయత్నించసాగారు. ఒకదానికంటే ఒకటి విలువైన కానుకలు తీసుకుని వచ్చి సేవకులు బ్రహ్మదేవుడి ముందు వుంచారు. కాని బ్రహ్మదేవుడి ముఖం మీద ఎక్కడా సంతోషఛాయలు కన్పించలేదు. 'అందరూ వచ్చారా?' అని వాకబు చేయగా ఇంకా ఒక సేవకుడు రావలసి వుందని తెలిసింది. అతని

కోసం అందరూ ఆతరుతతో నిరీక్షిస్తున్నారు. ఈలోగా ఆ సేవకుడు రానే వచ్చాడు. అతడు ఒక కాగితంపొట్లం విధాతకు సమర్పించి భయపడుతూ భయపడుతూ క్రింద ఆసీనుడైనాడు. తాను ఆలస్యంగా వచ్చాడు. ఆలస్యం ఎందుకైందనితనకు చివాట్లు తప్పవేమో? అతను ఇలా ఆలోచిస్తున్నాడు. బ్రహ్మదేవుడు ఆ సేవకుడు తెచ్చిన పొట్లం విప్పి, 'ఇది ఏమిటి! ఈ పొట్లంలో మట్టి కట్టుకుని తెచ్చావేమిటి?' అని అడిగాడు. సేవకుడు చేతులు జోడించి చెప్పాడు - 'అవును ప్రభూ! నేను భూమండలం మీద అంగుళమంగుళము వెతికాను. నేను చూడని స్థలమంటూ లేనేలేదు. మీకు నచ్చిన కానుక తీసుకుని వద్దామని నేను ఎంతగానో ప్రయత్నించాను. కాని ఇంతకు మించినది నాకు ఏదీ లభించలేదు. ప్రభూ! చూడటానికి ఇది మట్టి మాత్రమే. కాని ఇది సాధారణమైన మట్టికాదు. తమ ధర్మాన్ని, మానవత్వాన్ని రక్షించే నిమిత్తం తమ ప్రాణాలను త్యాగంచేసిన వ్యక్తులు నివసించిన మట్టి ఇది'

బ్రహ్మదేవుడు ఆ మట్టిని ఎంతోభక్తితో తన శిరస్సుపై చల్లుకొని ఇలా చెప్పాడు - 'సేవకులారా! ఇట్టిభక్తులు, సత్పురుషులు వున్నంతకాలం ఈ పృథ్విపై సుఖ,శాంతులకు కొదువ ఉండనే ఉండదు'.

# పరిశ్రమకు మించినది లేదు

కణాద మహర్షి తన శిష్యులతో పాటు అడవిలో ఆశ్రమం నిర్మించుకొని నివసిస్తుండేవాడు. ఆశ్రమంలో పనులన్నీ శిష్యులే స్వయంగా చేస్తుండేవారు. ఆశ్రమ జీవనం పవిత్రంగా ఉండేది. అక్కడే కష్టమూ లేదు.

వర్షఋతువు రాబోతున్నది. మహర్షి శిష్యులను పిలిచి ఇలా చెప్పాడు - 'వర్షఋతువు సమీపిస్తున్నది. అగ్ని కార్యానికి, వంటకు కట్టెలు సమకూర్చుకోవాలి'

గురుదేవుని మాటను ఆజ్ఞగాభావించి శిష్యులు గొడ్డళ్ళు మొదలయిన సాధనాలు గ్రహించి అడవిలోకి వెళ్ళారు. ఎంతో పట్టుదలతో కష్టపడి వారు కట్టెలు కొట్టి, మోపులుగా కట్టి, భుజాలకి ఎత్తుకుని ఆశ్రమానికి తీసుకుని వచ్చారు. గురువు ఎంతో సంతోషించాడు. ఆయన శిష్యులను ఆశీర్వదించాడు.

కొంతకాలం తరువాత శిష్యులందరూ కణాదునితో కలసి నదికి స్నానానికి వెళ్ళారు. లోగడ తాము ఆశ్రమం కొరకు కట్టెలు కొట్టిన అడవి గుండానే శిష్యులు వెళుతున్నారు. వారందరి ఆశ్చర్యానికి అంతులేదు. ఆ అడవిలో ఎక్కడ చూచినా బహువర్ణ శోభితములై సుగంధ భరితములై సుందరమైన పుష్పాలు కన్పించాయి. అడవి అడవి అంతా సుగంధ బంధురమై వుంది. శిష్యులు గురువుని అడిగారు - 'గురువర్యా! ఈ రంగు రంగుల పూలు ఎక్కడి నుంచి వచ్చాయి? వాతావరణం అంతటా సువాసనలు వెదజల్లుతున్నాయి. ఈ వింత ఏమిటి?' కణాద మహర్షి మందహాసం చేస్తూ ఇలా చెప్పాడు - 'ఇదంతా మీరు చేసిన కఠిన పరిశ్రమ ఫలితం. మీ శరీరాల నుండి వచ్చిన శుద్ధ స్వచ్ఛ, స్వేద బిందువుల పరిణామం ఇది. ఇందువల్లనే ఇక్కడి వాతావరణం మీకు మనోహరంగా, సుందరంగా, చిత్రవిచిత్రముగా కన్పిస్తోంది. మీ చెటమ బిందువులు పడిన ప్రతిచోట పుష్పాలుగా పైకి వెలిశాయి'. పరిశ్రమకు మించిన మార్గంలేదని శిష్యులకు అవగతమైంది. గొప్పవారు కావాలంటే కఠిన పరిశ్రమ చేయక తప్పదు.

# భారతీయులెవరు ?

డా. రాధాకృష్ణ స్వతంత్ర భారతదేశానికి రెండవ రాష్ట్రపతి. ఆయన ప్రపంచ ప్రసిద్ధ తత్త్వవేత్త. తాత్త్విక విషయాలను సరళ సుందరమైన రీతిలో ఆయన వివరిస్తుంటే శ్రోతలు ఆశ్చర్య చకితులై పోయేవారు.

స్వాతంత్ర్యానికి ముందు ఒక పర్యాయం డా.రాధాకృష్ణన్ ఒక విందుకు హాజరైనారు. ఆ విందుకు ఒక ఆంగ్లేయుడు కూడా వచ్చాడు. ఆ సమయంలో ఆంగ్లేయుడు ఇలా చెప్పాడు -

'ఆంగ్లేయులమైన మేము భగవంతునికి అత్యంత ప్రీతిపాత్రులం. భగవంతుడు మమ్మల్ని ఎంతో ప్రేమతో బహుప్రయత్నం చేసి సృష్టించాడు. అందుకే మేము ఇంత తెల్లగా వున్నాము' డా.రాధాకృష్ణన్ ఈ డంబోక్తిని విని ఒక చిరునవ్వు నవ్వారు. అక్కడ ఉన్న వారిని సంబోధిస్తూ ఆయన ఇలా చెప్పారు - 'మిత్రులారా! ఒకసారి భగవంతుడికి రొట్టెలు చేసుకుందామని కోరిక కలిగింది. ఆయన రొట్టెలు కాల్చుకునేందుకు కూర్చున్నాడు. మొదటి రొట్టె కొంచెం తక్కువ కాలింది. దానితో ఆంగ్లేయులు పుట్టుకొచ్చారు. రెండవరొట్టె కొంచెం ఎక్కువ సేపు కాలింది. దానితో నీగ్రోజాతి పుట్టింది. రెండుసార్లు చేసిన తన పొరపాటును సరిదిద్దుకొని భగవంతుడు మూడవ రొట్టెను కాల్చాడు. అది చక్కగా తగినంత వరకు కాలింది. ఎక్కువ కాలలేదు, తక్కువ కాలలేదు. ఫలితంగా భారతీయులు జన్మించారు'

డా.రాధాకృష్ణన్ ఈ విధంగా భారతీయతను గూర్చి సరళమైన తాత్త్వికనిర్వచనం ఇవ్వగానే, అది విన్న ఆంగ్లేయుడు సిగ్గుతో తలవంచుకున్నాడు. మిగిలిన వారంతా హాయిగా నవ్వు కున్నారు.

# సన్యాసికి అస్పృశ్యత లేదు

రాత్రి సుమారు 9.00 గంటలైంది. కృశించిన శరీరంతో, మాసిన చినిగిన దుస్తులతో ఒక నిరుపేద వ్యక్తి స్వామీజీ ఎదుట చేతులు జోడించి నిలుచుని ఉన్నాడు. స్వామీజీ అతనిని అడిగారు - 'సోదరా! ఏమిటి విషయం? ఏం పని మీద వచ్చావు?' 'స్వామీజీ తమరేమీ అనుకోపోతే నా మనస్సులోని మాట అడగాలని వుంది' అతడు సందేహిస్తూ చెప్పాడు. 'చెప్పు సోదరా, ఇందులో

సంకోచందేనికి?' 'నేను తమను మూడురోజులనుండి చూస్తూనే వున్నాను. ఈ మూడు రోజులలో తమరు భోజనమే చేయలేదు. అంతేకాదు ఒక గ్రుక్క నీరు కూడా త్రాగలేదు. తమ ఆజ్ఞ అయితే నేను తెచ్చి పెట్టనా!' ఈమాట వినగానే స్వామీజీకి స్ఫురించింది. 'ఇతడు నిజంగా భగవంతుడు పంపిన దూత. నా భోజన వ్యవస్థకై ఆ భగవంతుడే ఇతనిని ఇక్కడకు పంపాడు' స్వామీజీ 'సరే' అన్నారు. ఆగంతకుడు మళ్ళీ అక్కడే నిలబడి ఉన్నాడు. వినయంగా చెప్పాడు - 'స్వామీజీ క్షమించండి. నేను అంటరానివాడను. తమరు అనుమతిస్తే రొట్టె, పప్పు, పాత్రలు వగైరాలు తెచ్చి ఇస్తాను' మధుర స్నేహ భరితమైన ఆ మాటలు విన్న స్వామీజీ నేత్రాలు అశ్రుపూరితాలైనాయి. వారు ఇలా అన్నారు.

- 'నరశ్రేష్ఠుడా! నీవు చర్మకారుడవు అయితే ఏమి? సన్యాసికి అస్పృశ్యత అనేది లేదు. భక్తి భావంతో పెట్టిన భోజనం అమృత తుల్యం అవుతుంది. నేను నీ చేతి భోజనం చేస్తాను' ఆ భక్తుడు ఊళ్ళోకి పరుగుతీశాడు. ఇంటికి వెళ్ళాడు. బాగా తోమిన పాత్రలలో శుచిగా శుభ్రంగా భోజనం తయారుచేసి తీసుకొని వచ్చాడు. స్వామీజీ ఎదుట నిల్చున్నాడు. వారిరువురూ కొన్ని క్షణాలపాటు పరస్పరం రెప్పవాల్చక చూసుకుంటున్నారు. కృతజ్ఞతాభావం తొంగి చూస్తున్నది. స్వామీజీ భోజనం చేసారు. ఇంత రుచికరమైన భోజనం వారు ఎప్పుడూ ఎక్కడా చేయలేదు.

కాలం మారిపోయింది. స్వామీజీ ప్రపంచ విజేత అయిన స్వామి వివేకానందుడైనారు. వారు మరల ఖేత్రి వచ్చినప్పుడు పెద్ద ఎత్తున స్వాగత సన్నాహాలు జరిగాయి. మహారాజు స్వయంగా వారిని సేవించారు. అపార జన సమూహం వచ్చింది. స్వామీజీ ముందుకుసాగారు. గుంపులో నుండి ఒక శబ్దం వినిపించింది.

- 'అరే స్వామీజీ!' స్వామీజీ దృష్టి అటు మళ్ళింది. ఆ పిలిచిన వ్యక్తి ఆనాటి అస్పృశ్య భక్తుడే. అతడే కష్ట సమయంలో స్వామీజీకి భోజనం పెట్టినవాడు. స్వామీజీ ప్రభుత్వ వాహనాన్ని ఆపించారు. దిగి వెళ్ళి అతనిని హృదయానికి హత్తుకున్నాడు. ఆ దివ్య సమాగమాన్ని చూచి మహారాజు విభ్రాంతి చెందారు. అక్కడ గుమికూడిన వేలాది జనులు భక్తుడు, భగవంతుడు - ఇరువురి నయనాల నుండి ప్రవహిస్తున్న స్నేహాశ్రుధారలను చూస్తున్నారు.

# మతం మారతావా, మరణిస్తావా!

బందాబైరాగి ఆనాడు పరిస్థితులు ఇచ్చిన పిలుపును గణించకుండా ఏకాంత సాధనలో నిమగ్నుడై ఉన్నాడు. ఆ రోజుల్లోనే గురుగోవింద సింహుడిని ఆయన కలుసుకోవడం జరిగింది. అన్యమతస్థులు మన సమాజంపై చేస్తున్న అత్యాచారాలు వివరిస్తూ గురుదేవుడు ఇలా చెప్పాడు - 'ఆత్మీయుడా! మన దేశం, ధర్మం, సంస్కృతి మంటగలిసిపోతున్నాయి. మనం పరతంత్ర జీవనాన్ని గడుపుతున్నాం. ఇట్టి సమయంలో భజనలు, పూజలు, జపధ్యానాదులు ఎందుకోసం?'

గురుగోవిందసింహుని తర్కశుద్ధమైన మాటలు విని బందాబైరాగి ఆయన అనుయాయి అయినాడు. గురుదేవుని వలెనే ఆయన కూడా దేశ స్వాతంత్ర్యం కోసం ఆజన్మాంతం పనిచేసేందుకు ప్రతిజ్ఞ చేశాడు. ఈ ఉద్దేశ్యంతోటే బందా జీవితమంతా ప్రయత్నశీలుడై ఉన్నాడు. ముస్లింలతో పోరాడుతూ పోరాడుతూ చివరకు ఆయన పట్టుబడ్డాడు. ఆయనను అడిగారు - 'మరణిస్తావా లేక మతం మారతావా?' బందా బైరాగి తన మతాన్ని వదలి పెట్టను అని ఖచ్చితంగా చెప్పేశాడు. ఆ తరువాత నిప్పుల్లో కాల్చిన ఎర్రటి ఇనుప చువ్వలతో బందా

శరీరంలోని ప్రతి మాంసపు కండను పైకి పెల్లగించారు. కాని బందా బైరాగి కించిత్ ఐనా చలించలేదు. 'అయ్యో' అని కూడా అనలేదు. దేశధర్మముల బలివేదికపైన నవ్వుతూ నవ్వుతూ తన ప్రాణాలను అర్పించాడు. బందా బైరాగి అమరుడైనాడు. అఖండ కీర్తిని సంపాదించాడు.

# ప్రాణాలిచ్చి విత్తనాలు నాటాడు

ఒకసారి విదర్భ ప్రాంతంలో విపరీతమైన కరువు ఏర్పడింది. ఒక గ్రామంలో ఎవరి దగ్గర ఏమీ మిగలలేదు. అదే గ్రామంలోని ఒక రైతు ఇంట్లోమాత్రం ఒక కొట్టం నిండా ధాన్యం ఉంది. అతడు దానితో అనేక మాసాల పర్యంతం తన కుటుంబాన్ని పోషించుకోవచ్చును. కాని అతడు ఆ ధాన్యాన్ని ఖర్చుపెట్టలేదు. వచ్చే ఏడాదికి విత్తనాలు నాటేందుకు దానిని సురక్షితంగా నిలువ ఉంచాడు. తాను కుటుంబ సమేతంగా మృత్యుదేవత ఒళ్ళో నిద్రించాడు. కావలసినంత ధాన్యం నిలువ ఉన్నప్పటికీ ఆ రైతుకుటుంబం ఎందుకు తిండిలేక మరణించిందో జనులకు అర్థంకాలేదు. అతని వీలునామా చూసిన తరువాత అక్కడి రైతులందరికీ అతని గొప్పతనం తెలిసింది. ఆనందంతో కృతజ్ఞతతో వారంతా కన్నీరు కార్చారు. ఆ వీలునామాలో ఇలా వ్రాసి ఉంది - 'నా వద్ద నిలువ వున్న ధాన్యం యావత్తు పొలాలలో పంటలువేసే సమయంలో గ్రామంలో విత్తనాల నిమిత్తమై అందరికీ పంచి పెట్టవలసింది' వారు ఇలాగే చేశారు. వర్షాలు కురిశాయి. నాలుగు వైపులా నవనవలాడుతూ పంటలు పండి పైకి వచ్చాయి. ఆ పంటలను చూస్తుంటే ఆ రైతు చనిపోలేదనీ, పచ్చని పంట పొలాల రూపంలో భూమిపైకి అవతరించాడనీ అనిపించింది.

# కష్టాలను అవకాశాలుగా

ఈ సంఘటన 80 ఏండ్లకు పూర్వం జరిగింది. లండన నగరంలోని ఒక పేటలో పిల్లలు ఆటలలో మునిగి వున్నారు. ఆ ఆటల మైకంలో ఒక పెద్ద పిల్లవాడికి ఏమనిపించిందో కాని, తన కంటె వయస్సులో చిన్న వాడయిన ఒక బాలుణ్ణి చేతుల్లోకి తీసుకొని పైకి విసిరాడు. వాడు క్రిందకిరాగానే తాను పట్టుకోగలనని అనుకున్నాడు. కాని అలా చేయలేకపోయాడు. తత్ఫలితంగా ఆ బాలుడు ధడేలుమని క్రిందకు వచ్చి పడ్డాడు. అతని కాలు విరిగిపోయింది.

ఇట్టి విషమపరిస్థితులే మనిషిని పరీక్షకు లోనుచేస్తుంటాయి. ఆ బాలునికి కూడా ఇది ఒక పరీక్ష అయింది. లేవలేకపవడం వల్ల అతను ఎప్పుడూ మంచం మీదనే పడి వుండవలసి వచ్చింది. సమయం గడపడం కొరకు అతను అధ్యయనం మొదలుపెట్టాడు. అతనికి మంచి మంచి పుస్తకాలు చదవాలనే ఆసక్తి ఏర్పడింది. చదువుతున్న కొద్దీ వాటిల్లో రుచి కలిగింది. సాహిత్యం పట్ల అభిరుచి పెరిగింది. 'నేను కూడా సాహిత్య సృష్టి ఎందుకుచేయకూడదు?' అని అతని మనస్సుకు అనిపించింది. ఈ అంతఃప్రేరణ కారణంగా అతను చేత కలం పట్టాడు. తన భావాలకు రూపకల్పన చేయసాగాడు. ఆ బాలుడే తరువాత కాలంలో ఆంగ్ల సాహిత్యంలో ప్రపంచప్రఖ్యాతిగాంచిన హెచ్.జి.వెల్స్.

# స్వావలంబన, పరిశ్రమ

స్వామి సత్యదేవ విద్యాభ్యాసం కోసం అమెరికా వెళ్ళినప్పుడు అకస్మాత్తుగా ఒక చెప్పులు కుట్టే వాని వద్దకు వెళ్ళవలసి వచ్చింది. తెగిపోయిన తన చెప్పులు అతని ఎదుట ఉంచి 'వీనిని తొందరగా మరమ్మత్తు చేసి పెట్టు' అన్నాడు. ఆ చెప్పులు కుట్టే వ్యక్తి తన పనిలో నిమగ్నమై ఉన్నాడు. అతడు సూది, దారం

స్వామీజీ ముందర పెట్టి ఇలా అన్నాడు - ' అయ్యా, చేతినిండా పని ఉంది. నేను మీ పని వెంటనే చేయలేను. మీరే స్వయంగా కుట్టుకోండి'

స్వామీజీ అమెరికా వచ్చి కొద్ది రోజులే అయింది. అందువల్ల ఆయనకు అక్కడి పద్ధతులు బాగా పరిచయం కాలేదు. ఆయన ఆ చెప్పులు కుట్టేవానిని కండ్లురిమి చూస్తూ, బెదరిస్తూ ఇలా అన్నారు - 'తమాషాగా ఉందాయేమి? నేనెంత చదువుకున్నానో తెలుసా? నన్ను చెప్పులు కుట్టమంటావా?' చెప్పులుకుట్టే వ్యక్తి స్వామీజీ అభిప్రాయం గ్రహించాడు. చిరునవ్వు నవ్వి ఇలా అన్నాడు 'స్వామీజీ, తమరు ఈ దేశానికి ఈ మధ్యనే వచ్చినట్లున్నారు. ఇక్కడి పద్ధతులు బహుశా మీకింకాతెలియక పోవచ్చును. చదువుకొన్నవారై ఉండి మీ చెప్పులు కూడా మీరు కుట్టుకోలేని స్థితిలో ఉన్నారంటే ఆశ్చర్యం వేస్తోంది' ఆ తరువాత ఆ వ్యక్తి చెప్పిన మాటలువిని స్వామీజీ నోట మాట రాక అలాగే నిల్చుండి పోయారు. అతడు చెప్పాడు - 'స్వామీజీ, మీ సమాచారం కోసం చెబుతున్నాను, నేనీ దేశంలోని షికాగో విశ్వవిద్యాలయంలో ఎమ్. ఏ విద్యార్థిని. నా తండ్రి దగ్గర డబ్బుకు లోటు ఏమీలేదు. కాని ఆడబ్బుతో నాకు పనిలేదు. మా దేశంలోని విద్యాలయాలలో మొట్టమొదట మాకాళ్ళమీద మేము నిలబడటం నేర్పుతారు. కాబట్టి ఖాళీగా ఉన్న సమయంలో నేనీపని చేస్తుంటాను'

చెప్పులు కుట్టేవాని మాటలు విని స్వామీజీకి కండ్లు తెరుచుకున్నాయి. మన భారతదేశం ఇంతటి పతనావస్థలో ఉన్న కారణం ఏమిటో ఆయనకప్పుడు అర్థం అయింది. ఈ దేశంలో స్వావలంబన లేదు. కష్టించి పనిచేసే మనస్తత్వం లేదు.

# జీవితమంతా దేశం కోసం

1857 సం.లో. స్వాతంత్ర్య సంగ్రామం పూర్తి కావస్తోంది. దీనికి ప్రధానసూత్రధారి పీష్వా నానాసాహెబ్. ఆయనను పట్టి ఇచ్చిన వారికి ఆంగ్లప్రభుత్వం ఏబదివేల రూపాయల నగదు బహుమతి ప్రకటించింది. రహస్యంగా ఎడతెగని ప్రయాణం చేస్తున్న నానాసాహెబ్ ఒకరోజున ఆకలిగొని ఉండటం చేత తనకు తెలిసిన దేశభక్తురాలయిన ఒక మహిళ ఇంటికి పోయి తలుపుతట్టాడు. గుర్తుపట్టి 'నానాసాహెబ్, మీరా!' అన్నది. ఆ మహిళ నోటి నుండి ఈ సంబోధన వెలువడిన వెంటనే నానాసాహెబ్ ఆమెను మౌనంగా ఉండవలసిందని సైగచేశాడు. మహిళ ఆదరపూర్వకంగా నానాసాహెబ్‌ను ఇంట్లోకి ఆహ్వానించింది. భోజనం పెట్టింది. ఉన్నట్లుండి వాకిట్లో చప్పుడయింది. తన భర్త వచ్చినట్లు ఆమె గ్రహించింది. భర్త ఒక పోలీసు ఉద్యోగి. ఇంట్లోకి రాగానే ఇన్‌స్పెక్టరు చెప్పటం మొదలుపెట్టాడు. 'ఇవాళ ఇక్కడికి నానాసాహెబ్ వచ్చినట్లు సూచన వచ్చింది - నానాజీని అరెస్టు చేస్తే ఏబదివేల రూపాయల బహుమతి ప్రకటించారు తెలుసునా? ఈ బహుమతి మనకే లభిస్తే జీవితమంతా ప్రశాంతంగా గడపవచ్చు' ఆ గృహిణి కంపించిపోయింది. ఆవేశంతో ఆమె ఇలా అన్నది 'ఇది దేశద్రోహం . ఒకవేళ దేశభక్తుడిని పట్టి ఇచ్చి డబ్బు సంపాదిస్తే ఆ డబ్బు కళంకితమైనదవుతుంది. అట్టి సంపద మనకు వద్దు' వారిరువురు ఇలా వాదించుకోసాగారు. భర్త అనేక కారణాలు చెపుతున్నాడు. నానాసాహెబ్ ఇదంతా వింటున్నాడు. అకస్మాత్తుగా తాను దాగివున్న స్థలంలో నుండి ఇవతలకు వచ్చి ఇలా అన్నాడు - 'ఇడుగో ఇక్కడే ఉన్నాడు మీ నానాసాహెబ్. నన్ను ఆంగ్లేయులకు అప్పగించండి. నా

కారణంగా మీకుటుంబంలో కలతలు రావటం నాకిష్టంలేదు' తన ఇంట్లోనే నానాసాహెబ్ దాగి ఉండటం చూసిన పోలీసు ఇనస్పెక్టరు ఉబ్బితబ్బిబ్బై పోయాడు. అతని చేయి వెంటనే పిస్తోలు మీదకి పోయింది.

'చేతులు పైకెత్తు', ఇన్స్పెక్టరు అన్నాడు. గృహిణి గర్జించింది, 'కబడ్దార్. నానాసాహెబ్ పైకి పిస్తోలు పేల్చే వీలులేదు. ఆయన మనకు అతిథి. గౌరవింపదగిన వాడు' ఇనస్పెక్టరు ఒక్కదెబ్బతో తన భార్యను ప్రక్కకు నెట్టివేద్దామనుకున్నాడు. తటాలున పిస్తోలు క్రిందపడింది. గృహిణి పిస్తోలును చేతిలోకి తీసికొన్నది. ఇన్స్పెక్టరు నానాసాహెబ్ వైపుముందుకు పోబోతున్నాడు. అంతలోనే ఆ వీరనారీమణి పిస్తోలు పెట్టి తన ఛాతీలో పేల్చుకుంది. ఆమె ఆఖరి వాక్యాలు ఇవి - 'మీకు 50 వేలరూపాయలు బహుమతి కావాలి కదా. కాని ఆపాపపు కూటిలో నేను పాలుపంచుకోను' 'అయ్యయ్యో, సోదరీ, ఏమిటి ఇలా చేశావు?' అంటూ నానాసాహెబ్ పరుగెత్తుకొని వచ్చి ఆమెను పట్టుకొన్నాడు. ఆమె రక్తంతో తిలకం దిద్దుకున్నాడు.

'నీ కర్తవ్యాన్ని నీవు నిర్వహించు ఇన్స్పెక్టర్', నానాసాహెబ్ గంభీర స్వరంతో చెప్పాడు, 'నానా, నాకు నా కర్తవ్యం బోధపడింది. నా జీవితం యావత్తూ ఇప్పుడు దేశం కోసం సమర్పిస్తాను. మీరు ఇక్కడి నుండి వెంటనే పారిపోండి. కర్మక్షేత్రం మీ కోసం ఎదురు చూస్తోంది'.

# యుమనామ్ వోయర్ సింహ

**18** జూన్ **1980** నాడు అతడు నేత్ర వైద్యుడయిన తన తండ్రి డా. వై.వి. సింహ, తన తల్లి, నలుగురు వ్యక్తులతో కలిసి జీరీబామ్ ఆసుపత్రి నుండి ఒక బస్సులో కూర్చుని తిరిగి వస్తున్నారు. త్రోవలో బస్సు బ్రేకులు పనిచేయటం మానివేశాయి. డ్రయివర్ బస్సును జాగ్రత్తగా సంబాళించుకుందామని ప్రయత్నించాడు. కాని లాభంలేకపోయింది. బస్సు ఒక లోతైనా గోతిలో

పడిపోయింది. వోయర్ సింహాకు స్పృహ వచ్చింది. అతను వెంటనే బస్సులో ఉన్న ఫస్టు ఎయిడ్ బాక్సును బయటికి తీశాడు. దాన్ని తెరచి గాయపడ్డవారందరికీ ప్రథమ చికిత్స చేసి గాయాలకు కట్టుకట్టసాగాడు. ఇంతలో సరిహద్దు రక్షణ దళం అక్కడకు వచ్చింది. రక్షక దళ జవానులు (తాళ్ళ)సాయంతో ప్రయాణీకులను పైకిలాగారు. అప్పటికింకా డా.వై.వి.సింహ స్పృహలేకుండానే ఉన్నాడు. ఆయనను ఆసుపత్రికి తరలించారు. చికిత్స అనంతరం ఆయనకు స్పృహ వచ్చింది. యుమనామ్‌వోయర్ సింహ సమయానికి ప్రాథమిక చికిత్స చేయటం కారణంగా ఆరోజున చాలామంది ప్రాణాలు కోల్పోకుండా బ్రతికి బయటపడ్డారు.

22 జనవరి 1982 నాడు జాతీయ పురస్కృతులను స్వీకరించిన వీరబాలురతో యుమనామ్ వోయర్ సింహ ఒకడు. ఇతడు మణిపూర్‌కు చెందిన బాలుడు. అప్పటికి అతని వయస్సు కేవలం 9 సంవత్సరాలు. ఆనాటి బహుమతి ప్రధానోత్సవంలో అందరికంటె చిన్నవాడు ఇతడే. ఇంత చిన్న వయస్సులో సైతం అతడు ధైర్యాన్ని కోల్పోలేదు. తనకు చేతనైనంత మేరకు సహాయంచేశాడు.

# వీర బాలిక సావిత్రీదేవి

3 ఏప్రియల్ 1979 నాడు జరిగిన సంఘటన. రాత్రి సమయం. ఆవరణలో కుటుంబ సభ్యులందరు నిద్రిస్తున్నారు. నలుగురు దొంగలు ఆ ఆవరణలోకి ప్రవేశించారు. బాలిక ఐన సావిత్రి కళ్ళు తెరచి చూచింది. ఆమె దొంగలను గుర్తించింది. వారు ప్రక్కగ్రామానికి చెందినవారే .

సావిత్రి పెద్దగా అరవసాగింది. దొంగల్లో ఒకడు తుపాకీ ప్రేల్చాడు. అది బాలిక తండ్రి కన్నాలాల్‌కు తగిలింది. ఆయన అక్కడికక్కడే కుప్పకూలిపోయినాడు.

15 ఏండ్లున్న సావిత్రి అత్యంత సాహసంతో ఒక దొంగ మీదకు దూకింది.

అతణ్ణి గట్టిగా కదలకుండా పట్టుకుంది. దొంగలు ఆమెను చంపేస్తామని బెదిరించారు. గాలిలో తుపాకిలు ప్రేల్చి ఆమెను భయపెట్టచూచారు. కాని ఆమె జంక లేదు. దొంగను విడిచిపెట్టలేదు. ఈ గందరగోళం, తుపాకీ ప్రేలుళ్ళూ విని సహాయం చేసేందుకు ఎవరూ ముందుకు రాలేదు.

చివరకు ఒక దొంగ ఆమెను తుపాకీతో కాల్చాడు. ఆ గుండు సావిత్రి పట్టుకున్న దొంగకు కూడా తగిలింది. ఆ ఇరువురు మరణించారు. ఈ వీర బాలికకు మరణానంతరం జాతీయ పురస్కృతి ఇచ్చి గౌరవించారు.

# భక్త పరవశుడు భగవంతుడు

దైవ దర్శనం కోసం దేవాలయాలలో జనుల త్రొక్కిడి ఉండటం మామూలే. పండరీపురం దేవాలయంలో భక్తులు విపరీతంగా వస్తున్నారు. ఉదయం అక్కడకు వెళ్ళిన వ్యక్తి ఇంటికి వచ్చేటప్పటికి సాయంత్రం అవుతున్నది. ఒకసారి లక్ష్మీదేవి భగవానుణ్ణి ప్రశ్నించింది. 'ఇంతమంది శ్రద్ధాళువులు తమ దర్శనార్థమై వస్తున్నారు. మీరు ఎందుచేతనో ప్రసన్నంగా కనిపించటంలేదు' ఆ జగత్ ప్రభువు ఇలా చెప్పాడు - 'ఈ గుంపులో అంతా నటన,కపటం, నామనస్సు తుకారాంను చూడాలని తహతహలాడుతోంది. అతడు నాకు కనిపించటంలేదు'

తుకారాం అస్వస్థతతో ఉన్నాడు. ఈ స్థితిలో ఆయన ఆలోచన ఇలా ఉంది 'ఆ విఠల దేవుడు స్వయంగా వస్తే ఎంత బాగుండును. నేను ఇంట్లోనే వారి దర్శనం చేసుకొని పునీతుడనవుతాను'

ప్రేమ అనేది అన్యోన్యమైన విషయం. అది పరస్పరానుకూలమైనదిగా ఉంటుంది. ఇక్కడ విఠల దేవుడు లక్ష్మితో అన్నాడు 'తుకారాం జబ్బుతో ఉన్నాడు. అతను ఆలయానికి వచ్చేస్థితిలో లేడు. మనమే అక్కడికి వెళ్ళి అతనిని ఎందుకు కలుసుకోకూడదు?'

భక్త గణము లక్షలాదిగా పండరీపురం ఆలయంలో విఠల దేవుని దర్శనార్థమై వేచి ఉన్నారు. అక్కడ ఆ దేవుడు తుకారాం ఇంటికి వెళ్ళాడు.

# నగలుకాదు - భక్తి కావాలి

ఒకనాడు కాశీనగరంలో త్రోవన వెళుతుండగా భక్త కబీరుకు దాహం వేసింది. ఆయన ఒక బావి దగ్గరకు వెళ్ళాడు. ఇద్దరు మహిళలు నీళ్లు తోడుకుంటున్నారు. కబీరు వాళ్ళ మాటలు వింటున్నాడు. అందులో ఒకామె అంటున్నది - 'అక్కా! గతజన్మలో ఏ పుణ్యమో చేసుకున్నాను. యోగ్యుడైన భర్త లభించాడు. ఇది నిజంగా నా అదృష్టం! నేను ఏది కోరినా నా భర్త దానిని వెంటనే తీరుస్తాడు. నేను ఒక ముక్కుపుడక తెమ్మని అడిగాను. అడిగిందే తడవుగా ఎంతో ఖరీదు పెట్టి తెచ్చారు. నాకు ప్రేమగా ఇచ్చారు'

ఇలా వర్ణిస్తుంటే విని పకాపకా నవ్వసాగాడు. ఆ ఇరువురు మహిళలు త్రుళ్ళి పడ్డారు. ఆయనను చూసి నమస్కరించారు. నవ్విన కారణమేమిటి అని ప్రశ్నించారు. దీనిపై కబీరు ఒక పద్యం చెప్పాడు. దానిభావం ఇది. 'నీ ప్రియుడు నీకు ముక్కు పుడక ఇచ్చినందుకు అతనిని మాటిమాటికి స్మరిస్తున్నావు. కాని నీకు ముక్కునిచ్చిన ఆ భగవంతుణ్ణే మాత్రం మర్చిపోయావు'

'నథనీ దీ జిస్ యార్‌నే
సుమిరతి బారంబార్!
నాక్ దియా కర్తార్ నే
ఉస్కో దియా బిసార్'

ఆ భక్తుడు ఇంకా ఇలా వివరించాడు - 'అమ్మా! సర్వశక్తిమంతుడైన ఆ పరమేశ్వరుడు నీకు ఈ అందమైన ముక్కు ప్రసాదించి ఉండకపోతే ఇంత విలువైన ముక్కు పుటకను ఎలాధరిస్తావు? ముక్కు లేకుండా ధరిస్తే ఎలా ఉంటుంది? నీవు భగవంతుణ్ణే మాటి మాటికి స్మరించాలి. ఆయన

సృష్టిముందు ఈ ఆభరణాలు ఎంత? నగలుకాదు, భక్తి భావాన్ని అలవరచుకో. జీవితానికి అందులోనే సుఖం ఉంది'

కబీరు మాటలు విని ఆ మహిళ భక్తి భావంతో అక్కడ నుండి వెళ్ళిపోయింది.

# శ్రద్ధ - పట్టుదల

ఏ రంగంలో విజయం సాధించాలన్నా పట్టుదలతో మనస్సును కేంద్రీకరించి ప్రయత్నం చేయటం ఎంతో అవసరం. ప్రతిపని, అది ఎంత చిన్నదైనా కావచ్చు, శ్రద్ధతో, నిజాయితీతో, దృఢనిశ్చయంతో చేస్తే ఆ వ్యక్తి గొప్పవాడౌతాడు. తన రంగంలో తప్పక విజయం సాధిస్తాడు.

థామస్ ఎడిసన్ గొప్ప విజ్ఞాన శాస్త్రవేత్త. బాల్యం నుండి అతను విజ్ఞానశాస్త్రంలో ప్రావీణ్యం సంపాదించాలని నిశ్చయం చేసుకున్నాడు. ఆ రంగంలో ఏదైనా ఘనకార్యం సాధించాలని అతని సంకల్పం. ఆర్థికస్థితి బాగుండేదికాదు. తల్లి తన కుమారుణ్ణి చదివించాలనుకుంది. అతనిని ఎవరైనా విజ్ఞానశాస్త్రవేత్త ఇంట్లో పని మనిషిగా పెట్టాలనుకుంది. ఆమె ఇందుకోసం చాలా మంది శాస్త్రవేత్తలను సమీపించింది. ఎవరూ ఆమెకు సహాయపడలేదు.

చివరకు ఒక శాస్త్రవేత్త ఎడిసన్‌ను పిలిపించాడు. ఎడిసన్‌కు విజ్ఞానశాస్త్రంలో ఉన్న అభిరుచినీ అతని ప్రతిభనూ ఆ శాస్త్రవేత్త పరీక్షించాలనుకొన్నాడు. పరిచయ వాక్యాలు ఐన తరువాత ఆ శాస్త్రవేత్త ఎడిసన్ చేతికి ఒక చీపురు ఇచ్చాడు. 'ఈ గదంతా శుభ్రం చెయ్యి' అని చెప్పాడు. ఎడిసన్ ఏమాత్రమూ సంకోచంలేకుండా శ్రద్ధగా ఆ గదిని ఊడ్చాడు. తివాచీలు,

గోడలు, అక్కడి సాధనాలు, అన్నింటిని కూడా చక్కగా శుభ్రపరిచాడు. అంతేకాక అక్కడ ఉన్న వస్తువు లన్నీ జాగ్రత్తగా సర్ది అందంగా అమర్చి పెట్టాడు. అతనికున్న ప్రతిభ యావత్తు ఈ ఒక్క చిన్న పనిద్వారా తెలిసింది. ఎడిసన్ పరీక్షలో ఉత్తీర్ణుడైనాడు. ఆ శాస్త్రవేత్త అతనిని సంతోషంగా తన ఇంట్లో పనికి పెట్టుకున్నాడు. అధ్యయనం, పరిశ్రమ, ఏకాగ్రత, పట్టుదల వీని కారణంగా ఎడిసన్ తరువాత కాలంలో విశ్వవిద్యాలయంలో ఒక శాస్త్రవేత్తగా కీర్తికెక్కాడు. అతడు గ్రామ్‌ఫోన్ కనుక్కున్నాడు. అతని కీర్తి నలుదిశల వ్యాపించింది. పట్టుదల వల్ల ఇలాంటి ఫలితం లభించింది.

# జననీ - జన్మభూమి

ఉప్పుసత్యాగ్రహం అప్పుడే మొదలైంది. పెద్ద సంఖ్యలో జనులు జైళ్ళకు వెళుతున్నారు. పోలీసులు సత్యాగ్రహులను నానావిధాలుగా హింసిస్తున్నారు. బ్రిటిష్ ప్రభుత్వం తమ దమనకాండ తీవ్రతరం చేసింది. దానివల్ల కార్యకర్తలలో ఉత్సాహం నశిస్తుందని ఆశించింది కాని అలా చేయలేకపోయింది.

ఆరోజుల్లో కొందరు విద్వాంసులు రవీంద్రనాథ్‌ఠాకూర్ ను కలుసుకునేందుకు వెళ్ళారు. కాసేపు విషయాలు మాట్లాడుకున్న పిమ్మట సంభాషణ ఆకాలపు రాజకీయ పరిస్థితులవైపు మళ్ళింది. వచ్చిన విద్వాంసుల అభిప్రాయం ఇలా ఉంది - 'దేశభక్తి అనేది సంకుచితమైన భావం. భూమి జడవస్తువు. ఇదంతా శూన్యం. ఇట్టి భూమి కోసం సంఘర్షణకు దిగటంలో ఔచిత్యం లేదు. ఉప్పు సత్యాగ్రహం అనవసరం'

వారు అలా చెప్పుకొని పోతున్నారు. విశ్వకవి మౌనంగా ఉన్నారు. అకస్మాత్‌గా వారు మౌనాన్ని వీడారు. మాట్లాడేవారిలో నిఖిల్‌బాబు ముఖ్యుడు.

ఆయనను ఉద్దేశించి ఠాకూర్ అన్నారు - 'మీ అమ్మగారు జీవించి ఉన్నారా?' 'ఆ, భగవత్ కృపవల్ల. ఆ విషయంలో నాకు భగవంతుడు ఆశీస్సు లున్నాయి' 'అయితే మీరు ఒక పని చెయ్యండి. వెళ్లి మీ అమ్మగారి తల నరకి ఇక్కడికి తీసుకురండి'. రవీంద్రబాబు చాలా సాధారణంగా, నిస్సంకోచంగా ఈ మాటలు చెప్పారు. తల్లి శిరస్సు త్రెగకోసే మాటల విని నిఖిల్ బాబు ముఖంలో రంగులు మారిపోయాయి. నిర్ఘాంతపోయి, ఆయన ఇలా అడిగారు - 'గురుదేవ్! ఏమిటి మీరు చెప్పేది?' 'నేను సరిగానే చెప్పాను?' రవీంద్రనాథ్‌ఠాకూర్ ధృఢస్వరంతో చెప్పారు. నిఖిల్ బాబుకు ఇప్పుడు కోపం వచ్చేసింది. ఆవేశంలో ఇలా చెప్పసాగారు- 'నా తల్లి శిరస్సును కోసితెచ్చే అంతటి నీచుడనిగా నన్ను మీరు భావించారా? తల నరకటం మాట అటుంచి ఎవరైనా నా తల్లిపై చేయిచేసుకునేందుకు ప్రయత్నించినాసరే నేనతని తల తీస్తాను. తన తల్లిని హత్య చేసే వ్యక్తిని వదలి పెడ్తాడా? ఎవరైనా? తల్లి జన్మనిచ్చింది, పెంచింది, పోషించింది, పెద్ద చేసింది. ఆమెకు అపకారం జరిగితే మనం చూస్తూ ఊరుకోగలమా?'

గురుదేవుడు చిరునవ్వు నవ్వి ఇలా వివరించాడు - 'మీరు మీ తల్లి పట్ల భక్తి భావంతో ఉన్నారు. అలాగే ఈ సత్యాగ్రహ ఉద్యమకారులు కూడా తమ తల్లి పట్ల శ్రద్ధాభక్తులు కలిగి ఉన్నారు. అయితే ఒకటి గుర్తించండి. భారత్ మన అందరికి తల్లి. ఈమె ప్రసాదించిన ఆహారంతో నీటితో మన శరీరం పోషింపబడింది. ఈమె వాయువును పీల్చడం వల్లనే మన శ్వాసకోశాలు పనిచేస్తున్నాయి. ఈమె మన అందరి తల్లులకు కూడా తల్లి. తల్లి దాస్య శృంఖలాలలో మ్రగ్గుతూ వుంటే మనం సహించగలమంటారా?'

విషయం స్పష్టమైంది. నిఖిల బాబు ఆయన సహచరులు మాతృభూమి

ప్రాశస్త్యాన్ని అర్థంచేసుకున్నారు. వారు శ్రద్ధాభక్తులతో గురుదేవుని చరణాలకు ప్రణమిల్లారు.

# అవంతికా బాయి వీరగాథ

మధ్యప్రదేశ్‌లో మాండలా జిల్లాలో రామగఢ్ ఒక పెద్దగ్రామం. స్వాతంత్ర్య పోరాట సమయంలో, రామగఢ్ ఒక సంస్థానం. దానికి చిట్టచివరి పరిపాలకుడు రాజా లక్ష్మణ సింహ. ఆయన 1850 లో మరణించారు. ఆయన పుత్రుడు విక్రమజిత్ సింహాసనం మీద కూర్చున్నాడు. మానసిక వ్యాధి కారణంగా ఆయనకూడా ఎంతోకాలం పరిపాలించలేక పోయాడు.

విస్తరణ వాదులైన ఆంగ్లేయులు చిన్నచిన్న రాజ్యాలను కాజేద్దామనే దృష్టితో ఉండేవారు. వారు అవకాశం కొరకు ఎదురుచూస్తుండేవారు. ఆంగ్లేయ అధికారులు రాజకుటుంబాలకు పింఛను ఇచ్చారు. అక్కడ ఒక తాసీల్దార్‌ని నియమించారు. రామగఢ్‌కు చెందిన అవంతికాబాయి దీనిని వ్యతిరేకించింది.

1857లో జరిగిన పోరాటం సందర్భంగా ఆమె కూడా ఆంగ్లేయులకు వ్యతిరేకంగా విప్లవపతాకాన్ని ఎగురవేసింది. తాసీల్దారును పని నుండి తొలగించి రాజ్య పరిపాలనను హస్తగతం చేసుకుంది. జబల్‌పూర్ కమీషనర్‌కు ఈ విషయం తెలిసింది. ఆయన ఆమెకు ఒక లేఖ వ్రాశాడు. ఆమెను మండల డిప్యూటీ కలెక్టర్‌ను కలుసుకోవలసిందిగా ఆదేశించాడు. రాణి ఈ ఆదేశాన్ని తిరస్కరించింది. ఆమెలొంగలేదు. ధైర్యంగా ఎదురునిలిచింది. యుద్ధానికి ఏర్పాట్లు ప్రారంభమైనాయి. సహాయంకోసం సమీపస్థులైన, రాజులను, జమిందారులను కూడా ఆమె ఆహ్వానించింది.

అటుపైన 1 ఏప్రియల్ 1857న బ్రిటిష్ సైన్యం రామఘడ్ వైపు దూకింది. రాణిని ప్రలోభపెట్టారు, బెదిరించారు, కానీ ఆ వీర నారీమణి దేనికీ వశం కాలేదు. సైన్యానికి తానే నాయకత్వం వహించింది. ధన ప్రాణాలకు హాని ఏర్పడినప్పటికీ రాణి తన సైనికుల్ని తీసుకొని శౌర్య సాహసాలతో విజృంభించింది. యుద్ధం చేసింది. చివరకు మిగిలివున్న సైన్యంతో అడవిలోకి వెళ్ళి దాక్కుంది. అక్కడ నుండే బ్రిటిష్ స్థావరాలపై దాడిచేయ నారంభించింది.

రీవా రాజు సహాయం చేస్తానని మాట ఇచ్చాడు. కాని అతడు మాట నిలబెట్టుకోలేదు. సహాయం లభించనందున రాణి పరిస్థితి బలహీనమైపోయింది. ఆమె ఆంగ్లేయులకు బందీగా చిక్కదలచుకోలేదు. అందువల్ల ఒక సర్దారు వద్ద నుండి ఖడ్గాన్ని తీసుకొని తనకు తాను ఆత్మార్పణం కావించుకున్నది.

దాస్య శృంఖలాలనుండి భారతదేశాన్ని విముక్తి చేసేందుకు పురుషులతో పాటుగా భుజం భుజం కలిపి బలిదాన మొసగిన నారీశిరోమణి అవంతికాబాయి. ఆమె వీరగాథ నిత్యస్మరణీయం.

# బకాసుర వధ

లక్క ఇంటి నుండి తప్పించుకొని పంచపాండవులు బయటపడ్డారు. ఏకచక్రపురంలో ఒక బ్రాహ్మణుని ఇంట్లో వారు ఉండసాగారు. తల్లి కుంతీదేవికూడా వారితోపాటు ఉంది. ఆ నగరంలో బకాసురుడు అనే పేరుగల దుష్టుడు తన అనుచరులతో నివసిస్తూ ఉండేవాడు. నగరంలో జనులందరికీ వాడంటే భయంగా వుండేది. నగర వాసులందరికీ వాడు ఒక షరతు విధించాడు. నగరం నుండి ప్రతిరోజు ఒక పురుషుడు భోజనం తీసుకొని అతని వద్దకు

పోవాలి. బకాసురుడు వాణ్ణి తినేస్తాడు. వాడిచ్చిన ఈ ఆదేశాన్ని నగరవాసులు పాటిస్తూ ఉండేవారు. ఇప్పుడు ఆ బ్రాహ్మణుని ఏకైక పుత్రుని వంతు వచ్చింది. ఏడుపులు పెడబొబ్బలు వినిపించాయి. కుంతి బ్రాహ్మణస్త్రీని ఓదార్చింది - 'సోదరీ! భయపడవద్దు. నాకు ఐదుగురు కుమారులు ఉన్నారు. నీ కుమారునికి బదులుగా నేను మా భీముణ్ణి పంపిస్తాను' అతిథులలో ఒకణ్ణి బకాసురుని వద్దకు పంపటం బ్రాహ్మణునికి ఇష్టంలేదు. అతడు సంకోచిస్తున్నాడు. కుంతి అతనికి నచ్చజెప్పింది. భీముడు ఆ రాక్షసుణ్ణి వధించగల సమర్థుడని నమ్మబలికింది. అప్పుడు ఆ బ్రాహ్మణుడు అంగీకరించాడు. బండినిండా వండిన భోజనం పెట్టుకొని భీముడు అక్కడికి వెళ్ళాడు. బకాసురుడు ఎదురుచూస్తున్నాడు. అక్కడికి వెళ్ళగానే భీమసేనుడు బకాసురుని కొరకు తెచ్చిన భోజనసామాగ్రి యావత్తు తానే తిననారంభించాడు. బకాసురుడు ఇదంతా చూచాడు. ఒక స్థూలకాయుడైన వ్యక్తి తనకని తెచ్చిన భోజనం తానే తింటున్నాడు. వాడు క్రోధంతో గర్జించాడు. భీముడు ఆగలేదు. తింటూనేవున్నాడు. బకాసురుడు సహించలేకపోయినాడు. బండిమీదకి ఎక్కి భీమునిపైకి లంఘించాడు. అప్పుడు భీముడు బకాసురుణ్ణి ఒక్క గుద్దు గుద్దాడు. వాడు ఎగిరి కిందపడ్డాడు. భీముడు తింటూనే చెప్పాడు - 'మొదట నన్ను కడుపునిండా భోజనం చేయనీ. అప్పుడు వచ్చి నీకు బాగా బుద్ధి చెపుతాను' భోజనంపూర్తి చేసుకొని భీముడు పిడి గుద్దులతో కొట్టికొట్టి బకాసురుని సంహరించాడు.

భీముడు బకాసుర శవాన్ని నగరముఖ ద్వారానికి వ్రేలాడదీశాడు. బకాసురుని అనుయాయుల దగ్గర మాట తీసుకున్నాడు. కష్టపడి పనిచేస్తామనీ, బలహీనుల నెవ్వరినీ బాధించమనీ వారు శపథం చేశారు. ప్రజలు సంతోషించారు. ఆనాటినుండి వారు నిశ్చింతగా హాయిగా ఉన్నారు.

# త్యాగమయ జీవనం

సంస్కృతభాషలో మాఘుడు మహాకవి. ఆయన ఇంటివద్దనే ఉండి కావ్యాలు రచిస్తుండేవాడు. ఒకనాడు ఆయన తన కావ్యానికి తుది మెరుగులు దిద్దుతున్నాడు. అదే సమయంలో దరిద్రంతో బాధపడుతున్న ఒక బ్రాహ్మణుడు ఆయన దగ్గరకు వచ్చాడు. తన కుమార్తె వివాహానికి ఆర్థిక సహాయాన్ని అర్థించాడు. ఈ కవివరేణ్యుడు తానే ఆర్థికంగా చితికిపోయి ఉన్నాడు. కష్టంమీద కాలం గడుపుతున్నాడు. అందువల్ల సహాయం చేయటం ఎలా అని ఆలోచనలో పడిపోయాడు.

ఆయన చుట్టూ పారజూచాడు, భార్య చేతులకు బంగారు గాజులున్నాయి. ఆయన దృష్టి వాటిపై పడింది. ఆయన తన భార్యకు విషయాన్ని వివరించి ఒక గాజు తీసి ఇయ్యమని చెప్పాడు. ఆయన ఒక గాజు అడిగితే ఆమె రెండుచేతుల నుండి గాజులు తీసి ఇచ్చింది. ఆ బ్రాహ్మణుని అవసరం పూర్తిగా తీరాలనే ఉద్దేశ్యంతో ఇలా చేసింది. ఆమె భర్తకి ఇలా చెప్పింది - 'నాథా! ఈ బ్రాహ్మణుని కార్యం ఒక గాజుతో గట్టెక్కదు. ఈ రెండుగాజులు వీరికి ఇవ్వండి' గాజులు తీసుకొని కృతజ్ఞతలు చెప్పి బ్రాహ్మణుడు వెళ్ళిపోయాడు. ఆ ఇరువురిది త్యాగమయ జీవనం - ఆధ్యాత్మిక జీవనం!

# భగవంతుని బిడ్డ

వినోబా తల్లి వద్ద పొరుగింటి స్త్రీ తన పిల్లవాణ్ణి వదలి కొద్ది రోజులపాటు తీర్థయాత్రలకై వెళ్ళింది. వినోబా, పొరిగింటి పిల్లవాడు ఇరువురు స్నేహ భావనతో మెలుగుతూ ఒకే ఇంట్లో ఉండేవారు. తల్లి ప్రవర్తనలో కొంత తేడా వచ్చింది. వినోబా ఇది కనిపెట్టాడు. పొరిగింటి పిల్లవానికి ఆమె నేయిరాచి రొట్టె

ఇచ్చేది. వినోబాకు ఎండురొట్టె ఇచ్చేది. ఈ భేద దృష్టికి కారణం ఏమిటని వినోబా తల్లినడిగాడు. తల్లి వాత్సల్యంతో చెప్పింది - 'నాయనా! నీవు నా బిడ్డవు. వాడు భగవంతుని బిడ్డ. అతిథిని భగవంతుడు అంటారు కదా! భగవంతుని బిడ్డకు, నా బిడ్డకు నడుమ తేడా వుండాలి అవునా!'

తల్లి విశాల హృదయాన్ని చూచి వినోబా గద్గద కంఠుడైనాడు. దీని తర్వాత మళ్ళీ ఆయన ఎప్పుడూ ఇలాంటి ఫిర్యాదు చేయలేదు. తరవాత కాలంలో ఇది వినోబాజీ జీవితం మీద గట్టి ముద్రవేసింది.

# కృతజ్ఞత

భారతేందు హరిశ్చంద్రకు అంతులేని ఔదార్యం ఉండేది. ధనవంతుడై ఉండి కూడా తన దాతృత్వం కారణంగా ఆయన బీదవాడై పోయినాడు. కొన్నాళ్ళు ఆయన ఏకాదశీ వ్రతమే చేయవలసి వచ్చింది. చివరికి తనకు వచ్చిన జాబులకు సమాధానం వ్రాసేందుకు కూడా ఆయన వద్ద డబ్బులు లేకుండా పోయాయి.

ఆయనకు జాబులు వస్తూనే ఉండేవి. ఆయన వాటికి జవాబులు వ్రాసి కవర్లల్లో పెట్టి అతికించి బల్లమీద పెట్టేవారు. వానికి అతికించటానికి స్టాంపులు కావాలి. కాని డబ్బు ఎక్కడిది? కొన్నాళ్ళకు ఇలాంటి ఉత్తరాలు ఒక గుట్టగా ఐనాయి. శ్రీ భారతేందు మిత్రులలో ఒకరికి ఇది తెలిసింది. ఆయన 5 రూపాయలు పెట్టి స్టాంపులు కొని అతికించి ఆ వుత్తరాలన్నీ పోస్టులో వేశారు. సమయం గడిచిన మీదట శ్రీ భారతేంద్రుని ఆర్థిక పరిస్థితి మరల కొంచెం మెరుగుపడింది. ఆయన మిత్రుడు వచ్చి అప్పుడప్పుడు కలుసుకునే వాడు. ఆయన వచ్చిన ప్రతిసారి శ్రీ భారతేందు బలవుంతంగా వారి జేబులో 5 రూ.లు

పెట్టేవారు. 'మీ ఐదురూపాయల ఋణం నా పైన ఉంది. నేను వెంటనే ఋణవిముక్తుడిని కావాలి' అని చెప్పేవారు. ఆ మిత్రుడు వాటిని తీసుకునే వాడుకాదు. చాలా రోజులదాకా ఈ క్రమంసాగింది. చివరికి మిత్రుడు వారితో అన్నాడు - 'నేను ఇక మీ ఇంటికి రావటం మానివేస్తాను' ఇది విని శ్రీభారతేందు కన్నులలో నీరు తిరిగింది. ఆయన అన్నారు - 'మిత్రమా నీవు చాలా కష్టసమయంలో నాకు అయిదురూపాయలు ఇచ్చావు. నేను జీవితాంతమూ ప్రతిరోజు అయిదు రూపాయలు చొప్పున ఇచ్చినప్పటికి నీ ఋణం తీర్చుకోలేను' శ్రీభారతేందుకున్న కృతజ్ఞతా భావం అంతటిది.

# సోదరీ , మేము భారతీయులం

లండన్‌లో ఒక న్యాయస్థానంలోని బోనులో ఉద్దాంసింగ్ నిల్చుని ఉన్నాడు. అతడు ప్రఖ్యాత విప్లవవీరుడు. అతను ఓ.యన్. డయ్యర్‌ను రివాల్వర్‌తో కాల్చి చంపాడు. జలియన్‌వాలాబాగ్ హత్యాకాండకు ప్రతీకారంగా అతడీ పనిచేశాడు. న్యాయస్థానంలో న్యాయమూర్తి ఆ యువ విప్లవవీరుని ప్రశ్నించబోతున్నారు. అకస్మాత్తుగా ఒక ఆంగ్లేయ మహిళ న్యాయస్థానంలోకి వచ్చింది. ఉద్దాంసింగ్‌ను కొన్ని ప్రశ్నలు అడిగేందుకు అనుమతి కోరింది. న్యాయమూర్తి అనుమతించాడు. ఆ మహిళ ఇలా అడిగింది - 'నీ రివాల్వర్‌లో మూడు గుండ్లు మిగిలివున్నాయి కదా! నేను కూడా ఒ.యన్. డయ్యర్ ప్రక్కనే ఉన్నాను. నన్నెందుకు గుండుతో పేల్చి చంపలేదు? నన్ను చంపి ఉన్నట్లయితే నీవు సులభంగా తప్పించుకుని పోయి వుండేవాడవు?' వీరుడైన ఉద్దాంసింగ్ ఆ ఆంగ్లయువతిని గుర్తుపట్టాడు. ఆ యువతి కారణంగానే అతడు బంధింపబడ్డాడు. ఆమెను చూసి ఉద్దాంసింగ్ వినయ సౌజన్య భావంతో ఇలా

చెప్పాడు - 'సోదరీ! మేము భారతీయులము. నారీమణులపై చేయి చేసుకోవటం మా సంస్కృతికే విరుద్ధం. ఈ విశ్వాసం కారణంగా నేను నీ మీదకు రివాల్వర్ గురిపెట్టలేదు' వీర ఉద్ధాంసింగ్ చెప్పిన మాట వినగానే న్యాయస్థానంలో గుమికూడిన జనులంతా ఒక్కసారి స్తంభించి పోయారు. న్యాయమూర్తి కూడా ఉద్ధాంసింగ్ వైపు చూస్తూ ఉండిపోయాడు.

# స్వధర్మాభిమానం

అమెరికాలోని కన్నెక్టికట్ ప్రాంతంలో .ఒక పటేల్ కుటుంబం ఉంది. సంఘసిద్ధాంతం పట్ల ఈ కుటుంబానికి అభిమానం ఉంది. విశ్వహిందూపరిషత్, హిందూ స్వయంసేవక్ సంఘ్ మొదలయిన సంస్థల కార్యక్రమాలతో పరిచయం ఉంది. సంఘ సంస్కారాలు వున్నాయి. ఈ కుటుంబంలో ఇద్దరు బాలురు ఉన్నారు - హరీష్, సతీష్. వారు స్కూలులో చదువుకోవటానికి వెళుతున్నారు. హరీష్ తన అభ్యాస పుస్తకం అట్టమీద ఒక స్వస్తిక్ బొమ్మ చక్కగా గీశాడు. తరగతిలో కూర్చుని ఆ బొమ్మకు రంగులు వేస్తున్నాడు. ఆ తరగతికి ఉపాధ్యాయని ఒక యూదు మహిళ. ఆమె బాలుడు ఏమి చేస్తున్నాడో చూడటానికి వచ్చింది. స్వస్తిక్ బొమ్మ చూడగానే ఆమెకు వళ్ళు మండిపోయింది. యూదులు స్వస్తిక్ గుర్తును హిట్లర్ గుర్తుగా, నాజీల గుర్తుగా భావిస్తారు. హిట్లర్ యూదులను ఎన్నో యాతనలకు గురి చేశాడు. అందుచేత వారు స్వస్తిక్ చిహ్నాన్ని సహించరు. దాన్ని ద్వేషంతో చూస్తారు.

ఆ ఉపాధ్యాయని అతడి అభ్యాస పుస్తకాన్ని లాక్కుంది. గట్టిగా అరచింది- 'హరీష్! నీ పుస్తకంమీద ఈ దౌర్భాగ్యపు గుర్తు ఏమిటి? దీనిని నేను సహించను. చించివేయి దీన్ని'. హరీష్ ఆత్మవిశ్వాసంతో జవాబు చెప్పాడు - 'మేడమ్,

స్వస్తిక్ దౌర్భాగ్యపు గుర్తుకాదు. అది శాంతిని, అభ్యుదయాన్ని సూచించే మా ధర్మచిహ్నం. నేను దీన్ని ఎలా చించి వేస్తాను? దీన్ని మేము గౌరవంగా చూస్తాము'

కాని ఆ ఉపాధ్యాయిని అంగీకరించలేదు. ఆమె చెప్పింది - 'వీల్లేదు. అది ఉంటే నిన్ను నేను నా తరగతిలో కూర్చోవటానికి అనుమతించను. నీవు తరగతి నుండి బయటికి వెళ్ళు' ఇతర హిందూ విద్యార్థులు కూడా ఆ ఉపాధ్యాయనికి నచ్చజెప్పేందుకు ప్రయత్నించారు. ఉపాధ్యాయని ఒప్పుకోలేదు.

అప్పుడు హరీష్ ఇలా చెప్పాడు - 'సరే మీరు నన్ను తరగతి నుండి వెళ్ళగొడుతున్నారు. నేను ఈ సంగతి మా తండ్రిగారితో చెబుతాను' అతను తండ్రితో ఫోన్‌లో మాట్లాడాడు. సంగతి వివరించాడు. తండ్రి వెంటనే ఆ విద్యాలయ ప్రధానోపాధ్యాయునితో ఫోన్‌లో మాట్లాడాడు. ఆ ఉపాధ్యాయిని అనాలోచితంగా వ్యవహరించింది అని ఫిర్యాదు చేశాడు. చివరికి ఉపాధ్యాయిని ఈ విషయంలో క్షమాపణ చెప్పుకోవలసి వచ్చింది. మన ధర్మం పట్ల, మన ధర్మ చిహ్నాల పట్ల మనకు అభిమానం ఉండాలి.

# ఆంగ్లేయుల అత్యాచారాలకు చెప్పదెబ్బ

19వ శతాబ్దంలో జరిగిన సంఘటన. బెంగాల్‌లోని ప్రతిగ్రామంలోనూ, ప్రతి నగరంలో ఎవరి నోట విన్నా ఒకే మాట. నీల్ దొర చేసే అత్యాచారాలు మితిమీరిపోతున్నాయి. బెంగాల్ గవర్నర్ నీల్‌కు విరుద్ధంగా సర్వత్ర వ్యతిరేకత బయలుదేరింది. కలకత్తాలోని కొంతమంది నవయువకులు ఈ అత్యాచారాలను వెలుగులోకి తెద్దామనుకున్నారు. ఇందుకై ఒక నాటకాన్ని ఏర్పాటు చేశారు. నాటకాన్ని చూసేందుకు చాలామంది ముఖ్యమైన వ్యక్తులు, విద్వాంసులూ

వచ్చారు. గొప్ప పండితుడైన ఈశ్వరచంద్ర విద్యాసాగర్ కూడా నాటకశాలకు వచ్చారు. నాటకం ప్రారంభమయింది. వివిధ దృశ్యాల ద్వారా నీల్ దొర చేసే అత్యాచారాలు ప్రదర్శింపబడ్డాయి. అంతా నాటకాన్ని తన్మయులై చూస్తున్నారు. నాటక ప్రదర్శన ఎంతో సహజంగా సాగింది. అది నాటకమనే సంగతి కూడా ప్రేక్షకులు మరచిపోయారు. దృశ్యాలన్నీ వాస్తవమైనవిగా కన్పించాయి. ప్రేక్షకులు కన్నీరు కారుస్తున్నారు. వారు నడుమ నడుమ హాహాకారాలు చేస్తున్నారు - 'అయ్యో చంపేశాడు. కసాయివాడు, నిర్దయుడు! అయ్యా దయ చూపించు' కొందరు ప్రేక్షకులలో నుండి క్రోధం తో ఒక గొంతు విన్పించింది. - 'వీనిని ప్రాణాలతో వదలిపెట్టం. ఇతనిని చంపిపారేస్తాం' ఇదే మాట నాటకశాల అంతటిలో ప్రతిధ్వనిస్తోంది. ఈశ్వరచంద్ర విద్యాసాగర్ కూడా భావోద్వేగంతో లేచి నిల్చున్నాడు. కోపంతో ఊగిపోతూ ఒక కాలి నుండి చెప్పు తీశాడు. నీల్ దొర పాత్రలో అభినయిస్తున్న నటుడ్ని పోయి చెప్పుతో కొట్టాడు.

నాటకం పూర్తి అయింది. ఆ యువకులు చేసిన ప్రయత్నం సఫలీకృతమైంది. నాటకం అయిన తరువాత చెప్పుదెబ్బతిన్న ఆ యువకుడు విద్యాసాగర్‌జీ పాదాలు తాకి నమస్కరించాడు. ఎంతో వినయంతో అతడు చెప్పాడు - 'నా నటనకు మీరు కొట్టిన చెప్పుదెబ్బకంటె మించిన పొగడ్త మరొకటి లభించటం అసాధ్యం. మీ వంటి ధీర గంభీర పురుషులుకూడా నీల్ చేసిన అత్యాచారాల అభినయాన్ని చూసి ఇంతగా చలించిపోయారు. కనుక మా ఉద్దేశ్యం నెరవేరినట్లే'

ఆ చెప్పుదెబ్బ నీల్ దొరకే కాదు, అది వాస్తవానికి దేశ దాస్యానికే చెప్పుదెబ్బ.

# కర్తవ్యపాలన

లాయర్ పూర్ (ఇప్పుడు పాకిస్తాన్‌లో) కాటన్ మిల్స్ ముఖద్వారం వద్ద ఒక సన్నని ప్రౌఢవ్యక్తి వచ్చి నిలుచున్నాడు. లోపల పనిమనిషి ఊడుస్తున్నాడు. ఈ వ్యక్తి బహుశా లోపలికిరాబోతున్నాడని సేవకుడు అనుకున్నాడు. ఇతడు ఎవరో తెలియదు. గట్టిగా అడిగాడు - 'భలే మనిషివయ్యా, ఎక్కడికి నెట్టుకుని వస్తున్నావు?' 'కనిపించటంలేదా, ఊడుస్తున్నాను' ఆ ప్రౌఢవ్యక్తి వెనుకకు తిరిగి వెళ్ళిపోయాడు. మిల్లు యజమాని ఆరోజున పరీక్షించడానికి వస్తున్నాడు. కొంచెంసేపటికి హడావిడి మొదలైంది. 'లాలాజీ వచ్చారు, లాలాజీ వచ్చారు' అనేమాట వినిపించింది. సేట్‌జీ ఓ తెల్లచొక్కా, పైజమా ధరించి వున్నారు. పనిమనిషి కూడా చూద్దామని ఆసక్తితో బయటికి వచ్చారు. లాలాజీని చూడగానే అతని కాళ్ళకింద భూమి కదలిపోయింది. లాలాజీ ఎవరో కాదు ఇందాక తాను మిల్లుద్వారం నుండి బయటకు వెల్లగొట్టిన పెద్దమనిషే. అతడు గజాగజా వణికి పోతున్నాడు. తన ఉద్యోగం ఊడిపోవడం ఖాయం అని అనుకుంటున్నాడు. లాలాజీ కూడా అతనివైపు చూశారు. మందహాసం చేశారు. అతడు లాలాజీ పాదలకు మ్రొక్కి క్షమించమని ప్రార్థించటానికి గబగబా ముందుకు అడుగువేశాడు. లాలాజీ అతని మనఃస్థితిని గమనించారు. ఆ పనివాడిని ఆయన కౌగిలించుకుని ఇలా అన్నాడు - 'నీమీద నాకు కోపం లేదు. నేను సంతోషిస్తున్నాను. నీవు నీ కర్తవ్యాన్ని పాలించావు'

మరొక యజమాని లేక అధికారి అయితే ఆ పనివాణ్ణి ఇంటికి పొమ్మని చెప్పేవారు. కాని తన విధిని తాను నిర్వర్తిస్తున్న ఆ పనిమనిషిని లాలాజీ ఆదరించారు.

ఆ మిల్లు జయమాని లాలా శ్రీరాం. ఆయన భారతదేశ పారిశ్రామిక రంగంలో ప్రఖ్యాతికెక్కినవాడు. మానవత్వానికి ప్రతీకగా పేరుగాంచినవాడు. ఆయన మెట్రిక్ ప్యాసు అయిన తరువాత ఇరవై అయిదు రూ. నెలజీతం మీద తన జీవితాన్ని ప్రారంభించాడు. 80 ఏండ్ల వయస్సు వచ్చేసరికి 58 కోట్ల రూపాయల మూలధనం కల పరిశ్రమల కూటమికి యజమాని అయినాడు. ఎంతో నిపుణుడయిన సంచాలకుడిగా వున్నాడు. డి.సి.యం. మొదలైన ఎన్నో పరిశ్రమలు ఆయన దేశంలో ప్రారంభించారు. శ్రద్ధ, పట్టుదల, సాహసం కారణంగా లాలా శ్రీరాం ఉజ్వలమైన భవిష్యత్తు నిర్మించుకున్నాడు. ఒక మంచి వ్యక్తిగా జీవించాడు. కర్తవ్య పరాయణులైన వ్యక్తులను ఆదరించారు.

# పంచుకుని తిందాం

రాజైన అశ్వఘోషుడు వైరాగ్యాన్ని అవలంబించి భగవత్ సాక్షాత్కారం పొందేందుకు దేశదేశాలు పరిభ్రమిస్తున్నాడు. తీర్థయాత్రల వల్లకాని, దైవ దర్శనాల వల్లకాని ఆయనకు శాంతి లభించలేదు. ఆయన భగవత్ కథాశ్రవణం చేశాడు. దాని వల్లకూడా లాభంలేక పోయింది. సాధనలో మనస్సు నిలవడం లేదు.

యాత్రలుచేస్తూ చేస్తూ ఆయన ఒక రైతు పొలంలోని కళ్ళం వద్దకు వెళ్ళాడు. ఆ రైతు చాలా ప్రసన్నంగా వున్నాడు. సంతృప్తితో వున్నాడు. హాయిగా పాటలు పాడుకుంటూ వున్నాడు. ప్రశాంతంగా సౌమ్యంగా వున్నాడు.

అశ్వఘోషుడు అక్కడే కూర్చుంచి పోయాడు. ఆ రైతుకి అంతటి తృప్తి ఎలా లభించిందని అడిగాడు. తనకు కూడ అట్టి సంతృప్తి ఎలా లభిస్తుందోచెప్పమన్నాడు. ఆ రైతు అన్ని సంగతులు విన్నాడు. రాజులోని

అంతర్మథనాన్ని గ్రహించాడు. రైతు ఆ రాజును ఒక చెట్టుక్రింద కూర్చుండ బెట్టాడు. తన కోసం వండుకున్న అన్నం తెచ్చి వడ్డించాడు. ఇద్దరూ అన్నాన్ని సగం సగం పంచుకుని భుజించారు. కడుపు నిండిపోయింది. ఇద్దరూ గుర్రుపెట్టి నిద్రించారు. ఇద్దరూ ఒకేసారి మేల్కొన్నారు. రైతు అప్పుడు అడిగాడు - 'మీకు ఇక్కడ ఎలా వుంది?' రాజు సంతోషంగా చెప్పాడు - 'చాలా బావుంది. ఈ రోజున తిన్న అన్నం ఎంతో బావుంది. దానిరుచి ఇంత అని వర్ణించలేను. ఇంత రుచికరమైన భోజనం జీవితంలో నేను ఎప్పుడూ చేయలేదు. రైతు చెప్పాడు - 'కష్టపడి సంపాదించాలి. అందరూ కలిసి పంచుకుని తినాలి. అప్పుడు శాంతి లభిస్తుంది. జ్ఞానులు, విరాగులు కోరుకునే శాంతి అదే'

రాజుకి జ్ఞాననేత్రం తెరచుకుంది. ఆ రోజునుండి అదేవిధంగా జీవించసాగాడు.

# శ్రీగురూజీ సాహసం

పరమపూజనీయ శ్రీ గురూజీ సంఘకార్యాన్ని దేశమంతటిలో విస్తరింప చేశారు. రైలు పెట్టయే వారికి ఇల్లు అయింది. ఒకసారి వారు కమ్యూనిస్టుల కంచుకోట అయిన కేరళ ప్రాంతానికి వెళ్ళారు. అక్కడ సంఘ కార్యానికి తీవ్రమైన వ్యతిరేకత వుంది. బహిరంగవేదికపైన శ్రీగురూజీ స్వయంసేవకులను ఉద్దేశించి ప్రసంగించేందుకు లేచి నిల్చున్నారు. ఇంతలో వెనుక వైపున ఏదో గందరగోళం జరిగింది. రక్షణకై నియోగింపబడిన స్వయంసేవకులు అప్రమత్తులై తమతమ స్థానాల్లో నిల్చుని వున్నారు. గురూజీ వారి అందరిని కూర్చో వలసిందిగా నిర్దేశించారు.

బౌద్ధిక్ మొదలైంది. కొద్దిసేపు అయిన తరువాత కోసురాయి ఒకటి వచ్చి శ్రీగురూజీ తలపై తగిలింది. తల నుండి రక్తం కారసాగింది. తలకు తగిలిన దెబ్బను లెక్కపెట్టకుండా శ్రీగురూజీ తమ ఉపన్యాసాన్ని కొనసాగించారు. వారి వాక్కులో అదే క్రమం, అదే ఓజస్సు, అదే శబ్ద విన్యాసం. వారు మధ్యలో చెప్పారు - ' నేను నా జీవితాన్ని ఈ రాష్ట్రదేవతకు సమర్పించాను. నా దేశీయులకు నా రక్త తర్పణతో తృప్తి కలిగితే అందుకు నేను సిద్ధంగా వున్నాను. నా రక్తాన్ని సంతోషంగా సమర్పిస్తాను ' ఇలా చెపుతూ వారు తమ రెండు చేతులు ముందుకు జాపారు. సభాస్థలం అంతటిలో నిశ్శబ్దం తాండవించింది.

అక్కడ కూర్చుని వున్న జనులకు తమ ముందర సాక్షాత్‌గా బుద్ధుడు, ఏసుక్రీస్తు, గాంధీజీ దర్శనం ఇచ్చారు. అటు పిమ్మట కొద్ది కాలానికే రాళ్ళు విసరిన వారిలో అనేకులు సంఘ స్వయంసేవకులు అయినారు. వారిలో కొందరు సంఘప్రచారకులుగా కూడా వచ్చారు.

గురూజీ ప్రదర్శించిన సాహసం, ధ్యేయ సమర్పితమైన వారి జీవితం, ఇవే ఇట్టి పరిణామాన్ని కలుగజేసాయి.

# హిందుత్వ రక్షకుడు వీరశివాజీ

అఫ్జల్ ఖాన్ తుల్జాపూర్‌లోని భవానీమాత విగ్రహాన్ని ధ్వంసం చేశాడు. ఛత్రపతి శివాజీకి ఈ సమాచారం అందింది. ఆయన ఎంతగానో మనోవ్యధకు గురిఅయినాడు. ఆయనకిది చాలా అవమానకరమైన విషయం. అఫ్జల్‌ఖాన్ మణికేశ్వర్, పండరీపుర్, మహాదేవ పర్వతం - వీనిని కూడా జయించాడు. కుల పురోహితులను దారుణంగా హింసించాడు.

రోజురోజుకీ పరిస్థితి విషమిస్తోంది. శివాజీ సేనాధిపతులు భయభీతులై పోయారు సైన్యంలో నిరాశ ఆవరించింది. శివాజీకి కూడా మనస్సు విచారగ్రస్థమైపోయింది. ఒకనాటి రాత్రి ఆయనకు స్వప్నంలో భవానీమాత దర్శనమిచ్చి ఆశీర్వదించింది. శివాజీని బుజ్జగిస్తూ ఆమె చెప్పింది - 'వత్సా! భయపడవద్దు. లే, యుద్ధంచేయి. విజయం నీదే. నేను నీ వెంట వున్నాను'

విచార వదనంలో మరల ఆశారేఖలు కనిపించాయి. చైతన్యం కలిగింది. మర్నాడు ఉదయం శివాజీ తన స్వప్న వృత్తాంతాన్ని అనుచరులతో చెప్పాడు. మళ్ళీ ఒకసారి అందరికీ స్ఫూర్తి కలిగింది. భవానీ మాత ఆశీస్సుల వలన మరాఠా సైనికులు తిరిగి ఆత్మ విశ్వాసాన్ని పొందారు. అఫ్జల్‌ఖాన్‌పై దాడిచేసేందుకు పథకాలు వేయసాగారు.

శివాజీ తెలివితేటలతో యుక్తిగా కార్యాన్ని సాధించాడు. ఆయన తన దూత అయిన పంతాజీ గోపీనాథ్‌ను కృష్ణాజీ భాస్కర్‌తోపాటు అఫ్జల్‌ఖాన్ శిబిరానికి పంపాడు. శివాజీ, అఫ్జల్‌ఖాన్‌ల సమావేశం నిర్ణయింప బడింది. ఇరువైపులా ఎవరూ నమ్మకద్రోహం చేయకూడదని ప్రమాణాలు చేసారు. ఇదంతా పైకి నటన. ఇరువురి మనస్సులలోనూ వేరే ఆలోచనలు ఉన్నాయి. భవానీమాతకు అర్చనలు గావించి శివాజీ తన లక్ష్యం వైపు ముందుకుసాగాడు. సమావేశ స్థలానికి కొద్ది దూరంలో శివాజీ ఆగిపోయాడు. ఆయన అఫ్జల్‌ఖాన్‌ను కలుసుకునేందుకు తన చివరి షరతు చెప్పి పంపాడు. - 'సైయద్ బందాను సమావేశ స్థలం నుండి తొలగిపొమ్మని చెప్పండి' కలయికకై ఆత్రుతతో ఉన్న అఫ్జల్‌ఖాన్ ఈ షరతుకు అంగీకరించాడు.

శివాజీ షామియానాలోకి ప్రవేశించాడు. శివాజీ రావటం చూసి అఫ్జల్‌ఖాన్ తన గద్దెను వీడి కొన్ని అడుగులు ముందుకు వచ్చాడు' అతడు శివాజీని

కలుసుకునేందుకు చేతులు జాపాడు. ఇరువురూ కౌగిలించుకున్నారు. అఫ్జల్‌ఖాన్ తన రెండు చేతులతో శివాజీని వత్తిపట్టాడు. కుడిచేత్తో తన నడుముపై ఉన్న పొడుగాటి ఛురకత్తిని లాగి శివాజీని పొడిచాడు. శివాజీ కవచం ఆయనను రక్షించింది. శివాజీ ప్రమాదాన్ని గుర్తించాడు. ఆయన ఎడమ చేతిని అత్యంత చాకచక్యంగా త్రిప్పాడు. చేతి వ్రేళ్ళకు ధరించిన పులిగోళ్ళతో గ్రుచ్చి అఫ్జల్‌ఖాన్ పొట్టచీల్చివేశాడు. కనురెప్ప పాటుకాలంలో కథ పూర్తి అయింది. నలువైపులా అల్లకల్లోలం చెలరేగింది. శివాజీ పైకి నలుదిశలనుండి దాడి జరిగింది. శివాజీ సైనికులు కూడా - 'హరహరమహదేవ' అని ఆకాశం చిల్లులుపడేలా నినాదాలు చేసుకుంటూ ఒకసారిగా పైకి పొంగి వచ్చారు.

శివాజీ వెంటనే తన అంగరక్షకులతో పాటు కొండలను దాటుకుంటూ ప్రతాప దుర్గంలోకి సురక్షితంగా ప్రవేశించాడు. ఈ యుద్ధంలో హిందూ రక్షక వీరుడు, సాహస పరాక్రమోపేతుడు, శక్తి సంపన్నుడు అయిన శివాజీకి విజయం లభించింది. అఫ్జల్‌ఖాన్ తెచ్చిన ఫిరంగులు, ఆయుధసామాగ్రి, డేరాలు, దుస్తులు, డబ్బు, పశువులు, 65 ఏనుగులు, 4000 గుర్రాలు, 12 ఒంటెలు, 2000ల గుడ్డల మూటలు, సుమారు 10,000 రూ. ల విలువ గల ఆభరణాలు ఇవన్నీ శివాజీ హస్తగతమైనాయి.

ఇట్టి అసమాన వీరుడు శివాజీ.

# చెమటనుండి పుట్టిన పూలు

శ్రీరామచంద్రుడు శబరిని కలుసుకునేందుకు వెళ్ళాడు. అప్పటి సంఘటన ఇది. శ్రీరాముడు అడవిలో కూర్చొని వున్నాడు. చుట్టూ నలువైపులా పుష్పాలు వికసించి ఉన్నాయి. ఆ పుష్పాలు వాడిపోవు, ఎండిపోవు. అవి సదా మధుర సుగంధాన్ని విరజిమ్ముచున్నాయి. శ్రీరామచంద్రుడు శబరిని అడిగాడు.

- 'ఈ పూలమొక్కలు ఎవరు నాటారు?' శబరి చెప్పింది - 'రామా! వీనికి కూడా ఒక కథ ఉంది' శ్రీరాముడు అడిగాడు - 'ఏమిటి ఆ కథ?' శబరి చెప్పనారంభించింది - 'ఒకసారి ఆశ్రమంలో కట్టెలు లేవు. మతంగ మహర్షి విచారంలో మునిగిపోయినాడు. ఇంతలో ఆ వృద్ధ మహర్షి ఒక్కసారి లేచి నిల్చున్నాడు. బుజంపై గొడ్డలి వేసుకొని బయలుదేరాడు. ఆచార్యుడు బయలుదేరటం చూసి విద్యార్థులందరూ ఆయనను అనుసరించారు. అందరూ అడవిలోకి చొచ్చుకొని వెళ్ళారు. అందరూ ఎండిన కట్టెలు కొట్టారు. మోపులు బిగించారు. ఆ మోపులు నెత్తిన పెట్టుకొని ఆశ్రమానికి తిరిగి వచ్చారు. అవి ఎండాకాలపు రోజులు. ఎర్రటి ఎండ కాస్తున్నది. వారికి చెమటలు కారిపోతున్నాయి. అందరూ తడిసి ముద్ద అయినారు. వారి శరీరాల నుండి చెమట బొట్లు నేలరాలుతున్నాయి. గురువూ, శిష్యులూ అందరూ అలసిపోయారు. తరువాతహాయిగా వెంటనే నిద్రపోయారు. మతంగ మహర్షి, శిష్యులు ఉదయమే లేచే సరికి మందమందంగా ప్రత్యూష పవనాలు వీస్తున్నాయి. ఆ వాయు తరంగాల మీదుగా మైమరపించే సుగంధం రాసాగింది. వారందరూ ఆశ్చర్యంతో ఒకరినొకరు ప్రశ్నించుకున్నారు. ఈ సువాసన ఎక్కడి నుండి వస్తోంది? మతంగ మహర్షి చెప్పాడు - 'కట్టెలు తెచ్చేటప్పుడు నిన్న ఎక్కడెక్కడ మన స్వేదబిందువులు రాలిపడ్డాయో అక్కడక్కడ అందమైన పూలు వికసించాయి' ఓ రామా ఇవి ఆ చెమట నుండి పుట్టిన పూల మొక్కలే'. నిస్వార్థంతో కష్టపడి పనిచేస్త దాని ఫలితం తియ్యగా సుగంధభరితంగా ఉంటుంది. ఇదే కర్మయోగం. ఇదే భక్తి యోగం. శ్రీకృష్ణభగవానుడు గీతలో చెప్పినది ఇదే.

# భూతల స్వర్గం

ముద్గల మహర్షికి అంతిమ ఘడియలు సమీపించాయి. స్వర్గలోకం నుండి విమానం తీసుకొని దేవదూతలు వచ్చారు. బయలుదేరే ముందు మహర్షి స్వర్గలోక స్థితి గతులను గూర్చి విచారించాడు. ఆయన చెప్పారు. అక్కడ భోగ విలాస సాధనాలు అనేకం లభిస్తాయి. అందరూ ఆనందంగా ఉంటారు. ఎవరికీ ఏ కష్టమూ ఉండదు. బాధ లేదు. ఏడుపు లేదు.

'అక్కడ దారిద్ర్య పీడితులు ఎవరైనా ఉన్నారాలేరా?' మహర్షి ప్రశ్నించాడు, 'సేవ చేయదగిన వారు ఎవరైనా ఉన్నారా?' దేవదూతలు తలలు అడ్డంగా తిప్పారు - 'స్వామీ! అక్కడ అన్నీ సమృద్ధిగా ఉంటాయి. దుఃఖితులు ఎవరూ ఉండరు. అందరూ ఆనందంగా ఉంటారు. ఈస్థితిలో సేవలు గ్రహించేందుకు ఎవరుంటారు చెప్పండి?' మహర్షి భూమిని వదలి స్వర్గానికి రానని చెప్పాడు. భూమిపైన దుఃఖితులు ఎందరో వున్నారు. ఆయన మరల భూమి మీద తనను పుట్టించమని అభ్యర్థించాడ. ఇక్కడ దుఃఖితులు ఉన్నారు, దరిద్రులు ఉన్నారు. వారిని సేవించాలి. వారి దారిద్ర్యాన్ని తొలగించి వారు సుఖసంపదలతో ఉండేలాగా చేయాలి. ఈ భూమిని స్వర్గంగా మార్చాలి. ఆయనకు ఉన్న కోరిక ఇది. ఆయన కోరిక ప్రకారమే ఆయనను భూమిపై ఉండనిచ్చారు. ఆయన భూతలాన్ని స్వర్గం క్రింద మార్చాడు.

# ధీరగంభీరుడు స్వామి దయానంద

స్వామి దయానంద మహర్షి సంఘసంస్కర్తగా ఎన్నో మహత్కార్యాలు చేశారు. విరోధులు కొందరు ఆయన మీద కారాలు మిరియాలు నూరేవారు. వాళ్ళు ఒకనాడు తమ కసితీర్చుకునేందుకు అసభ్యమైన ఒక ఊరేగింపు బయలుదేరదీశారు. వారు ఒక గాడిద మెడకు ఒక అట్టతగిలించారు. దానిపై

'స్వామి దయానంద' అని వ్రాశారు. ఆ గాడిదను ఆ గుంపు రకరకాలుగా నిందిస్తూ సాగిపోతున్నది. ఈ వార్త ఎవరో స్వామీజీకి చేరవేశారు. దయానందుడు తన మనస్థిమితాన్ని కోల్పోలేదు. గంభీరముద్రను వీడలేదు. ఆయన కేవలం ఇంత మాత్రమే అన్నారు - 'సోదరా, ఔను నకిలీ వాటికి ఇట్టి దుర్గతే పడుతుంది. నకిలీ దయానందుడిని అపహాస్యం చేయవలసిందే. అదే గదా జరుగుతున్నది' తమను పొగడినా, తెగడినా, జన సమూహం రాళ్ళతో కొట్టినా, పూలతో పూజించినా మహాపురుషులు తమ స్థిమితాన్ని కోల్పోరు. వారు నిరంతరం ధీరగంభీరులుగా, శాంత స్వరూపులుగా ఉంటారు. స్వామీ దయానంద ఇట్టివారే.

# సదాచరణ వల్ల సద్గతి

భక్త కీబర్‌కు అంతిమ సమయం ఏతెంచింది. ఆయన శిష్యులతో అన్నాడు - 'నా చివరి కోరిక ఒకటుంది. మగహర్‌లో నా అంతిమ శ్వాస విడుస్తాను. నన్నక్కడికి వెంటనే తీసుకొని వెళ్ళండి' అందరికీ ఆశ్చర్యం వేసింది. మరణ సమయంలో ఎవ్వరైనా కాశీకి వెడతారు. కబీర్ కాశీ నుండి మగహర్ వెళ్ళాలను కుంటున్నాడు!' కబీర్ చెప్పాడు - 'కాశీలో మరణించిన పిదప నేను స్వర్గానికి వెళ్ళాననుకోండి, అదంతా కాశీమహిమ అంటారు. నేను చేసిన సత్కార్మలకు అర్థం లేకుండా పోతుంది. ప్రజల మనస్సులలో ఉన్న భ్రాంతిని తొలగించేందుకు నేను మగహర్‌లోనే దేహత్యాగం చేయటం మంచిది. ప్రజలకు ఒక విషయం తెలియాలి. కబీరు మగహర్‌లో ప్రాణత్యాగం చేశాడు. అక్కడ మరణించిన వారికి అధోగతి సంప్రాప్తమవుతుంది. కాని కబీరు చాలా పవిత్రమైన కార్యాలు చేశాడు. అందువల్ల పరమేశ్వరుడు ఆయనకు ఎక్కడ మరణించినా సద్గతినే ప్రసాదిస్తాడు. ఈ విషయాన్ని నేను తెలియపరుస్తాను'

ఈ ప్రపంచమంతా భ్రాంతి మయం. దుర్గతికాని, సద్గతికాని మరణించిన స్థలాన్ని బట్టి ఉండదు. కర్తవ్య పథంలో నడుస్తూ చేసిన సత్కార్మలపైన ఆధారపడి ఉంటుంది.

# వికృతి, సుకృతి మనలోనే

ఒక మనస్తత్వ శాస్త్రజ్ఞుడు ఉండేవాడు. అతడు పేరుగాంచిన చిత్రకారుడుకూడా. అతనికి ఒక పర్యాయం ఒక కోరిక కలిగింది. మమతా రహితుడు, క్రురుడు, నేరస్థుడు అయిన ఒక వ్యక్తి చిత్రాన్ని గీయాలి. దానిని చూడగానే ఒడలు గగుర్పొడవాలి. భయంతో కేకపెట్టాలి. ఇందుకోసం అతడు జైలు లోనికి వెళ్ళాడు. అక్కడ ఉన్న నేరస్తులలో నుండి ఒక భయంకరమైన హంతకుణ్ణే ఎన్నుకొన్నాడు. అతడి చిత్రాన్ని వేయటం మొదలుపెట్టాడు. ఎందుకోగాని అతని ఆకారాన్ని చూస్తుంటే అదివరకే పరిచయం ఉన్నవాడిలాగా కనిపించాడు. ఉండబట్టలేక అడిగేశాడు - 'ఏమయ్యా, నిన్ను పూర్వం ఎక్కడైనా చూశానా?' ఆనేరస్థుడి కళ్ళల్లో నీళ్ళు తిరిగాయి. చిత్రకారుడు అడిగాడు - 'అదేమిటి, ఏడుస్తావెందుకు?' ఈ ప్రశ్న అడిగి నీ గుండెలోపలి గాయాన్ని దేన్ని అయినా కెలికానా?' ఆ వ్యక్తి చెప్పాడు - 'ఇరవై ఏండ్ల క్రితం కూడా మీరు నా చిత్రాన్ని గీశారు. ప్రపంచంలో అత్యంత సరళస్వభావుడు, అమాయకుడు అయిన బాలుడి చిత్రం అది. ఆనాడు నా మొహంలో మానవత్వపు మాధుర్యం తొంగిచూస్తుండేది. ఇప్పుడు ఇరవై ఏళ్ళ అనంతరం నేను చేసిన ఘోరకృత్యాలు నన్నీ దుర్గతికి తెచ్చాయి. నా ముఖాకృతి క్రూరంగా మారిపోయింది. ముఖం అయితే అదే. కాని ఇప్పుడు ఇది కురూపిగా, కఠోరంగా తయారయింది. ఇప్పుడు మీరే చెప్పండి. నేను ఏడవక మరేం చేయాలి?'

రెండు రకాలైన చిత్రాలు మనిషిలోపలే ఉన్నాయి. తన వికృతిని రూపొందించుకోవాలా లేక సుకృతిని రూపొందించుకోవాలి అది మనిషిపైనే ఆధారపడి ఉంది.

# ఆత్మ నిగ్రహం

యువకుడైన నెపోలియన్ స్కూల్లో చదువుకునే రోజులవి. ఆ రోజుల్లో అతడు ఒక ఇంట్లో అద్దెకు ఉండేవాడు. ఆ ఇంట్లో గడుసుతనం గల ఒక బాలిక ఉంటుండేది. ఆ అమ్మాయి అతనిని రెచ్చగొడుతూ ఉండేది. నెపోలియన్ ఆమెవైపు కించిత్తు కూడా ఆకర్షితుడు కాలేదు. ఆమెను చూడనట్లు ఉండేవాడు. తన చదువులో తాను నిమగ్నుడై ఉండేవాడు.

పెద్ద అయిన తరువాత ఎన్నో మెట్లు పైకి ఎక్కి అతడు తన దేశానికి సర్వసేనాధిపతి అయినాడు. పదవీ స్వీకారం చేసిన తరువాత పర్యటించి ఒకసారి తన బాల్యమిత్రులను పరిచయస్థులను కలుసుకుందామని ఆయనకు అనిపించింది. ఈ సందర్భంగా ఆయన తాను చదువుకునే రోజుల్లో అద్దెకున్న ఇంటికి వెళ్ళాడు. ఆయనకు అప్పటి గడుసుపిల్ల గుర్తుకు వచ్చింది. ఆ అమ్మాయి మాత్రం అతనిని మరచిపోయింది. నెపోలియన్ ఆ మహిళను అడిగాడు - 'ఈ ఇంట్లో చాలా సంవత్సరాల క్రిందట ఒక పిల్లవాడు చదువుకుంటూ ఉండేవాడు. అతని పేరు అడ్రసు,నివాసం నీకేమైనా గుర్తు ఉన్నాయా?' మహిళతెలియదని చెప్పింది. అయితే మళ్ళీ గుర్తుకు తెచ్చుకుంది' ఆ అవును, ఒక బాలుడి సంగతి కొంచెం గుర్తువస్తోంది. అతను ఎప్పుడూ పుస్తకాల్లో తలదూర్చి ఉండేవాడు. ఎవరితో తలెత్తి మాట్లాడేవాడు కాదు. చాలా శుష్కమైన స్వభావం అతనిది' నెపోలియన్ తనను తాను పరిచయంచేసుకున్నాడు - 'ఆ శుష్క స్వభావం గల బాలుడిని నేనే. ఆ

సమయంలో నేను చంచలమైన మనస్సుతో అటు ఇటూ తిరిగి ఉంటే ఈనాడు దేశానికి సర్వసేనాధిపతిని అయి వుండేవాడిని కాదు' ఆత్మనిగ్రహానికి సంబంధించిన ఎంత చక్కని ఉదాహరణ ఇది.

# పనిలో ఏకాగ్రత

ఒకసారి ఒక విలేఖరి ప్రసిద్ధ శాస్త్రవేత్త థామస్ అల్వా ఎడిసన్‌ను ఇలా అడిగాడు - 'మీరు కనుగొన్న విషయాలన్నీ ఆకస్మికంగా కనుగొన్న అంశాలా లేక ఏదయినా ఉన్నతమైన ప్రేరణకు ఫలితంగా స్ఫురించాయా? రాత్రిపూట ప్రక్కమీద పడుకొన్న సమయంలో మీరు వీనిని గురించే ఆలోచిస్తారా?' 'లేదు మిత్రమా! గ్రామ్‌ఫోను మినహాయిస్తే నేను దేనినీ ఆకస్మికంగా కనుగొన లేదు.

నేను కనుగొన్న విషయాలన్నీ దీర్ఘకాల నిరంతర ప్రయత్న ఫలితాలే. నేను మొదట ఏది ఎక్కువ ప్రయోజనవంతమయిన అంశమో నిర్ధారణ చేసుకొనేవాడిని. పిమ్మట ప్రాణంమీద కూడా ఆశ వదలిపెట్టి దాని వెంటపడేవాడిని. నేను చేపట్టిన పని ఎల్లప్పుడూ నా మనస్సులో మెదలుతూ వుండేది. అది నెరవేరనంతవరకూ నాకు మనశ్శాంతి ఉండేదికాదు'

ఒక వ్యక్తి తన సర్వశక్తులనూ కూడగట్టుకొని మనస్సునేకాగ్రం చేసి పనిచేస్తే అతనికి విజయం తప్పక లభిస్తుంది.

విద్య, వివేకం రెండూ ఉంటే అతడు సఫలీకృతుడు కాక తప్పదు.

# గాంధీజీ నిర్భయత్వం

సత్యాగ్రహోద్యమం అత్యంత తీవ్రరూపాన్ని ధరించింది. ఆంగ్లేయ ప్రభుత్వానికి గాంధీజీ చేపట్టిన ఆ ఉద్యమం గొప్ప సమస్య అయికూర్చుంది. ఒక ఆంగ్లేయ అధికారి క్రోధావేశంతో ఇలా అన్నాడు - 'నాకు గాంధీజీ కనుక కనిపిస్తే ఆయనను కాల్చి చంపేస్తాను' గాంధీజీకి ఈ వార్త చేరింది. ఆయన మర్నాడుదయమే బయలుదేరి ఆ ఆంగ్లేయ అధికారి బంగళాకు ఒంటరిగా వెళ్ళారు. ఆ సమయంలో ఆ అధికారి నిద్రిస్తున్నాడు. లేచిన తరువాత కలుసుకున్నారు.

'నేను గాంధీని. మీరు నన్ను చంపుతానని ప్రతిజ్ఞచేశారని తెలిసింది. నేను మీ వద్దకు అందుకోసమే వచ్చాను. మీరు చేయదల్చుకున్న పని సులభంగా చేయవచ్చు' గాంధీజీ చెప్పిన ఈ మాటలు విని ఆ ఆంగ్లేయుడు నిలువునా నీరుకారిపోయాడు. అతని హృదయంలో మార్పు వచ్చింది. చంపటం, అలా ఉంచి, అటు తరువాత అతడాయనకు పరమభక్తుడుగా మారిపోయాడు. గాంధీజీ అంతటి నిర్భయులు.

# మనుషులను కలుపు, దేశాన్ని నిలుపు

ఒకరోజున వినోబాభావే దగ్గరకు కొంతమంది కాలేజీ విద్యార్థులు వచ్చారు. వినోబాజీ వారందరికీ ఒక కాగితాన్ని ముక్కలు ముక్కలుగా చింపి ఇచ్చి ఇలా అన్నారు - 'ఈ కాగితం మీద భారతదేశపు చిత్రపటం ఉంది. ఈ ముక్కలన్నింటినీ కలిపి మళ్ళీ భారతదేశపు పటాన్ని తయారుచేయండి' విద్యార్థులు చాలాసేపటిదాకా తలలు బ్రద్దలు కొట్టుకున్నారు. ఆ ముక్కలతో

భారతదేశపు పటాన్ని తయారు చేయలేకపోయారు. ప్రక్కనే ఒక యువకుడు కూర్చుని ఇది గమనిస్తున్నాడు. సాహసించి అతను వినోబాజీ దగ్గరకు వచ్చి ఇలా చెప్పాడు - 'మీరు అనుమతిస్తే ఈ ముక్కలను కలిపి చూపిస్తాను' వినోబాజీ అనుమతిని పొంది కొంచెంసేపటిలోనే ఆయువకుడు ముక్కల్ని కలిపి భారతదేశపు పటాన్ని తయారు చేశాడు. వినోబాజీ అడిగారు 'నీవింత శీఘ్రంగా ఈ ముక్కలను ఎలా కలిపావు?' యువకుడు చెప్పాడు - 'ఈ ముక్కలలో ఒకవైపున భారతదేశపు పటం ఉంది. రెండోవైపున మనిషి బొమ్మ ఉంది. నేను మనిషిని కలిపాను. భారత్ దానంతట అదే తయారయింది' ఇది విని వినోబాజీ చెప్పారు - 'అవును. మనం దేశాన్ని ఐక్యం చేయాలంటే ముందుగా మనుషులను ఏకంచేయాలి. మనుషులను కలిపితే దేశం దానంతట అదే ఒకటి అవుతుంది'

# మాతృత్వ భావ విస్తరణ

ఒక గొప్ప ఇంటి పిల్లలు తమ తల్లి కోసం ఎదురుచూస్తున్నారు. మన కోసం అమ్మ ఆట వస్తువులు తెస్తుంది అని ఒకరన్నారు. 'మనకోసం కొత్తగుడ్డలు తెస్తుంది' అని ఇంకొకరు అన్నారు. అంతలోనే అమ్మ ఇంట్లోకి వచ్చింది. గదిలో కూర్చున్న పిల్లలు తల్లి తెచ్చిన సంచీలో వెతకటం మొదలుపెట్టారు. వారు తమకు ఇష్టమైన వస్తువులకోసం అన్వేషిస్తున్నారు.

ఓహో, ఇదేమిటి? అందులో వారికి కావలసిన వేమీ కనిపించలేదు. వంతులవారీగా అందరూ ప్రశ్నల వర్ష కురిపించారు. 'అమ్మా! మా కోసం మిఠాయి తీసికొని రాలేదా?'

'తెచ్చాను నాన్నా, కాని.....' మాట పూర్తి చేయనేలేదు, ఇంతలో ఆటవస్తువులు కావాలనుకున్న పిల్లవాడు అడిగాడు, 'నా ఆటవస్తువులు ఏమయినాయి?' 'ఆటవస్తువులు కూడా తెచ్చాను నాన్నా!'

గుడ్డల గురించి అడిగారు. 'గుడ్డలు కూడా తెచ్చాను' కాని ఇప్పుడు తల్లి తన మాట పూర్తి చేసింది. ఆమె మాటలు ఆ ముగ్గురు నలుగురు పిల్లలు కలిసి అడిగే ప్రశ్నల వర్షంలో కలిసిపోయాయి. అందరూ ఒకే గొంతుతో అడిగారు. 'అమ్మా! తెస్తే అవి అన్నీ ఏమయిపోయినాయి? నీ సంచిలో ఒక వస్తువు కూడా లేదు కదా మరి? అమ్మా! నీవెపుడు మమ్మల్ని నిజం చెప్పమని అంటుంటావు. ఇప్పుడు నీవే అబద్ధం చెబుతున్నావు' 'అబద్ధం చెప్పటంలేదు నాన్నా. నేను చెప్పేది నిజమే. నేను మీ కిష్టమయిన వస్తువులన్నీ తెచ్చాను. కాని త్రోవలో చాలా మంది తమ్ముళ్ళు కనిపించారు. వారందరికీ ఈ వస్తువులు పంచి ఇవ్వవలసి వచ్చింది' అమ్మ వివరించి చెప్పిన మాటలు విని పిల్లలు అర్థంచేసుకున్నారు. అమ్మ రోడ్డుమీద పడివున్న అనాధలకు నిస్సహాయులకు ఆ వస్తువులన్నీ ఇచ్చివేసింది.

ఆమె వివేకవతి అయిన ఒక మహిళ - హిందీ సాహిత్యరంగంలో సుప్రసిద్ధ కవయిత్రి, శ్రీమతి సుభద్రాకుమారి చౌహాన్. ఆమె హృదయంలో తన దేశంపట్ల , దేశనాయకుల పట్ల అపారమయిన మమతానురాగాలు ఉండేవి. సేవ, ప్రేమ, కరుణ, సహృదయత అనే గుణాలకు ఆమె సజీవ ఉదాహరణ.

# మీరు దేవుణ్ణి చూశారా?

భగవంతుడి అస్తిత్వాన్ని గురించి సంశయిస్తున్న తరుణంలో నరేంద్రుడు దక్షిణేశ్వరం వెళ్ళాడు. అక్కడకు వెడుతూనే రామకృష్ణ పరమహంసను ఒక విచిత్రమయిన ప్రశ్న అడిగాడు - 'స్వామీ , మీరు ఎప్పుడయినా మీ కళ్ళతో స్వయంగా దేవుణ్ణి చూశారా?' పరమహంస ఠపీమని సమాధానం చెప్పారు - 'చూశాను. నిన్ను ఏవిధంగా చూస్తున్నానో సరిగ్గా అదే విధంగా చూశాను' .

'నాకు కూడా మీరు దేవుణ్ణి చూపిస్తారా?' నరేంద్రుడు రెండవ ప్రశ్న అడిగాడు.

'తప్పక , ఇప్పుడే ఇక్కడే చూపించగలను' పరమహంస జవాబుచెప్పాడు.

నరేంద్రుడు ఇట్టి మాటలు వినడం ఇదే ప్రప్రథమం. అంతే. ఆక్షణంలోనే అతనికి అనిపించింది. తాను నిలుచున్నది రామకృష్ణ పరమహంస సమక్షంలో కాదు. సాక్షాత్తు భగవంతుడి సమక్షంలో నని.

# మట్టికున్న విలువ

తన పర్యటనలో ఒక పర్యాయం బుద్ధభగవానునికి దప్పిక వేసింది. ఆయన తన ప్రియశిష్యుడయిన ఆనందుని పిలిచి చెప్పాడు - 'ఆనందా! దప్పిక వేస్తున్నది. నదికి వెళ్ళి నీరు తీసికొనిరా.'

ఆనందుడు నీటి పాత్రతో వెంటనే నదికి బయలుదేరాడు. అదేసమయంలో కొన్ని ఎద్దు బండ్లు నదిని దాటుతున్నాయి. నది అంతలోతు లేదు. ఎద్దుబండ్లు నదిని దాటాయి. నీరంతా మురికి మురికిఅయిపోయింది. ఆనందుడు నీళ్ళు తీసుకొని రాకుండా తిరిగి వచ్చాడు. తథాగతుడు అడిగాడు - 'ఏమిటి? ఏమయింది?' ఆనందుడు జవాబుచెప్పాడు - 'భగవన్! ఎద్దుబండ్ల చక్రాలు బాగా మట్టికొట్టుకొని ఉన్నాయి. నదిలో నీరు తక్కువగా ఉంది. వాటి మట్టి నీళ్ళలో కలిసింది. నీరంతా మురికి అయిపోయింది' తథాగతుడు మందహాసం చేసి ఇలా అన్నాడు - 'శిష్యా మట్టివలన నీరు కలుషితమైపోదు. మట్టి నీటిని శుభ్రపరుస్తుంది. ఇప్పుడు మళ్ళీ వెళ్ళు. నీటిని తీసికొనిరా' ఆనందుడు మళ్ళీ నదికి వెళ్ళాడు. అతనికి ఆశ్చర్యం వేసింది. తథాగతుడు చెప్పింది నిజమే. నీరంతా శుభ్రంగా ఉంది. మట్టి అంతా నీటి అడుగుభాగానికి

చేరుకుంది. ఆనందుడు తన పాత్రతో నీటిని నింపాడు. తథాగతుని వద్దకు వచ్చాడు. బుద్ధదేవుడు నీరుత్రాగాడు. త్రాగిన పిదప ఇలా చెప్పాడు - 'ఆనందా! వాస్తవానికి మట్టి తెలియకుండానే మనకు ఎన్నో వస్తువులను ప్రసాదిస్తుంది. మట్టిలో ధైర్యం, వినమ్రత, పరోపకారం అనే గుణాలు అంతులేకుండా ఉన్నాయి. సర్వపరిమితులకూ అతీతంగా ఈ మట్టి మానవమాత్రులకూ, ఈ సృష్టిలోని సమస్తకోటికీ అనేక వస్తువులను ప్రసాదిస్తోంది'.

జీవితంలో ఉపయోగించే ఈ మాటలు బుద్ధభగవానుని నోటి నుండి వెలువడిన పిమ్మట ఆనందుడు అర్థంచేసుకున్నాడు. మట్టికున్న మహిమ అద్వితీయం.

దానిని పరిమితులలో బంధించటం సాధ్యంకాదు.

# మాట నిలబెట్టుకున్నాడు

'మహాశయా! ఈ గడియారం నేను తయారు చేశాను. దీనిని తీసికొని వెళ్ళండి. ఏడు సంవత్సరాల తరువాత తిరిగి రండి. దీనిలో అయిదు నిమిషాలు తేడా వచ్చినప్పటికీ దాని ధర తిరిగి ఇస్తాను' ఇలా చెబుతూ గ్రాహం ఒక కొనుగోలు దారునికి గడియారం అమ్మాడు. ఏడేండ్ల తరువాత ఆ వ్యక్తి భారతదేశం నుండి తిరిగి వచ్చి ఇలా అన్నాడు - 'అయ్యా ఇదిగో మీ గడియారం. దీనిని తిరిగి ఇవ్వటానికి వచ్చాను'గ్రాహం తన షరతును గుర్తుచేసుకుంటూ అడిగాడు, 'చెప్పండి, గడియారం ఎలాఉంది?'

ఏడేండ్లలో గడియారంలో ఐదు నిమిషాలు తేడా వచ్చింది అని ఆ కొనుగోలుదారుడు చెప్పాడు. గ్రాహం అన్నాడు - 'మంచిది. మీకు దాని ధర తిరిగి ఇస్తాను' కొనుగోలుదారుడు చెప్పాడు - 'అయితే గడియారం మీకుతిరిగి

ఇవ్వను. పదింతల ధర మీరిచ్చినా సరే' 'కాని నేనిచ్చిన మాట నిలబెట్టుకోకుండా ఎలా ఉండగలను', అని చెప్పి గ్రాహం గడియారాన్ని వెనుకకు తీసుకొన్నాడు. ధర తిరిగి ఇచ్చాడు. తిరిగి గడియారాలు బాగు చేసుకోవటంలో నిమగ్నమైనాడు. గ్రాహం అనే ఈ వ్యక్తి ఒక గడియారాన్ని తయారుచేసి గ్రీన్‌విచ్‌లో రెండువందల సంవత్సరాలక్రిందట పెట్టాడు. ఆ గడియారం ఇప్పటికీ సరియైన సమయం చూపిస్తోంది.

ధృఢప్రతిజ్ఞకు, ధృఢ సంకల్పానికీ గ్రాహం ఒక చక్కని దృష్టాంతం.

# సమయానికికున్న విలువ

బెంజమన్ యొక్క పుస్తకాల దుకాణం ఎదుట ఆ వ్యక్తి చాలాసేపటి నుండి అటూ ఇటూ తిరుగుతున్నాడు. చివరకు వచ్చి - 'ఈ పుస్తకం వెల ఎంత?' అని అడిగాడు. అక్కడున్న గుమాస్తా 'ఒక డాలరు,' అని సమాధానం చెప్పాడు. 'ఒక డాలరా? ఇంతకంటె తక్కువ ధరకు ఇవ్వరా?' 'లేదు'

కొనుగోలుదారుడు కొంతసేపు ఆలోచించుకున్నాడు. గుమాస్తాను అడిగాడు, 'మిష్టర్ బెంజిమన్ లోపల ఉన్నారా?' 'ఉన్నారు. కాని పనిలో మునిగి ఉన్నారు' కొనుగోలుదారుడన్నాడు - 'వారిని నేను కలుసుకోవాలి' షాపు యజమానిని పిలిపించారు. కొనుగోలుదారుడన్నాడు 'మిష్టర్ బెంజిమన్, మీరీ పుస్తకాన్ని ఎంత తక్కువ ధరకు అమ్మగలరు?' 'ఒకటింబావు డాలరు'

'అదేమిటి, ఇప్పుడే మీగుమాస్తా ఒక డాలరు అని చెప్పాడే?' 'నిజమే, కాని నా పని వదలిపెట్టి రావటం వల్ల నా సమయం కూడా కొంత ఖర్చు అయింది కదా' కొనుగోలుదారుడు ఆశ్చర్య చకితుడై పోయాడు. సంభాషణం ముగిద్దామనే ఉద్దేశ్యంతో అతను చివరి పర్యాయం అడిగాడు - 'చివరిసారిగా

చెప్పండి. దీన్ని ఎంత తక్కువ వెలకు ఇవ్వగలరు? తీసుకుంటాను'

'ఒకటిన్నర డాలర్లు'

'ఒకటిన్నర డాలర్లా' ఇప్పుడేకదా మీరు ఒకటింబావు డాలరు అన్నారు?' 'అవును, ఆ ధర నేను ఆ సమయంలోచెప్పాను. ఇప్పుడు ఒకటిన్నర డాలర్లు అవుతుంది. ఇంకా మా సమయాన్ని మీరు వ్యర్థం చేస్తూ పోతే, పుస్తకం వెల కూడా పెరుగుతూ పోతుంది'. కొనుగోలు దారుడు డబ్బు ఇచ్చి పుస్తకం తీసికొని వెళ్ళిపోయాడు.

సమయాన్ని డబ్బుగా విద్యగా మార్చుకునే ఆ షాపుయజమాని నుండి మనం పాఠం నేర్చుకోవాలి.

# నాకు ఆధారం ఈ గొడ్డలే

యూనాన్ దేశానికి సంబంధించిన ఘట్టం ఇది. ఒక బాలుడున్నాడు. అతని తల్లిదండ్రులు లోగడే మరణించారు. అతడు అడవిలో కట్టెలు కొట్టేవాడు. వాటిని తెచ్చి బజారులో అమ్మి పొట్టపోసుకునేవాడు. మిగిలిన సమయంలో చదువుకొనేవాడు. ఒకనాటి సంగతి. అతడు అడవిలో కట్టెలు కొట్టుకొని అమ్ముకునేందుకు బజారుకు వెడుతున్నాడు. ఆరోజుల్లో గొప్పపండితుడు డెమోక్రిటస్. ఆయన త్రోవలో కలిశాడు. ఆయన ఆబాలుణ్ణి అడిగాడు - 'ఏం బాబూ, ఈ మోపు ఎవరు కట్టారు? చూడబోతే మీ అమ్మకట్టి ఇచ్చినట్లుంది?'

'నేనే కట్టాను. నేన అనాథుణ్ణి' బాలుడు జవాబుచెప్పాడు. అతని సమాధానం విన్న డెమోక్రిటస్ అతనిని ఒక్కసారి పరికించి మళ్ళీఅడిగాడు - 'నీకు భోజనం ఎవరు పెడుతున్నారు?'

తన గొడ్డలిని చూపిస్తూ ఆబాలుడు చెప్పాడు, 'ఈ గొడ్డలే నాకాధారం' ఆత్మవిశ్వాసంతో ఆ బాలుడు ఇంకా చెప్పాడు - 'నేను అడవిలో కట్టెలు కొట్టుకొని వచ్చి బజారులో అమ్ముతాను. ఆ వచ్చిన దానితో పొట్టనింపుకుంటున్నాను' డెమోక్రిటస్‌కు బాలుణ్ణి గురించి మరికొన్ని వివరాలు అడిగి తెలుసుకుందామని ఆసక్తి కలిగింది. ఆయన మళ్ళీప్రశ్నించాడు. 'రోజంతా నీవేమి చేస్తుంటావు?' నేను చదువుకుంటున్నాను కూడా. బాగా చదువుకొని ఒక రోజున డెమోక్రిటస్ అంతటి పండితుడునౌతాను' తాను మాట్లాడుతున్న వ్యక్తి డెమోక్రటస్ అని ఆ బాలునికేం తెలుసు? డెమోక్రటస్‌కు నవ్వు వచ్చింది. గాంభీర్యం వహించి ఇంకొక ప్రశ్న అడిగాడు.- 'నేను ఈ మోపును విప్పుతాను. మరల నీవు దీనిని బంధించుకోగలవా?'

'అయ్యా, కష్టపడి మీరే దీనిని విప్పదీయనక్కరలేదు. ఇదిగో, నేనే విప్పుతాను. నేను మరల బంధించి చూపుతాను' బాలుడు వెంటనే మోపు విప్పదీసి, మరల బంధించి చూపించాడు. డెమోక్రిటస్‌కు చాలా సంతోషం వేసింది. ఆ బాలుణ్ణి తన ఇంటికి తీసుకొని వెళ్ళాడు. అతని చదువు, వసతి, తిండి మొదలయిన వాటికి అవసరమయిన ఏర్పాట్లు చేశాడు. ఆ బాలుడే తరువాత కాలంలో రేఖాగణితంలో చాలా గొప్పపండితుడైనాడు. తెలివిగల ఆ బాలుడిపేరు 'పైథాగరస్'

# తనయుడు ధనమూ దేశం కొరకే

విప్లవదళ సభ్యులకు తమ కుటుంబాల నుండి సహకారం ఎక్కువ లభించలేదు. కాని శంభూనాథుడు తన తల్లిదండ్రులకు ఏకైకసంతానం. తండ్రి అతని ఆశయాలను సమర్థించడమేకాదు, అతనికి పూర్తి సహకారం కూడా అందించాడు. విప్లవదళంలో చేరతానని చెప్పి శంభునాథుడు అనుమతిని

కోరినప్పుడు ఆయన ఇలా చెప్పాడు - 'నీకు నిజంగా సాహసంవుంటేనే ప్రాణాపాయంతో కూడిన ఈ కార్యంలో ప్రవేశించు. మధ్యలో మనస్సు మార్చుకుని కుటుంబాన్ని నవ్వులపాలు చేయవద్దు. బయట అక్కడక్కడ దోపిడీ చేసి డబ్బు తెచ్చే బదులు మన ఇంట్లో మూలుగుతున్న డబ్బు ముందుతీసుకో. దాన్ని దేశకార్యం కోసం వినియోగించు' ఇలా చెప్పి తండ్రి ఇంట్లో వున్న డబ్బుయావత్తు కుమారునికి అప్పగించాడు.

శంభునాథ తండ్రి ఆశీస్సులు స్వీకరించి ఇంట్లో శవులు తీసుకున్నాడు. తరువాత అతనిపై ఎన్నో నేరాలు మోపబడ్డాయి. విచారణలు జరిగాయి. హై కోర్టు అతనికి ఆజన్మకారాగార వాస శిక్ష విధించింది. జైలులో ఉన్నప్పుడు కూడా అతడు ఖైదీలను విప్లవవీరులుగా తయారుచేసేవాడు. ఇంట్లో లభించిన సంస్కారాలు శంభునాథను దేశభక్తునిగా తీర్చిదిద్దాయి. చివరిదాకా అతడు రాష్ట్రదేవతారాధన చేస్తూనే ఉన్నాడు.

అట్టి సంత్సంస్కారాలు లభించిన యువకులు ధన్యులు కదా!

# విప్లవ పతాకం

1946లో జరిగిన సంఘటన ఇది. బొంబాయి ఓడరేవులో నావికాదళ సైనికులు తిరుగుబాటు చేశారు. ఆంగ్లేయ అధికారులు వారిని తుపాకులతో కాల్చివేస్తామని బెదిరించారు. విప్లవ సైనికులు ఈ సవాలుని స్వీకరించి గర్జించారు - 'మేము ఆంగ్లేయులను భస్మం చేస్తాము. విప్లవపతాకం ఇంకా ఇంకా పైకి ఎగురవేస్తాము' పరిస్థితి అత్యంత భయంకరంగా ఉంది. ఏ క్షణంలోనయినా బ్రద్దలుకావచ్చు. అటు ప్రభుత్వం కూడా ఏమాత్రం చలించలేదు. మొండివైఖరినే అవలంబించింది.

ఆరోజుల్లో బొంబాయిలో స్వాతంత్ర్యోద్యమానికి సర్దార్ పటేలు నాయకత్వం వహిస్తున్నారు. ఈ పరిస్థితులలో కూడా సర్దార్ పటేలు ఏమాత్రం చెక్కుచెదరలేదు. మనస్థైర్యాన్ని కోల్పోలేదు. బొంబాయి గవర్నరు ఆయనను పిలిపించాడు. తన అధికార గర్వాన్ని ప్రదర్శించనారంభించాడు.

పటేలు సింహగర్జన చేస్తూ సమాధానం చెప్పాడు - 'మీరు మీ ప్రభుత్వాన్ని అడిగితెలుసుకోండి. ఇప్పుడు ఆంగ్లేయులు భారతదేశాన్ని వీడి మిత్రులరూపంలో వెడతారా, శవాల రూపంలో వెడతారా?' గవర్నరుకు సర్దార్ రౌద్రరూపాన్ని చూచి కంపించి పోయాడు. తరువాత ఎలాగైనా ఒక వప్పందానికి రావటమే మంచిదని చెప్పి ఆంగ్లేయ ప్రభుత్వానికి నచ్చజెప్పి, ఆయన అందుకు ఏర్పాటు చేయవలసి వచ్చింది.

ఇదే సర్దార్ పటేలు స్వతంత్ర్య భారతదేశానికి గృహమంత్రిగా వ్యవహరించి, 'ఉక్కుమనిషి'గా ప్రసిద్ధికెక్కాడు. ఒకతుపాకి గుండు పేల్చకుండా 24 గంటల సమయంలో దేశంలోని రాజసంస్థానాలన్నింటినీ భారత రిపబ్లిక్‌లో విలీనం చేయించిన ఘనత ఈయనకే దక్కుతుంది. ఈనడుమనే వీరికి 'భారతరత్న' అనే బిరుదతో గౌరవించారు.

# నేను హనుమంతుడిని కాగలనా?

శ్రీరామచంద్రునితో పాటుగా ఎప్పుడైనా భక్తహనుమాన్‌ను గురించిన చర్చవస్తే నరేంద్రుడు తన్మయుడై పోయేవాడు. హనుమంతుని కున్న అసాధారణమైన శారీరక బలం, అసామాన్యమైన భక్తి, ప్రచండమైన పరాక్రమం, అద్భుతమైన వినయ సంపద, ప్రగాఢమైన పాండితీగరిమ, రామకార్య నిర్వహణకై నిరంతర సంసిద్ధత, జానకీ మాత ఎదుట బాలోచితమైన అమాయకత ఇవన్నీ

నరేంద్రుని మనస్సుని ఆకట్టుకున్నాయి. హనుమంతుడి కథ అంటేనే ఒళ్ళు మరచిపోయేవాడు. ఈ లోకాన్నే మరచిపోయేవాడు. నేను కూడా హనుమంతుడినంతటి వాడిని కాగలనా? నాకు హనుమంతుని దర్శనం అవుతుందా? ఇదే నిరంతరం అతని ఆలోచన.

ఒకరోజు రాత్రి సమయంలో పొరుగింటిలో రామకథాగానం చాలా సేపటి వరకు సాగింది. అశోకవనంలో సీతాదేవి సందర్శన ఘట్టం వర్ణిస్తూ ఇలా చెప్పాడు -

'పవనసుతహనుమాన్ వానరుడు. వనములలో ఆయన నివసిస్తుంటాడు. పండ్లు, పూలే ఆయన భోజనము. అరటిపండ్లు అంటే ఆయనకు ఇష్టం. అరటి చెట్ల తోటలలో దాగి ఆయన ఆనంద తన్మయుడై ఉంటాడు......' ఇత్యాది, బాలుడైన నరేంద్రుడు కథ తన్మయుడై వింటున్నాడు. అదే సమయంలో హనుమంతుణ్ణే చూడాలనే కోరిక జాగృతమైంది. జిజ్ఞాస పెరిగింది.

ఆ రాత్రి కథ పూర్తయింది. శ్రోతలు తమతమ ఇళ్ళకుతిరిగి వెళ్ళారు. నరేంద్రుడు ఇంటికి వెళ్ళలేదు. ఇంట్లో వారు విచారంలో మునిగిపోయారు. రెండు గంటల పాటు వెతకగా వెతకగా చివరకు అతడు బయటపడ్డాడు. పొరుగింటి వెనుక ఉన్న అరటి చెట్లబోదెల చాటున దాగి కూర్చొని ఉన్నాడు.

తల్లి చివాట్లు పెడుతూ అడిగింది - 'అక్కడ ఏం చేస్తున్నావురా?' సూటిగా జవాబు చెప్పాడు - 'హనుమంతునికై నిరీక్షిస్తున్నాను' అతని అమాయకత్వానికి తల్లి లోలోపల మురిసిపోయింది.

# ప్రభువే అందరికీ రక్షకుడు

బీజాపూర్ సమీపంలో కొండప్రాంతంలో విశాల దుర్గం ఒకటి నిర్మాణంలో ఉంది. వేలాది కార్మికులు పని చేస్తున్నారు. శివాజీ మహారాజు స్వయంగా నిర్మాణ కార్యక్రమాన్ని పర్యవేక్షిస్తున్నాడు. అక్కడికి సమర్థగురు రామదాసస్వామి వచ్చారు. శివాజీ మహారాజు గురు సందర్శనం వల్ల పరమానంద భరితుడైనాడు. ఆయనచెప్పాడు - 'గురూజీ! దుర్గ నిర్మాణం చేపట్టినందువల్ల లక్షలాది కుటుంబాలకు బ్రతుకు తెరువు లభించింది' స్వామీజీ శిష్యుని మనస్సులో దాగివున్న అహంకారాన్ని గ్రహించారు.

ఆయన ఒక విశాలమైన రాతిబండను చూపించి ఇలా చెప్పారు - 'శివా! చూడు. ఆ రాయి ఉన్నది కదా. దానిని రెండు ముక్కలు చేయి' 'తమ ఆజ్ఞ, గురుదేవా!' అని శివాజీ అన్నాడు. వెంటనే పనివానిని పిలిపించారు. సమ్మెటలతో కొట్టసాగారు. బండరాయి విచ్చింది. మరికొన్ని క్షణాలకు అది రెండు భాగాలుగా పగిలిపోయింది. ఆరాయి నడుమ కొంత ఖాళీస్థలం ఉంది. అందులో నీరు నిండి ఉంది. ఆ నీటిలో నుండి ఒక కప్ప ఎగిరి వచ్చింది. సమర్థరామదాసు ఇలా చెప్పాడు - 'చూచావా శివా! ఈ బండరాయి లోపల కప్పకు భోజనం ఎవరు ఏర్పాటు చేశారు'

శివాజీ అహంకారం పటాపంచలయింది. అందరికీ రక్షకుడు ఆ ప్రభువే అని ఆయనకు అవగతమయింది.

ఆయన సమర్థ గురు రామదాస స్వామి చరణాలపై తన శిరస్సును మోపి క్షమించమని వేడుకున్నాడు.

# కృషితో నాస్తి......

పదకొండేళ్ళు వయసొచ్చే వరకూ సరిగ్గా నడకలేని స్థితిలో ఉన్న విల్మారుడాల్ఫ్, మరి తొమ్మిదేళ్ళ తర్వాత పరుగు పందాల్లో మూడు ఒలింపిక్ స్వర్ణాలు గెల్చుకుంది. ఏడేళ్ళ వయస్సులో ఆమెకు పోలియో సోకి ఎడమకాలు చచ్చుబడింది. అయితే కాలును రోజూ మర్దన చేస్తే ఫలితముంటుందని డాక్టర్లు చెప్పారు. విల్మాకు 18 మందితోబుట్టువులున్నారు. మొత్తం కుటుంబ సభ్యులంతా ఆమె కాలును రోజూ మర్దన చేయడంతో ఆ వైద్యాం బాగా పనిచేసింది. పదకొండేళ్లొచ్చేసరికి ఆమె మామూలుగా నడవ గల్గింది. అయితే పరుగులో తన ప్రావీణ్యానికి కారణం తమ ఇంట్లో జనాభాయే అని అనేది. 'కడుపు నిండా తిండి తానాలంటే అందరికన్నా ముందు డైనింగ్ టేబుల్ దగ్గరకు పరుగెత్తాలి' అలా నాకు మంచి ప్రాక్టీస్ దొరికింది' అని తమ పేదరికాన్ని చమత్కారంగా చెప్పేది. రోమ్ ఒలింపిక్స్‌లో ఆమె 100 మీ., 200 మీ., 100 మీ. రిలే పరుగుల్లో స్వర్ణాలు గెల్చుకుంది.

# పతనానికి దారితీసిన సినిమా

రెండవ ప్రపంచ యుద్ధానికి జర్మనీవారు సన్నాహాలు చేస్తున్న రోజులవి. నాజీల దృష్టి మొద ట పోలండుమీద పడింది. వెంటనే ఆ దేశాన్ని జయించాలనుకున్నారు. ఎక్కువ జన నష్టం , ధన నష్టం లేకుండా ఆ దేశాన్ని జయించాలని హిట్లర్ ప్లాన్ వేశాడు. ప్లాన్ ప్రకారమే ఓ ఫిల్మ్ కంపెనీని పోలండ్ పంపాడు. సినిమా కంపెనీ వారు 'పోలెండు సాధించిన ఘన విజయాలు' అని అర్థం వచ్చే పేరుతో ఓ సినిమా తీసే కంపెనీ వారు పోలండులో నాలుగు

నెలలున్నారు. దేశమంతా విస్తృతంగా పర్యటించారు. పది లక్షల అడుగులకు పైగా చిత్రం తీశారు. అయితే కంపెనీలో ఉన్నవారంతా గూఢచారులేనని, దేశం యొక్క గుట్టు ముట్లన్నిటినీ సినిమా తీసేస్తున్నారనీ పోలండు వారు గ్రహించలేకపోయారు. చివరకా చిత్రం ఆధారంగానే హిట్లర్ తన యుద్ధవ్యూహాన్ని రూపొందించాడు. నాజీ సైన్యాలు పోలండుపై దాడిచేసి కేవలం 27 రోజులలో అంతటి బలమైన దేశాన్ని స్వాధీనం చేసుకోగలిగాయి. దీనికంతటికీ సినిమా తీయటానికి తామిచ్చిన అనుమతే కారణమని పతనమయిన పోలండు ప్రభుత్వాధికారులు తర్వాత చాలా కాలానికి గాని గ్రహించలేకపోయారు.

# సంయమనం

గౌతమ బుద్ధుడు రోజులాగే ఆ రోజూ భిక్షాటనకు బయల్దేరి, ఒక ఇంటి ముందు కొచ్చాడు. ఆ గృహిణి బుద్ధుని సాధారణ భిక్షువుగా భావించి తిట్లవర్షం కురిపించింది. బుద్ధుడు అవన్నీ భరిస్తూ నిశ్శబ్దంగా ఉండిపోతే ఆమెకు మరింత కోపం వచ్చింది.

' అలా రాయిలా నిలబడకపోతే, జవాబు చెప్పవచ్చుగదా!' అందామె చివరికి.

' అమ్మా! మీరు నాకు ఆహారం ఇస్తే, నేను దాన్ని కాదంటే ఆ ఆహారం ఎవరికి చెందుతుంది చెప్పండి' అనడిగాడు బుద్ధుడు.

'నాకే' అంది ఆ గృహిణి ఆశ్చర్యంగా

'మరిప్పుడు మీ తిట్లనూ నేను తిరస్కరిస్తున్నాను. అని ఎవరికి చెందుతాయి? అన్నాడు బుద్ధుడు.

.........ఆ మహిళ క్షణం నివ్వెర పోయింది. ఆ మాటల అర్థం గ్రహించి సిగ్గుపడింది. ఆ తర్వాత ఇంట్లోకి వెళ్ళి బుద్ధుడికి వేడివేడి అన్నాన్ని తెచ్చి అందించింది.

# స్వ దేశాభిమానం

ఒకచోట మెడికల్ కాలేజి స్టూడెంట్లందరూ ఒక శిబిరం నిర్వహిస్తున్నారు. ఒక్కొక్కరు ఒక్కొక్క ఇంటికి వెళ్ళి వారి యోగ క్షేమాలు తెలుసుకోవడానికి వెళ్ళారు. ఒక విద్యార్థి ఒక ఇంటికి వెళ్ళి వారిని యోగక్షేమాలు అడుగుతూ పరిచయం చేసుకుంటుంటే ఆ ఇంట్లో ఉండే స్త్రీ తనను పరిచయం చేసుకొని లోపలికి వెళ్ళిపోయింది. ఇంట్లోనుండి ఒక అమ్మాయి వచ్చి పరిచయం చేసుకొని వెళ్ళి పోయింది. ఆ విద్యార్థికి అనుమానం వచ్చి వాళ్ళని అలా ఎందుకు చేస్తున్నారని అడిగాడు. పరిస్థితి తెలుసుకొని బాధపడ్డాడు. అందరూ శిబిరానికి తిరిగి వచ్చారు. ఒక్కొక్కరు వారి వారి అనుభవాలు చెబుతున్నారు. ఈ విద్యార్థి వంతు వచ్చేసరికి అతను పెద్దగా ఏడ్వడం మొదలుపెట్టాడు. మిగిలినవారు అతన్ని సముదాయించి విషయం చెప్పమని అడిగారు. అప్పుడు తను పైన జరిగిన విషయం అంతా చెప్పి ఆ ఇంట్లో ఉన్న స్త్రీకి , ఆ అమ్మాయికి ఒకటే వస్త్రం కట్టుకుందుకు ఉంది. అందుచేత వాళ్ళు అట్లా చేశారు. అని చెబుతూ నేను డాక్టర్ కోర్సు చదివి విదేశాలకు కూడా వెళ్ళి బాగా డబ్బు సంపాదించి మంచి మేడ కట్టుకొని కారుకొందామని ఆలోచన చేశాను ఇన్నాళ్ళు. కానీ నా దేశంలోని ప్రజలు ఈ రకమైన పరిస్థితిలో ఉంటే నేను ఒక్కడిని సుఖం కోరుకోవడం నా తెలివి తక్కువ తనం. అందుకు సిగ్గుపడుతున్నాను అన్నాడు.

# మాతృభక్తి

ఒకసారి నెపోలియన్ తన సేనలతో బయలుదేరి ఇంగ్లాండును ముట్టడించడానికిగాను బొలాగ్నె అనేచోట యుద్ధనౌకలతో విడిది చేశాడు. ఆ రాత్రి ఆకాశం మేఘావృతమై చీకట్లు అలముకున్నాయి. దానికి తోడు వర్షం ప్రారంభమైంది. ఆ వర్షం, చీకటిలో కళ్ళు పొడుచుకు చూసినా పక్కనున్నవాడు కూడా స్పష్టంగా కనబడటంలేదు.

దాంతో తన సైనికాధికారులతో ఏ విధమైన వ్యూహాలు ఆలోచించటానికి వీల్లేక నెపోలియన్ తన గుడారంలో ఒంటరిగానే ఆలోచిస్తూండిపోయాడు. అంతలో ఇద్దరు ఫ్రెంచి సైనికులు ఒక ఆంగ్లయువకుణ్ణి పట్టుకుని నెపోలియన్ వద్దకు తీసుకువచ్చారు. ఏమిటన్నట్లు చూశాడు నెపోలియన్ . 'ఈ యువకుడు ఇంగ్లీషు ఛానల్‌ను తన దగ్గరున్న చిన్న పడవతో దాటాలని ప్రయత్నం చేస్తున్నాడు. అనుమానమేసి బంధించి తెచ్చాము' అన్నాడొక సైనికుడు. ఇంగ్లీషు ఛానెల్ దాటడానికి ఆ ఆంగ్ల యువకుడు ఉపయోగించదల్చుకున్న ఆ పడవను చూశాడు నెపోలియన్. అందులో కనీసంతెడ్డుకానీ, తెరచాపకానీ లేవు. ఆ యువకుడితో 'కనీసం తెడ్డుకానీ, తెరచాపానీ లేకుండా ఇంత చిన్న పడవతో ఇంగ్లీషు ఛానెల్‌ను ఎలా దాటుదామనుకుంటున్నావు. మేము ఇంత పెద్ద యుద్ధనౌకలున్నా ఆ పని చేసే ధైర్యంలేదు, మరి నీకా ధైర్యం ఎలా వచ్చింది?' అన్నాడు. ప్రాణాలపై ఆశలేదా? అనడిగిన నెపోలియన్‌తో ఆ ఆంగ్ల యువకుడు 'ఇంగ్లీషు ఛానల్‌కు అటువైపు మా అమ్మ ఉంటుంది. ఆమె అనారోగ్యానికి గురైందని తెలిసింది. బహుశా ఇక ఎక్కువ సమయం బ్రతకదని కబురు వచ్చింది. ఆమె చివరిక్షణాలలో ఆమె ప్రక్కన ఉంటే ఆమె సంతృప్తిగా కళ్ళు మూస్తుందనీ, ఆ తృప్తిని ఆమెకు కల్గించాలనే కోరికతో వెళ్ళాలని ప్రయత్నించాను. నా తల్లికి నా మీద ఉన్న ప్రేమ, వాత్సల్యం ల కారణంగా నాకు ఏ విధమైన అడ్డంకులు ఎదురుకావని నా నమ్మకం. ఒకవేళ దైవం మరోవిధంగా ఆలోచించినా నాకు సంతృప్తే. ఎందుకంటే ఈ ప్రయత్నంలో నేను ఓడిపోయినా నేను, నా తల్లి ఇద్దరమూ దేవుని సన్నిధిలోనైనా తప్పక కలుస్తాం అనే నమ్మకం ఉంది. కాబట్టే ధైర్యం చేశాను అన్నాడు.

ఆ యువకుడి ధైర్యానికి ఆశ్చర్యపోయిన నెపోలియన్, అతడి తల్లి పట్ల ఉన్న ప్రేమను గుర్తించి విచలితుడై పోయాడు. ఆ ఆంగ్ల యువకుని తమ యుద్ధనౌకలో తీసుకెళ్ళి ఆతడి తల్లి వద్దకు పంపించాడు.